హాబెల్
గత నాలుగేళ్లుగా విశేష్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

21-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 323 పేజీలు: 10+4 వెల: 6.50

దేశంలో పెరుగుతున్న మందిర్, మసీదు వివాదాలు 5లో

రష్యా దాడులతో ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరి

# రైతు క్షేమమే అజెండా

## ధాన్యం సేకరణలో ఎక్కడా పొరబాట్లు జరుగరాదు..

### తేమశాతంలో కచ్చితత్వం ఉండాలి

### ధాన్యం మిల్లుకు చేరగానే రైతుకు డబ్బు జమ

### గంగూరు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు పరిశీలించిన సిఎం చంద్రబాబు



శుక్రవారం గంగూరు రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని ఆరా తీస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన మంత్రి నాదెండ్ల

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఐవీఆర్ఎస్ ద్వారా రైతుల నుంచి తానే స్వయంగా అభిప్రాయాలు సేకరిస్తానని తెలిపారు. అధికారుల నుంచి తనకు కావాల్సింది డాక్యుమెంటేషన్ కాదని, రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలని సూచించారు. తేమ శాతం నమోదు, ఇతరత్రా అంశాల్లో ఎగుమతి, దిగుమతి దగ్గర ఒకేలా కచ్చితత్వం ఉండాలన్న సీఎం ఇందులో ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. విజయవాడ సమీపంలో గంగూరులో రైతు సేవాకేంద్రాన్ని సీఎం చంద్రబాబు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది, రైతులు, అధికారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ మొదలు మిల్లులకు ఎగుమతి చేసే ప్రక్రియ మొత్తాన్ని సీఎం చంద్రబాబు క్షుణ్ణంగా పరిశీలించారు. తూకంలో హెచ్చు తగ్గులు, తేమశాతంలో లోసుగులువంటి అంశాలను స్వయంగా తెలుసుకున్నారు. రైతులనుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తేమశాతంలో ఎందుకు మార్పులు వస్తున్నాయంటూ అధికారులు, రైతుల నుంచి వివరణ తీసుకున్నారు. తేమశాతం నిర్ధారణ చేసే మిషన్ పనితనాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులకు ఐవీఆర్ఎస్‌పై స్వయంగా అవగాహన కల్పించారు. ఐవీఆర్ఎస్ ద్వారా ఎప్పటికప్పుడు తనకు ఫీడ్ బ్యాక్ పంపాలని సీఎం చంద్రబాబు సూచించారు. తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లు వద్ద కూడా అంతే రీడింగ్ రావాలని కానీ దానిలో మార్పు ఉంటే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సేవ కేంద్రంలో ఓ రైతుతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రైతు నుంచి ధాన్యం ఎలా సేకరిస్తారో సీఎంకు సేవాకేంద్రం సిబ్బంది చూపించారు. ధాన్యం తాను ఎలా అమ్ముతున్నది సిఎంకు రైతు ఆకునూరి సాంబశివరావు వివరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పంట చాలా బాగా పండిందని రైతు వెల్లడించారు. మిషన్ కోత వల్ల రూ. 5, 6వేలు ఎకరానికి ఈ ఏడాది కలిసి వచ్చిందని రైతు తెలిపారు. దీనికి దిగుబడి పెరగడం కూడా కారణమని రైతు సాంబశివరావు తెలిపారు. గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్ల తీసుకుంటే మరో రూ.5వేలు వరకూ వస్తుందని రైతుతెలిపారు. గతంలో మనుషులు >>2



## పార్లమెంటు నిరవధికంగా వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. అత్యంత కీలకమైన వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించిన బిల్లులు సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించేందుకు ఆమోదం తెలపడంతో ఉభయసభలు వాయిదా పడ్డాయి. శీతాకాల సమావేశాలు ప్రారంభంనుంచి కూడా విపక్షాల నిరసనలతో అధికారపక్షం ప్రతిదాడులతోనే కాలంగడిచిపోయింది. మూడో సెషన్‌లో 65 గంటలు మొత్తం మూడుసెషన్లలో 70 గంటలకుపైగా సమయం వృధా అయినట్లు తేలింది. నవంబరు 25న ప్రారంభం అయిన శీతాకాల సమావేశాలు మూడు విడతలుగా కొనసాగాయి. డిసెంబరు 20వతేదీతో ముగిసాయి. 19వతేదీ లోక్‌సభలో వాగ్వాదాలు ప్రతిపక్ష ఎంపిల నిరసనల >>2



పెను కెరటాలకు విశాఖ గోకుల్ పార్కువద్ద కూలిన బీచ్ రక్షణ గోడ

## 48 గంటలు భారీ వర్షాలు

### విశాఖ, కళింగపట్నం పోర్టులలో మూడో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త:** అల్పపీడనం ప్రభావంతో ఆంధ్ర ప్రదేశ్ లోని అనేక జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గడిచిన మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురియడంతో జనజీవనం అస్తవ్యస్తమైనది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. మధ్య బంగాళాఖాతంలో 5.8 కిలోమీటర్లు ఎత్తున ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారం తెలియజేశారు. దీని ప్రభావం వలన మరో రెండు రోజులుపాటు భారీ వర్షాలు కురుస్తాయని తెలియజేసింది. కళింగపట్నం >>2



## హర్యానా మాజీ సిఎం చౌతాలా కన్నుమూత

**చండీఘర్, డిసెంబరు 20:** హర్యానా మాజీ ముఖ్యమంత్రి, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ చీఫ్ ఓంప్రకాశ్ చౌతాలా(89) కన్నుమూసారు. గురుగ్రామ్‌లోని ఆయననివాసంలో శుక్రవారం గుండెపోటు రావడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. 1989 నుంచి 2005 వరకూ హర్యానా సిఎంగా ఆయన బాధ్యతలు నిర్వహించారు. ఓంప్రకాష్‌చౌతాలా 1935లో జన్మించారు. ఆయన భారత దేశానికి ఆరో ఉపప్రధానిగా పని చేసిన చౌదరి దేవిలాల్ కుమారుడు. ఉపా >>2

## ఓర్వకల్లులో రూ.14వేల కోట్ల పెట్టుబడులు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ. 14వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ ఇండియాకు చెందిన కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసిందన్నారు. అమరావతిలో ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో కంపెనీ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి భరత్ తెలిపారు. రాయల సీమలోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని సమా వేశంలో పెట్టుబడిదారులతో చర్చించినట్లు ఆయన పేర్కొ న్నారు. చర్చల అనంతరం ఓర్వకల్లు ఇం డస్ట్రియల్ పార్కులో రూ. 14వేల కోట్లు పెట్టుబడులు పెట్టేం దుకు కంపెనీ ప్రతినిధులు ముందుకొచ్చారన్నారు. జనవరి రెండవ వారంలో సీఎం చంద్రబాబు సమక్షంలో కంపెనీతో ఎంవోయూ చేసుకోను >>2



శుక్రవారం విజయవాడలో అవార్డును అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ

## తాడిపత్రి మునిసిపాలిటీకి గోల్డ్‌మెడల్

### అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** అన్నింటిలో ముందుండి ఆదర్శ మున్సిపాలిటీగా పేరు పొందిన తాడిపత్రి మున్సిపాలిటీకి గోల్డ్ మెడల్ అవార్డు దక్కింది. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఎనర్జీ కన్వెన్షన్ అవార్డుల్లో తాడిపత్రి మున్సిపాలిటీ గోల్డ్‌మెడల్ అవార్డును దక్కించుకుంది. శుక్రవారం విజయవాడలోని తాజ్ వివంతహోటల్‌లో జరిగిన సమావేశంలో ఎనర్జీ చీఫ్‌సెక్రటరీ విజయ్‌ఆనంద్, ఏపి జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు,ఎపి >>2

### 7500 మంది వ్యాపారులకు

## వాణిజ్య పన్నుల నోటీసులు

**విజయవాడ డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 7500 మంది వ్యాపారులకు వాణిజ్య పన్నుల శాఖ నోటీసులు జారీచేసింది. జీఎస్టీ రిటర్నుల్లో పేర్కొన్న వివరాలు, వేబిల్లుల మధ్యన , కోరుకున్న ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు ఆన్‌లైన్‌లో నమోదైన వివరాల మధ్య ఉన్న వ్యత్యాసాలు వార్షిక రిటర్నులకు నెల వారీగా రిటర్నులకు మధ్యన ఉన్న వ్యత్యాసాల ఆధారంగా ఆటోమేటిక్ సిస్టమ్ జనరేటెడ్ విధానంలో నోటీసులను పంపించింది. వ్యాపారస్తులు ఇచ్చే వివరణ ఆధారంగా అధికారులు తదుపరి చర్యలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో ఉన్న 13 డివిజన్లకు సుమారు 400 చొప్పున నోటీసులు వ్యాపారస్తులకు వెళ్లాయి. కొందరు వ్యాపారస్తులకు ఒకటికంటే >>2

## డోలీ మోతలకు ఇక స్వస్తి!

### మన్యం జిల్లాలోని 19 గ్రామాల్లో తారురోడ్డు పనులను ప్రారంభించిన డి.సిఎం పవన్, మహిళా సంఘాలకు రూ.4.14కోట్ల చెక్కు పంపిణీ



శుక్రవారం మన్యం జిల్లాలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**పార్వతీపురం (పార్వతీపురం మన్యం జిల్లా ) డిసెంబరు 20 ప్రభాతవార్త :** గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలకు స్వస్తి పలికేందుకు అన్ని గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఒకరోజు జిల్లా పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం దుగ్గేరు పంచాయతీలోని బాగుజోల గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 20.11 కోట్ల అంచనా వ్యయంతో జిల్లాలో చేపట్టనున్న 19 గ్రామాల్లో రూ.9.50 కోట్ల అంచనా వ్యయంతో బాగుజోల నుంచి సిరివర గ్రామం వరకు ఏర్పాటు చేయనున్న తారురోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ప్రకృతి అందాలకు, సహజ సిద్ద జల పాతాలకు మన్యం జిల్లా నెలవని ఆయన అభివర్ణించారు. పర్యాటకంగా ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే రోడ్లు అవసరమని, కాని గత ఐదేళ్ళలో అది జరగలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో నిధులు లేనప్పటికీ రహదారులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఇదే క్రమంలో అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామన్నారు. కుల మత జాతి సంబంధం లేకుండా యువత అభివృద్ధి చెందాలనేదే తన తపన అని పేర్కొన్నారు. అనంతరం పనసభద్ర పంచాయతీ పరిధిలోని మహిళా సంఘాలకు నాలుగు కోట్ల 14 లక్షల 72 వేల చెక్కును ఉప ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, లోకం మాధవి, ఇతర జిల్లా అధికారులు గిరిజన గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**'మీ జీవనం చూస్తే అసూయ కలుగుతోంది'**

**మక్కువ :** ప్రతి రెండు నెలకు ఒకసారి గిరిజన ప్రాంతాల్లో పది నుంచి 15 రోజులు వారి సమస్యలు తెలుసుకోవటానికి పర్యటిస్తానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళా ్యణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పనసభద్ర పంచాయతీ బాగుజోల గ్రామం నుంచి సిరివర గ్రామానికి వెళ్ళే 9.50 కోట్ల రూపాయలతో నిర్మించనున్న >>2



అమరావతి (ఇన్‌సెట్‌లో వరల్డ్ బ్యాంక్ లోగో)

## అమరావతికి ప్రపంచ బ్యాంక్ రుణం రూ.6,800 కోట్లు

### ఎడిబి నుంచి ఇప్పటికే రూ.6,700 కోట్లు మంజూరు


**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం ,జనసేన,భారతీయ జనతా పార్టీల కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి అభివృద్ధికి నిధులు వస్తున్నాయి. రూ.6 వేల 700 కోట్ల రుణాన్ని ఏడీబీ అమరావతికి ఇప్పటికే మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రపంచ బ్యాంకు కూడా రాజధాని నిర్మాణం కోసం రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ప్రపంచ బ్యాంకు బోర్డు సమావేశంలో అమరావతికి 6 వేల 800 కోట్ల రూపాయల రుణం ఇచ్చేందుకు ఆమోదముద్ర వేసింది. అమరావతిలో వచ్చే ఐదేళ్లలో 50 వేల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని పేర్కొంది. 17 వేల మంది వ్యక్తులకు నేరుగా శిక్షణ ఇస్తుందని, అందులో 10 వేల మంది మహిళలు, మెరుగైన, అధిక జీతాలతో ఉద్యోగాలకు వారి జీవన విధానం మెరుగవుతుందని ప్రపంచబ్యాంకు అభిప్రాయపడింది. రోడ్డు గ్రిడ్, ప్రజా రవాణా, వరదల నుంచి ఉపశమనం, నీరు, వ్యర్థజలాల వ్యవస్థలతో నగరానికి అవసరమైన కీలక మౌలిక సదుపాయాలను నిర్మించడానికి అంతర్జాతీయ పరిజ్ఞానాన్ని ప్రపంచబ్యాంకే అందిస్తుందని ప్రకటించింది. తక్కువ కార్బన్‌తో ప్రకృతి ఆధారిత పరిష్కారాలను ఉపయోగించడంతో సహా వాతావరణ ప్రభావాలకు నగరాన్ని మరింత స్థితి స్థాపకంగా మార్చడానికి స్మార్ట్, గ్రీన్ టెక్నాలజీ, డిజైన్ విధానాలను ప్రభుత్వం తీసుకువస్తుందని పేర్కొంది. విపత్తు నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందని ప్రపంచ బ్యాంకు ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుత 800 మిలియన్ల డాలర్ల రుణం 6 సంవత్సరాల గ్రేస్ పీరియడ్‌తో సహా 29 సంవత్సరాల మెచ్యూరిటీని కలిగి ఉంటుందని తెలిపింది. జపాన్ కరెన్సీ.. ఖియెన్‌ఖిలో రుణాన్ని పొందాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రపంచబ్యాంకు వెల్లడించింది. కూటని ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయి. ఇప్పటికే రాజధాని అమరావతిలో చేపట్టే పనులకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. 33 వేల 137.98 కోట్ల రూపాయలతో 45 ఇంజినీరింగ్ పనుల్ని చేపట్టేందుకు సీఆర్డీఏకి అనుమతిచ్చింది. ఐఏఎస్, గెజిటెడ్ అధికారులు, 4వ తరగతి ఉద్యోగుల క్వార్టర్లు, వరద నివారణ కార్యక్రమాలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులకు గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోద ముద్ర వేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో అమరావతి నిర్మాణానికి సంబంధించి కీలక >>2

### నందిగం సురేష్‌కు

## సుప్రీంలో ఎదురుదెబ్బ

### ముందస్తుబెయిల్‌కు తిరస్కృతి

### విచారణ జనవరి7కు వాయిదా



**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ మాజీ సభ్యుడు నందిగం సురేష్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. వెలగపూడిలో మరియమ్మ హత్య కేసులో నందిగం సురేష్ అరెస్టయ్యారు. ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. సురేష్ పిటిషన్‌ను >>2



## విజయసాయికి ఇడి నోటీసులు

### కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, సెజ్ వాటాల వ్యవహారం

**విజయవాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్ లోని వాటాలను బలవంతంగా లాగేసుకున్న కేసులో నిందితులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పూర్తి దృష్టిపెట్టింది. కేసులో నిందితులైన వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తనయుడు వై.విక్రాంత్‌రెడ్డి. ఈపార్టీకే చెందిన ఎంపీ విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడి సోదరుడు అరబిందో సంస్థ యజమాని పెనక శరత్‌చంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి నామినీ సంస్థగా పేరొందిన పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ ప్రతినిధులకు ఈడీ ఇటీవల నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున తాను విచారణకు రాలేనంటూ విజయసాయిరెడ్డి అనారోగ్య కారణాలవల్ల హాజరు కాలేనంటూ విక్రాంత్‌రెడ్డి ప్రస్తుతం విచారణకు రావటం కుదరదంటూ శరత్‌చంద్రారెడ్డి ఇలా ఒక్కొక్కరు ఒక్కో సాకు చెప్పి ఈడీ విచారణకు గైర్హాజరైనట్లు సమాచారం .ఈ నేపథ్యంలో ఈడీ మరోసారి వారికి నోటీసులివ్వనుంది. బలవంతంగా వాటాలు లాగేసుకున్న వ్యవహారంలో రికార్డుల ప్రకారం అంతిమ లబ్దిదారులైన అరబిందో రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ దాని డైరెక్టర్లకూ నోటీసులిచ్చేందుకు ఈడీ సిద్ధమవుతోంది. వీరి విచారణ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనుంది కేఎస్‌పీఎల్ యజమాని కర్నాటి వెంటకేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ ,ఇప్పటికే ప్రాథమిక విచారణ జరిపింది. భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు గుర్తించింది. దాని ఆధారంగా మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అభియోగాలు మోపి ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేసింది. మరోవైపు, ఈ కేసులో >>2



మంత్రి లోకేశ్ సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు చేసిన ఫిజిక్స్ వాలా, టీబీఐ, ప్రభుత్వ ప్రతినిధులు

## ఫిజిక్స్ వాలా, టిబిఐ ప్రభుత్వంతో ఒప్పందం

### మంత్రి లోకేష్ సమక్షంలో సంతకాలు

### ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యం

**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగేందుకు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ లో డీప్‌టెక్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండు ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు జరిగాయి. ఫిజిక్స్ వాలా (పిడబ్ల్యూ) ఎడ్యుటెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో ఎ1-ఫోకస్డ్ ఫస్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ (ఎల్ఓఇ)... యూనివర్సిటీ ఆఫ్ ఇన్నొవేషన్ (యుఒఎల్)ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. మరోవైపు, రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ (టిబిఇ)తో ఏపీ ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమక్షంలో ఫిజిక్స్ వాలా, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్స్ ను ఏకీకృతం చేసే దిశగా పని చేస్తుంది. పరిశోధన, విద్య, ఉపాధిలో కీలక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టిసారిస్తుంది. హబ్‌అండ్ స్పోక్ మోడల్‌ను అనుసరించి ఇన్నోవేషన్ యూనివర్సిటీ సెంట్రల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ద్వారా విభిన్న నేపథ్యాలు, ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సమకాలీన, హైబ్రిడ్ విద్య అందుబాటులోకి వస్తుంది. ఆన్‌లైన్, వ్యక్తిగత అభ్యసన అనుభవాలను ఇంటిగ్రేట్ చేస్తారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ కృత్రిమ మేధ (ఏఐ)లో ఏపీ యువతను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అను గుణంగా ఈ ఒప్పందాలు జరిగాయని అన్నారు. అధునాతన ఆవిష్కరణల >>2



మంత్రి నారా లోకేష్,మంత్రి టీజీ భరత్ సమక్షంలో ఒప్పందం చేసుకున్న జపాన్ ఇండియాకు చెందిన కంపెనీ ప్రతినిధులు

# ఓర్వకల్లులో రూ.14వేల కోట్ల పెట్టుబడులు

>>న్నట్లు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ దూరదృష్టితోనే ఇది సాధ్యమైందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పారిశ్రామిక అభివృద్ధిని పెంచడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు ఒక్కొక్కటిగా అడుగులు పడుతున్నాయన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు రానున్న రోజుల్లో మరెన్నో పెట్టుబడులు వస్తాయన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమవుతుందని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఆవిష్కరణలు మరియు పురోగతికి కేంద్రంగా కర్నూలు జిల్లా మారబోతుందని మంత్రి టి.జి భరత్ తెలిపారు.

# ఫిజిక్స్ వాలా, టిబిఐ ప్రభుత్వంతో ఒప్పందం

>>ను ముందుకు తీసుకెళ్లడం, అందుకు ఏపీ యువతను సన్నద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు. పరిశ్రమలడిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ పై యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ దృష్టి సారిస్తుందని మంత్రి లోకేష్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య వ్యవస్థను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్‌గ్లోబల్ చేంజ్(I)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం (లీవీగీ)పై సంతకం చేసింది. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ ఒప్పంద లక్ష్యమన్నారు.

# నందిగం సురేష్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

>> జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. నందిగం సురేష్‌కు బెయిలిచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. నందిగం సురేష్ పిటిషన్‌పై తదుపరి విచారణ జనవరి 7కు వాయిదా వేసింది. 2020లో తుళ్లూరు మండలం వెలగపూడికి చెందిన ఎస్సీ మహిళ మరియమ్మ గత ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. తనకు వస్తున్న పెన్షన్‌ను నిలిపివేశారని, ఇళ్ల ఇస్తామని ఇవ్వలేదని అప్పటి సీఎం జగన్‌ను దూషించారు. ఈ క్రమంలో అప్పటి ఎంపీ నందిగం సురేష్ అనుచరులు మరియమ్మ ఇంటిపై దాడి చేశారు. ఈ ఘర్షణలో మరియమ్మ మరణించింది. అయితే దీనిపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ కూడా పట్టించుకోని పరిస్థితి. ఆ తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరియమ్మ కుమారుడు మంత్రి నారా లోకేష్‌ను కలిసి మరియమ్మ మృతి గురించిన వివరాలను, తాము ఇచ్చిన ఫిర్యాదును తెలియజేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా తుళ్లూరు పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు.

# పార్లమెంటు నిరవధికంగా వాయిదా

>> నేపథ్యంలో పార్లమెంటు సమావేశాలు శుక్రవారం ముగిసినట్లు ప్రకటించారు. అధికారిక సమాచారం ప్రకారం లోక్‌సభలో మొదటి సెషన్‌లో 5.37 గంటలు వృధా అయింది. రెండో సెషన్‌లో 1.53 గంటలు, మూడో ముగింపు సెషన్‌లో ఆశ్చర్యంగా 65.15 గంటలు విలువైన సమయాన్ని కోల్పోయినట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. లోక్‌సభ తొలిసెషన్‌లో ఏడు, రెండో సెషన్‌లో 15, మూడో సెషన్‌లో 20 సమావేశాలు జరిగాయి. తొలిసెషన్‌లో ఏడు గంటలు, రెండోసెషన్‌లో 33 గంటలు, మూడో సెషన్‌లో 21.7గంటలపాటు చర్చల్లో ఎంపిలు పాల్గొన్నారు. మరో వైపు రాజ్యసభ తొలిసెషన్‌లో 34.16 గంటల పాటు చర్చనడిచింది. రెండో సెషన్‌లో చర్చా సమయం 115.21 గంటలకు పెరిగింది. అయితే మూడో సెషన్‌లో చర్చాసమయం 62 గంటల కనిష్టస్థాయికి పడిపోయింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరణ్‌రిజిజు మాట్లాడుతూ లోక్‌సభలో కేవలం 54.5 శాతం మాత్రమే ఉత్పాదకత వచ్చిందని, రాజ్యసభలో అయితే కనిష్టంగా 40శాతం మాత్రమే ఉత్పాదకత ఉన్నదని తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు పదేపదే విజ్ఞప్తులు చేసామని, సభా కార్యక్రమాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కోరినా సహకారం లేదన్నారు. నూరుశాతం ఉత్పాదకత సాధిస్తేనే లక్ష్యాలు సాధించినవారం అవుతామన్నారు. కాగా శుక్రవారం కూడా పార్లమెంటు వద్ద ఇండియా కూటమి నేతలు నిరసనప్రకటించారు. విపక్షనేతల నిరసనకు పోటీగా ఎన్డీయే కూటమి నాయకులు సైతం ప్లకార్డులతో నిరసనలకుదిగడంతో స్పీకర్‌ఓంబిర్లా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

# దోలీ మోతలకు ఇక స్వస్తి!

>> రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిరివర గ్రామానికి వెళ్ళే రహదారి మీదుగా చిలకమండంగి సమీపం వరకు నడిచి అక్కడ గిరిజనులతో మాట్లాడారు. అనంతరం బాగుజాలలో ఏర్పాటు చేసిన గిరిజనులతో ముఖాముఖి గా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకే తాను ఇక్కడికి వచ్చానన్నారు. గత ప్రభుత్వం గిరిజనులకు రహదారులను ఏర్పాటు చేయలేక పోయిందని ఆయన విమర్శించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో గిరిజన సమస్యలపై మాట్లాడానని తెలిపారు. గిరిజన అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. అలాగే గిరిజన యువతలో నైపుణ్యతను గుర్తించి వారికి అవసరమైన ఉపాధి అవకాశాలు ఏడాదిలోగా కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. తాను అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలతోనే మమేకమవుతున్నానని పేర్కొన్నారు. ఈ ప్రకృతి అందాల మధ్య సహజ వాయువులను పీలుస్తూ మీరు జీవిస్తున్న విధానంపై తనకు ఈర్ష్య కలుగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇక్కడ ప్రకృతి చూశాక ఇక్కడే ఇల్లు కట్టుకుని నివసించాలని అనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన స్త్రీ, శిశు శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుణం రూ.6,800 కోట్లు

>> నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటికే రాజధాని అమరావతికి హడ్కో ద్వారా 11 వేల కోట్ల రూపాయలు, జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ నుంచి 5 వేల కోట్ల రూపాయలు రుణాలు తీసుకోవడానికి సీఆర్‌డీఏకి ప్రభుత్వం అనుమతిచ్చింది. రాజధాని అమరావతిని మూడేళ్లలో పూర్తి చేస్తామని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొద్ది రోజుల క్రితమే తెలిపారు. దీనికి సంబంధించి వచ్చే జనవరికి 62 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలుస్తామని తెలిపారు. అమరావతి నిర్మాణానికి నిధులు ఇస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటన చేసింది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల ద్వారా నిధులు సమకూరుస్తామని చెప్పింది. ఈ 2 సంస్థల ద్వారా 13 వేల 500 కోట్ల రూపాయల నిధులు సమకూర్చుతామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదం తెలిపింది. అమరావతి సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి మద్దతిస్తున్నట్లు ప్రపంచ బ్యాంకు ప్రకటించింది. దేశంలో 2050 నాటికి పట్టణ జనాభా 95 కోట్లకు చేరుతుందని, పట్టణ పరివర్తనకు అమరావతి అద్భుతమైన మోడల్ అని కొనియాడింది.

# 48 గంటలు భారీ వర్షాలు

>>విశాఖపట్నం పోర్టులలో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరించింది. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్రలో పలు ప్రాంతాలలో భారీ వర్షాలకు ఇళ్లు, చెట్లు నేలకూలుతున్నాయి. 24 గంటల్లో విశాఖ జిల్లాలో 387. 6 మిల్లీమీటర్ల వర్షం పాతం నమోదయింది. విశాఖ జిల్లాలోని అనంతపురంలో 47. 8 మిల్లీమీటర్లు, పెదగంట్యాడలో 42. 6, ములగాడలో 39. 4, భీమిలిలో 39. 2, గాజువాకలో 36. 4, పద్మనాభంలో 35. 6, మహారాణి పేటలో 35. 2, విశాఖ గ్రామీణ ప్రాంతంలో 32. 6, పెందుర్తి 27. 8, గోపాలపట్నంలో 26. 8, సీతమ్మదారుల 24.2 మీటర్ల వర్షపాతం నమోదయింది. ఇదిలా ఉండగా అల్పపీడన ప్రభావం వలన విశాఖలోని సముద్ర తీరం అల్లకల్లోలంగా ఉంది. పెద్ద ఎత్తున కెరటాలు ఒడ్డుకు చేరడంతో శుక్రవారం గోకుల్ పార్కు వద్ద ఉన్న బీచ్ రక్షణ గోడ చాలా వరకు దెబ్బతింది.

# విజయసాయికి ఇడి నోటీసులు

>> ఏపీ సీఐడీ కూడా చర్యలు వేగవంతం చేసింది. తమ ఎదుట విచారణకు హాజరుకావాలని శరత్‌చంద్రారెడ్డికి నోటీసులిచ్చింది. తర్వాతి దశలో మిగతా నిందితులకు నోటీసులిచ్చి విచారణకు పిలిచేందుకు సిద్ధమవుతోంది. వైకాపా ప్రభుత్వం హయాంలో నాటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర మేరకు అక్రమ కేసులు పెడతామని అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని బెదిరించి భయపెట్టి ఒత్తిడి చేసి కాకినడా సీ పోర్ట్స్ లిమిటెడ్‌లోని రూ.2500 కోట్ల విలువైన వాటాలనుసాయి రూ.494 కోట్లకు కాకినాడ సెజ్‌లోని రూ.1109 కోట్ల విలువైన వాటాలను రూ.12 కోట్లకు బలవంతంగా అరబిందో సంస్థకు బదలాయించుకున్నారనే పిర్యాదుపై సీఐడీ ఇటీవల కేసు నమోదు చేసింది. మొత్తంగా రూ.3 వేల కోట్ల మేర దోచుకున్నారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది.

# వాణిజ్య పన్నుల నోటీసులు

>> కంటే ఎక్కువగా నోటీసులు జారీ అయ్యాయి. రిటర్నుల కొర్రీలపై 5వేలు, ఆడిటింగ్‌లో గుర్తించిన లోపాలకు సంబంధించి 1500 వ్యాపారస్తులకు నోటీసులు పంపారు. సుమారు 1000 సంస్థల ప్రదేశాలను నేరుగా తనిఖీ చేయనున్నారు. ఎక్కువ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చూపించి రిజిస్ట్రేషన్‌లను రద్దుచేసుకున్న సంస్థలు అనుమానిత వివరాల నమోదు, వివిధ మార్గాల్లో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ తనిఖీలు జరగనున్నాయి. అధికారులకు ఆడిటింగ్ నిర్వహణకు 75 రోజులు, స్క్రూటినీకి 75 రోజులు, తనిఖీలకు 45 రోజుల చొప్పున వాణిజ్య పన్నులశాఖ కాల వ్యవధిని నిర్ణయించింది. డివిజన్ల పరిధిలో పనిచేసేవారే ఏకకాలంలో నోటీసుల జారీకి అనుగుణంగా తక్కువ వ్యవధిలో విధులు నిర్వహించాల్సి రావడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరోవైపు నోటీసుల జారీవ్యాపారస్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. కొన్ని నోటీసులు రెండు మూడు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించినవి కూడా ఉన్నాయి. నోటీసుల జారీతో రెండురోజుల నుంచి వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాల్లో హడావుడి నెలకొంది.

# చౌతాలా కన్నుమూత

>> ధ్యాయ నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసులో 2013లో దోషిగా తేలారు. దీనితో ఆయనకు పదేళ్ల శిక్ష పడింది. 2021లో ఆయన తీహార్ జైలునుంచి విడుదలయ్యారు. చౌతాలా మృతికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, హరియానా మాజీ సీఎం కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు భూపీందర్‌సింగ్‌హుడా సంతాపం ప్రకటించారు. చౌతాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హర్యానా ప్రభుత్వం మూడురోజులు సంతాపదినాలు ప్రకటించింది. శనివారం ప్రభుత్వ సెలవుగా ప్రకటించింది. దివంగతనేతకు గౌరవసూచకంగా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. ఓంప్రకాష్‌కు తేజ్‌ఖర్రా రైతు క్షేత్రంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయి. ఆయన సొంత జిల్లా సిర్సాలో ఆయనకు వ్యవసాయ క్షేత్రంఉంది. ఐదుసార్లు హర్యానా సిఎంగా పనిచేసిన చౌతాలా 89వ యేట కన్నుమూసారు.

## 'జమిలి' జెపిసిలో విజయసాయి

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త :** దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణల బిల్లుపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ( జేపీసి )లో రాజ్యసభ సభ్యులు విజయసారెడ్డికి స్థానం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేపీసీలో తాను ఒక సభ్యునిగా బాధ్యతమైన సేవలు అందిస్తానన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని మరింత బలపరిచే విధంగా, పరిపాలన నైపుణ్యతను పటిష్టపరిచే కార్యాచరణలో తాను భాగస్వామిని కావటం గర్వంగా ఉందన్నారు.జేపీసీ ముందున్న కార్యాచరణకు ఒకప్రజాప్రతినిధిగా తన వంతు సహకారం అందిస్తానని విజయసాయి వెల్లడించారు.



శుక్రవారం ధాన్యం తేమశాతం అంచనా వేసే పరికరాన్ని పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

# రైతు క్షేమమే అజెండా

>> కోస్తే ఎకరానికి రూ. 6వేలు కోతకు, మరో రూ. 6వేలు కుప్ప వేయడానికి అయ్యేదని రైతు తెలిపారు.తొలకానికి మరో రూ. 3 వేలు ఖర్చు అయ్యేదని అన్నారు. ఈ లెక్కన అన్ని కలుపుకుని మనుషుల ద్వారా వ్యవసాయం చేస్తే రూ. 25వేలు దాకా ఖర్చు వచ్చేదని చెప్పారు. ధాన్యం డబ్బుల్లో కోత లేదు.. డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని చెప్పారు. ఇప్పుడు ఉన్న వ్యవస్థ బాగానే పనిచేస్తోందని అన్నారు. కోత మిషన్లు బయటనుంచి వస్తున్నాయని వివరించారు. ప్రోక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సీఎం చంద్రబాబుకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎవరి దగ్గరైనా బాగా పంట పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరి పంట వేసే రకం తినగలిగేది అయి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఏ గ్రామంలో ఎంత ప్రొడెక్టివిటీ వచ్చిందో చెప్పాలని అన్నారు. ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. సీజన్ ముందు అన్ని మిషన్లను తేమ విషయంలో క్యాలిబ్రేట్ చేస్తామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. మళ్ళీ,మళ్ళీ చెబుతున్నా ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదు, తేమశాతంలో కచ్చితత్వం ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగితే రైతులకు శ్రమ తగ్గడంతో పాటు ఉత్పత్తిని పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. పెట్టుబడి తగ్గించి రైతులను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకొచ్చి ఉపశమనం కలిగించడంతో పాటు ఆదాయం పెంచాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ తనిఖీల్లో రైతుల నుంచి ధాన్య సేకరణ ఎలా చేస్తున్నారో సీఎంకు రైతు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. అనంతరం తాము ధాన్యం ఎలా అమ్ముతున్నది సీఎంకు రైతులు వివరించారు. గతేడాది కంటే ఈ ఏడాది పంట ఎక్కువగా వచ్చిందని, మిషన్ కోత వల్ల ఎకరానికి అయిదారు వేలు కలిసి వచ్చిందని రైతులు చెప్పారు. కోసిన గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్ల తీసుకుంటే మరో రూ.5 వేల వరకూ వస్తుందని రైతులకు సీఎం తెలిపారు. ధాన్యం కొన్న 48 గంటల్లోనే డబ్బులు జమ అవుతున్నాయా అని సీఎం అడగ్గా...డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని రైతులు సమాధానమిచ్చారు. ప్రోక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సిఎంకు సేవా కేంద్రం సిబ్బంది వివరించారు. సాగు చేస్తున్న పొలాన్ని బట్టి రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లులో కూడా అంతే రావాలని, మార్పు వస్తే చర్యలు తీసుకుంటామని సీఎం అన్నారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం తేమశాతం పరిశీలించిన అనంతరం మిల్లుకు చేరిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. ఒకరోజు ముందుగానే రైతులకు ధాన్యం డబ్బులు ఇస్తే మరింత సంతోషిస్తారు. క్షేత్రస్థాయిలోకి నేను వచ్చింది రైతులతో మాట్లాడటానికే. మీ సూచనలు, సలహాలు కూడా తీసుకునేందుకు వచ్చాను. ఏ పంట పండిస్తే ఎక్కువ ఆదాయం వస్తుందో రైతులు ఆలోచించుకోవాలి. భూమి, వాతావరణ పరిస్థితులు అంచనా వేసుకుని పంట సాగు చేయాలి. నీళ్ల సరైన సమయంలో ఇవ్వక పోవడంతోనే రైతులు నష్టపోతున్నారు. అకాల వర్షాలతో అప్పులపాలవుతున్నారు. గత 5 సంవత్సరాలు కాలువల్లో పూడిక తీయలేదు. పట్టిసీమ ద్వారా సకాలంలోనే వరినాట్లకు నీరందిస్తాం. వ్యవసాయం మన సంస్కృతి, వ్యసనం. రైతుకు ఒక్కరోజు పొలం చూడక పోయినా నిద్రరాదు. సొంత భూమిలో చేసినా, కౌలుకు చేసినా రైతులకు ఆదాయం రావాలి. ధాన్యం ఆరబెట్టేందుకు రైతులు కోరిన విధంగా డ్రయర్ మిషన్లు పొలం వద్దకే పంపే ఏర్పాటు చేస్తాం అని సీఎం సీఎం అన్నారు. కాలువలపై ఎంక్రోచ్ మెంట్ ఉండటం వల్ల నీరు సరిగా రావడం లేదని అధికారులు సీఎంకు తెలపగా... వాటిని తీసేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం తేమశాతం పరిశీలించిన అనంతరం మిల్లుకు చేరిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. అనంతరం రైతులకు సీఎం చంద్రబాబు టార్పాలిన్ పరదాలు పంపిణీ చేశారు. రైతుల ధాన్యం కళ్లం దగ్గర నుంచి మిల్లుకు చేరే విధానాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన మిల్లులో దాన్యంలోని తేమశాతం లెక్కింపును పరికరం ద్వారా స్వయంగా పరిశీలించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్, కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర కార్మిక కర్మాగారాలు బాయిలర్లు, వైద్య బీమా సేవలు శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పెనమలూరు, పామర్రు, గుడివాడ, పెడన నియోజకవర్గాల శాసనసభ్యులు బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యదర్శి వీర పాండ్యన్, కమిషనర్ జిలాని, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారిణి వి పార్వతి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ డి షర్మిల, జిల్లా మేనేజర్ పద్మ దేవి, తదితర శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీరయ్య పిన్నమనేని, రైస్ మిల్ యజమాని వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-12-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి మ.12.22
పుబ్బ తె.6.13
వర్జ్యం : మ.12.35-2.21
దు.ఉ.6.41-8.13
శుభసమయం : ఉ.8.10-8.40,
2) సా.3.35-4.20
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మీ పరిధులు మరింతగా విస్తరిస్తారు. అదే స్థాయిలో ఫలితాలు సాధిస్తారు.

**వృషభం :**వివిధ రకముల వృత్తుల వారికి, వ్యాపారస్థులకు వ్యక్తిగత నైపుణ్యమును నిరూపించుకొంటారు.

**మిథునం:** చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు ఏర్పడతాయి. ఋణబాధలు తప్పవు.

**కర్కాటకం :** ఇరువర్గములతో సఖ్యత మంచిది కాదని తెలిసినా పరిస్థితుల ప్రాబల్యానికి లోబడరు.

**సింహం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కన్య :** ప్రత్యర్థులు మీపై వేసే ఎత్తులను చిత్తు చేయగలుగుతారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**తుల :** ఆభరణాలు, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. ఉన్నత ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** మిత్రుల కష్టాలను కూడా మీవిగా భావించి కష్టపడతారు. పోటీ పరీక్షలలో విజయం.

**ధనుస్సు:** వ్యాపారపరమైన చర్చలు ఊపందుకుంటాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మకరం:** అంతంత మాత్రముగానే ఉన్న పరిచయములను గట్టిపరుచుకునే యత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** మిత్రుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మీనం :** రానిబాకీ వసూలు తలకు మించిన భారం అవుతుంది. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తాడిపత్రి మునిసిపాలిటీకి గోల్డ్‌మెడల్

>> ఎస్‌పిడిసిఎల్ సిఎండి పాతశెట్టి, రాష్ట్ర ఎనర్జీ కన్వెన్షన్ మిషన్ సిఇఒ బిఎవిపి కుమార్‌రెడ్డి చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ అవార్డును తాడిపత్రి మున్సిపల కమిషనర్ శివరామకృష్ణ అందుకున్నారు. వీధి దీపాలు, నీటి సరఫరా, మోటర్ల ఉపయోగంలో విద్యుత్ ఆదా చేసినందుకు ఈ గోల్డ్‌మెడల్ అవార్డు దక్కింది. ఈ అవార్డు పొందినందుకు మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందికి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలియచేశారు. అవార్డు రావడానికి సహకరించిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు ఈ అవార్డు మరింత ఉత్తేజాన్ని నింపిందన్నారు. మరింత కష్టపడి తాడిపత్రి మున్సిపాలిటీని దేశవ్యాప్తంగా ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని జె.సి పిలుపునిచ్చారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 894818
2nd Prize Rs.7000/- 60986
3rd Prize Rs.3500/-
01063 03846 07556 21447 28315
36796 56114 75227 80076 80788
4th Prize Rs.200/-
0500 2065 3888 5077 6116
6261 7620 8067 9259 9355
5th Prize Rs.100/-
1376 1974 1992 2946 6050
7471 7662 7703 8047 9182
6th Prize Rs.50/-
0018 2148 3855 5832 6980 8643
0043 2160 4094 5858 7119 8659
0132 2181 4213 5911 7161 8794
0331 2182 4235 5931 7203 8795
0393 2606 4398 6080 7241 8842
0548 2671 4448 6290 7327 8895
0662 2798 4559 6352 7448 8982
0679 2815 4645 6363 7586 9012
0717 2835 4725 6374 7651 9014
0970 2919 4756 6435 7797 9323
0971 3018 4779 6535 7881 9558
1404 3026 4794 6612 8062 9707
1493 3215 4795 6822 8144 9725
1591 3312 5113 6889 8187 9823
1647 3436 5495 6927 8214 9902
1879 3763 5538 6939 8512
2032 3852 5659 6956 8609

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 366507
2nd Prize Rs.7000/- 42104
3rd Prize Rs.3500/-
01272 09735 09983 11877 29278
34880 58076 58206 76652 85955
4th Prize Rs.200/-
1435 2907 2986 3840 4527
7064 7938 8207 9185 9441
5th Prize Rs.100/-
0770 1385 3595 4784 5290
6405 7461 8771 9128 9554
6th Prize Rs.50/-
0023 1495 2935 4179 5766 8371
0026 1497 3012 4250 5947 8584
0121 1554 3064 4586 6107 8656
0132 1558 3104 4609 6363 8824
0221 1561 3150 4739 6941 9079
0245 1771 3208 4742 7051 9081
0830 2109 3297 4887 7117 9168
0853 2112 3384 4902 7214 9208
0920 2143 3462 4905 7296 9439
0962 2234 3628 5074 7411 9465
1043 2364 3635 5171 7748 9499
1146 2407 3700 5341 7777 9515
1190 2449 3776 5436 7836 9649
1277 2526 3822 5563 7842 9874
1460 2894 3964 5620 8072 9891
1488 2908 4033 5674 8104
1489 2927 4082 5753 8222

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 682351
2nd Prize Rs.7000/- 42802
3rd Prize Rs.3500/-
03783 25971 41424 42933 49442
57888 63941 68929 96477 99367
4th Prize Rs.200/-
0295 0542 2321 3672 4606
4856 5706 5964 9313 9475
5th Prize Rs.100/-
0861 1811 5504 6963 7119
7537 8506 8600 9246 9574
6th Prize Rs.50/-
0026 1189 2640 4207 6372 8011
0047 1283 2707 4356 6706 8078
0091 1295 2893 4457 6738 8084
0175 1391 2897 4643 6753 8162
0233 1414 3036 4695 6892 8493
0321 1846 3050 4781 7002 8521
0451 1871 3087 4853 7102 8529
0499 1978 3209 5264 7168 8876
0531 2029 3212 5401 7222 9022
0625 2051 3254 5404 7240 9119
0643 2137 3338 5439 7295 9169
0768 2179 3682 5500 7451 9360
0802 2227 3708 5505 7675 9412
0863 2303 3879 5531 7692 9624
0954 2327 4138 5559 7837 9976
1014 2562 4149 5624 7986
1144 2613 4190 5897 7988

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 398780
2nd Prize Rs.7000/- 88356
3rd Prize Rs.3500/-
16482 24038 27002 32128 49064
66522 67884 85906 95535 98546
4th Prize Rs.200/-
0721 1908 2643 4645 5071
5205 5324 5471 5984 8548
5th Prize Rs.100/-
0037 0844 0970 1354 2164
2674 3132 5660 7835 8472
6th Prize Rs.50/-
0083 2005 3487 6009 7796 9060
0224 2199 3559 6052 7857 9092
0274 2239 4023 6236 8068 9288
0637 2280 4544 6320 8156 9296
0720 2335 4703 6616 8261 9317
0754 2428 4812 6862 8345 9429
0943 2442 4824 6901 8503 9444
1012 2545 4905 6916 8522 9484
1093 2713 5095 7001 8527 9500
1132 2813 5129 7184 8543 9547
1261 2822 5149 7236 8618 9594
1412 2934 5171 7306 8622 9599
1708 3135 5353 7356 8683 9722
1795 3206 5464 7440 8761 9774
1821 3245 5795 7563 8846 9965
1826 3277 5876 7588 8938
1930 3341 5949 7613 9002

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 410489
2nd Prize Rs.7000/- 35969
3rd Prize Rs.3500/-
02273 02949 14693 19009 25431
31884 57331 58077 58647 65138
4th Prize Rs.200/-
1169 2462 4076 4941 5755
6134 6907 7194 7477 7864
5th Prize Rs.100/-
0797 2673 4050 4903 5042
5861 5863 7253 7833 8999
6th Prize Rs.50/-
0018 1292 2778 4542 7006 8574
0049 1419 2902 4765 7144 8696
0100 1598 2994 5047 7196 9017
0152 1615 3398 5173 7241 9095
0184 1832 3457 5197 7392 9103
0203 1842 3591 5299 7412 9139
0205 1909 3606 5370 7471 9140
0264 1946 3641 5476 7482 9179
0332 1976 3749 5565 7694 9216
0397 2077 3807 5704 7755 9260
0595 2244 3918 6160 7834 9277
0618 2251 3997 6185 7904 9395
0853 2266 4063 6299 8103 9591
0872 2272 4178 6332 8133 9766
0886 2382 4285 6384 8169 9790
0942 2433 4325 6454 8239
1168 2675 4409 6684 8347

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 224482
2nd Prize Rs.7000/- 94127
3rd Prize Rs.3500/-
06629 19514 38251 54376 68629
69652 76098 93351 94115 99133
4th Prize Rs.200/-
2704 2933 3413 3706 4359
4436 5339 7342 7546 9126
5th Prize Rs.100/-
2177 2267 4294 5208 5914
6244 8383 9458 9899 9984
6th Prize Rs.50/-
0080 1438 3081 4634 7056 8886
0149 1532 3136 4756 7181 8937
0213 1558 3223 4821 7188 8998
0373 1589 3400 5007 7208 9106
0395 1699 3401 5101 7293 9312
0442 1707 3735 5167 7584 9361
0464 1799 3783 5302 7843 9364
0515 1908 3863 5634 7926 9479
0657 1953 3974 5655 8322 9521
0738 2320 4213 5750 8395 9654
0763 2400 4366 5921 8538 9717
0922 2452 4457 5926 8561 9747
0988 2546 4485 5975 8604 9831
1153 2627 4492 6339 8661 9834
1174 2786 4498 6589 8773 9849
1210 2979 4628 6708 8803
1415 3004 4630 6959 8818

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 225203
2nd Prize Rs.7000/- 57482
3rd Prize Rs.3500/-
09174 39586 54813 57871 58810
64233 70338 85465 87277 89192
4th Prize Rs.200/-
0287 0840 0903 1174 2487
3456 7046 7251 7727 8842
5th Prize Rs.100/-
0758 1741 2266 3565 3898
4992 6845 7063 7202 9508
6th Prize Rs.50/-
0073 1513 3398 4973 6711 8900
0085 1642 3468 5032 6881 8970
0117 1677 3594 5192 7055 9050
0159 2044 3812 5213 7081 9070
0168 2137 3965 5225 7220 9206
0315 2160 4259 5237 7456 9236
0335 2471 4295 5503 7765 9312
0683 2576 4357 5542 7848 9373
0693 2658 4431 5799 7938 9396
1014 2677 4547 6027 7946 9478
1156 2726 4700 6041 8012 9584
1163 2830 4710 6055 8263 9745
1280 2835 4754 6152 8300 9789
1312 2919 4777 6241 8406 9886
1352 2925 4805 6256 8429 9972
1459 3034 4877 6326 8490
1484 3115 4936 6332 8675

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 936362
2nd Prize Rs.7000/- 67286
3rd Prize Rs.3500/-
14403 17040 21001 34305 48583
71795 74754 76054 91863 95671
4th Prize Rs.200/-
1059 2030 2216 3311 3622
6667 6720 8365 9083 9510
5th Prize Rs.100/-
0288 1481 1824 1857 1898
3375 4795 4895 5857 7528
6th Prize Rs.50/-
0029 1396 3367 5001 7273 8767
0151 1459 3376 5017 7491 8808
0181 1472 3413 5103 7514 8832
0322 1754 3570 5346 7574 8838
0478 2086 3754 5416 7874 8917
0495 2109 4088 5507 7932 9005
0625 2146 4112 5587 8251 9117
0837 2243 4124 5696 8331 9147
0887 2458 4129 5989 8340 9275
0927 2782 4138 6239 8370 9452
1020 2818 4170 6514 8380 9515
1029 2964 4177 6580 8402 9556
1178 3085 4492 6607 8417 9680
1190 3137 4516 6670 8448 9711
1220 3194 4576 6892 8495 9800
1317 3334 4609 7026 8663
1359 3355 4899 7234 8700

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 765396
2nd Prize Rs.7000/- 75298
3rd Prize Rs.3500/-
02039 13352 21149 22902 35909
48917 54349 56522 62214 85480
4th Prize Rs.200/-
3343 3500 4036 4453 4863
6754 7970 8695 9763 9994
5th Prize Rs.100/-
0345 1455 1915 3011 4591
4976 8108 8274 8962 9416
6th Prize Rs.50/-
0210 2770 4001 5521 6806 8537
0249 2778 4006 5528 7231 8577
0269 2927 4513 5548 7291 8586
0311 2934 4523 5611 7336 8750
0376 3032 4538 5640 7389 8818
0401 3195 4840 6050 7627 8871
0461 3225 4859 6085 7668 9394
0629 3345 4989 6149 7690 9500
1295 3351 5079 6199 7764 9539
1465 3377 5086 6351 7877 9540
1903 3478 5111 6356 7890 9553
1947 3561 5183 6445 7977 9649
2026 3577 5214 6490 8019 9835
2313 3647 5254 6604 8336 9836
2342 3665 5368 6608 8340 9876
2381 3920 5390 6674 8388
2519 3948 5465 6700 8421

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 132112
2nd Prize Rs.7000/- 85709
3rd Prize Rs.3500/-
01514 17643 39599 39731 54215
56085 56304 63420 79870 87686
4th Prize Rs.200/-
0103 1337 2678 2971 4365
5393 5409 6711 6933 7357
5th Prize Rs.100/-
0022 1652 3728 3942 5394
5766 6095 6418 7093 9351
6th Prize Rs.50/-
0041 1562 3366 5584 7759 8998
0134 1602 3379 5624 7950 9037
0166 1605 3447 5672 7978 9246
0181 1733 3491 5794 8265 9308
0224 1745 3899 5842 8312 9326
0248 1765 4011 6231 8320 9371
0278 1907 4247 6408 8357 9384
0282 1961 4299 6667 8362 9394
0399 2239 4328 6749 8450 9395
0491 2343 4446 6768 8494 9584
0630 2367 4453 6821 8525 9842
0739 2408 4526 7124 8671 9896
0742 2432 4616 7153 8713 9905
0827 2726 4656 7231 8756 9938
0852 3113 4660 7373 8796 9941
1283 3317 4708 7374 8897
1472 3328 4957 7721 8990

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 468399
2nd Prize Rs.7000/- 79828
3rd Prize Rs.3500/-
13268 24204 35824 46486 57414
68754 79527 81409 81871 92939
4th Prize Rs.200/-
0577 2728 2744 4517 4674
5358 6066 6491 7483 9044
5th Prize Rs.100/-
0603 1152 1755 1972 3521
4154 5585 6773 7507 9204
6th Prize Rs.50/-
0072 1649 3373 4822 7591 8759
0276 1738 3476 4909 7682 8968
0328 1807 3489 5198 7719 9002
0392 2105 3677 6506 7720 9021
0616 2124 3795 6610 7782 9124
0668 2132 3826 6617 7815 9165
0795 2237 3944 6659 7927 9178
0996 2262 4014 6689 7998 9221
1069 2280 4035 6830 8034 9254
1159 2480 4064 6887 8217 9463
1221 2500 4217 6984 8226 9545
1326 2565 4249 7360 8290 9599
1332 2775 4456 7394 8328 9672
1382 3108 4678 7426 8332 9941
1420 3113 4713 7453 8379 9967
1542 3199 4762 7490 8401
1597 3208 4813 7538 8480

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 612663
2nd Prize Rs.7000/- 34337
3rd Prize Rs.3500/-
12200 12841 23298 23930 45419
45766 56505 67576 78631 89899
4th Prize Rs.200/-
2289 3480 4369 5263 5416
5610 5821 7780 8311 9235
5th Prize Rs.100/-
0031 0750 2224 4262 5796
6351 6589 6898 7836 8023
6th Prize Rs.50/-
0060 1158 2598 4967 7000 8609
0079 1398 3072 5173 7115 8918
0189 1416 3394 5223 7173 8974
0306 1429 3402 5308 7203 8995
0348 1573 3475 5357 7258 9051
0355 1729 3601 5581 7458 9075
0356 1776 3682 5593 7646 9270
0375 1819 3737 6179 7655 9416
0822 1884 3799 6284 7741 9483
0889 1979 3849 6375 7767 9535
0921 2187 3918 6420 7875 9581
0927 2462 4014 6429 7982 9629
0970 2500 4391 6435 8201 9668
0986 2505 4468 6538 8258 9886
0994 2531 4752 6617 8313 9976
1064 2555 4773 6791 8317
1074 2580 4810 6848 8343

## రాష్ట్రానికి మరో వందేభారత్ రైలు

**విజయవాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో రైలు ప్రయాణికులకు మరో శుభవార్త రైల్వే శాఖ తెలిపింది. మరో వందేభారత్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. అమరావతి రాజధాని ప్రాంతం నుంచి రాయలసీమ కనెక్టివిటీని పెంచే పనిలో ఉన్నారు. ఈ మేరకు విజయవాడ బెంగుళూరు మధ్య వయా అనంతపురం కొత్త వందేభారత్ రైలును నడపాలనే ప్రతిపాదనలు వచ్చాయి. ఈ సర్వీసును త్వరలోనే ప్రారంభించేదుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుంది అంటున్నారు. రాయలసీమ లో ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాలతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజల ప్రయాణాలకు ప్రయాణం సౌకర్యంగా ఉంటుందంటున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మికుల నాయకులు

# చేనేత చిరుగులను పట్టించుకోరా?

## వైఎస్సార్సీ నేత మిద్దెల హరి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 20 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో చేనేతి పరిస్థితి దయనీయంగా మారిందని వైకాపా నేత మిద్దెల హరి ఆవేదన వ్యక్తం చేసారు.చేనేత అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినట్లు వివరించారు. శుక్రవారం నగరి వీధిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆప్కో మాజీ డైరెక్టర్ ఎపియస్ఆర్‌టిసి మాజీ వైస్ ఛైర్మెన్ మిద్దెల హరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో 2025 యూనియన్ క్యాలండర్‌ను ముద్రించటానికి అలాగే చేనేత రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. చేనేత రంగంలో కార్మికులు పెట్టుబడులకు తిప్పలు పడుతున్నారని హరి వివరించారు. నానాతిప్పలు పడి ఉత్పత్తి చేసిన వాటికి మార్కెటింగ్ సదుపాయాల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక ముడిసరకుల ధరల నియంత్రణ లేదన్నారు. తయారైన చేనేత వస్త్రాలకు తగిన గిట్టుబాటు ధరలేకపోవటంతో కార్మికులు పని లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.ప్రభుత్వం ప్రతినియోజకవర్గంలో మంగళగిరి తరహాలో వీవర్ శాలను ఏర్పాటు చేసి చేనేతలకు పని కల్పించటానికి పట్టు సబ్సీడీ ఆదరణ పథకం కింద పని ముట్లు పంపిణి,50శాతం సబ్సీడీలతో బిసి ఎస్ సి కార్పోరేషన్ తరహాలో రుణాలు చేనేతలకు ఇప్పించేందుకు యువ నాయకుడు నారాలోకేష్ కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకుడు అధ్యక్షుడు ఆకుల వాసు, ఉపాధ్యక్షుడు వెంకటముని,కార్యనిర్వాహాక కార్యదర్శి గుత్తి త్యాగరాజు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల పవిత్రతకు భంగం కలిగించేలా రాజకీయ వ్యాఖ్యలు సహించం !

- బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్‌పై చట్టరీతా చర్యలు
- టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ పవిత్రతకు భంగం కలిగించినా, ప్రశాంతతను దెబ్బతీసేలా ఎవరైనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తే చూస్తూ సహించేదిలేదని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మరోసారి స్పష్టం చేశారు. గురువారం ఉదయం తిరుమలలో ఆలయం ముందు హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీనేత శ్రీనివాస్‌గౌడ్ రాజకీయ వ్యాఖ్యలు చేయడంతో సంచలనం కలిగించింది. దీనిపై సామాజికమాధ్యమాల వేదికగా టిటిడి ఛైర్మన్ నాయుడు స్పందించారు.తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రం,ఇది రాజకీయ వేదిక కాదని, రాజకీయంగా తిరుమలను వేదికగా చేసుకుంటే చర్యలు తప్పవని గతంలోనే నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ వ్యాఖ్యలపై చర్యలకు వెనుకడుగువేయబోమని, కొండపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తే ఎంతటివారైనా ఉపేక్షించబోమని , గౌడ్‌పై చర్యలకు ఆదేశించారు. మరీ ఈ ఘటనపై ఎలాంటి మలుపులు తిరుగుతాయో చూడాల్సిందే.

**- తొలిసమావేశంలోనే కీలక నిర్ణయం:** వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వచ్చి తమ కోర్కెలు చెప్పుకుని,కష్టాలు తీర్చమని సామాన్య భక్తుల నుండి వివిఐపిలు వేడుకోవడం పరిపాటి. తిరుమల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని దశాబ్ధకాలం క్రిందటే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రతిపాదనలు చేసింది. అయితే ఇది కార్యరూపాం దాల్చలేదు. గత దశాబ్ధంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు, ప్రముఖులు ఆలయం వెలుపల రకరకాల రాజకీయ వ్యాఖ్యలు చేయడం, ఆరోపణలతో ఆలయ పవిత్రతను మంటగలుపుతున్నారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమిలోని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పవిత్రతను కాపాడూతామని, ఇక్కడ గోవింద నామస్మరణ తప్ప మరో పదం వినిపించకూడదని స్పష్టంగా ఆదేశించారు. టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్‌నాయుడు)నేతృత్వంలోని బోర్డు గతనెల 18న తొలిసమావేశంలోనే నిర్ణయం తీసుకుంది.

## వివిపి బ్రేక్ బ్లాక్‌లో - పట్టుబడిన పోలీసు కానిస్టేబుల్

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** నిజాయితీగా సేవలందించాల్సిన ఓ కానిస్టేబుల్ ఏకంగా తనకున్న పలుకుబడి ఉపయోగించుకుని విఐపి బ్రేక్ దర్శనాలను అధిక ధరకు విక్రయించి టిటిడి విజిలెన్స్‌కు చిక్కాడు. కొందరు భక్తులకు తనకు తెలిసిన వారికి 10మందికి బ్రేక్ దర్శనాలు ఇప్పించాడు. అధికంగా డబ్బులు తీసుకోవడంతో చంద్రశేఖర్‌పై భక్తులు ఫిర్యాదు చేయడంతో టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు పట్టుకున్నారు. దీనిపై తిరుమల 2టౌన్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## అంతా మంచి జరగాలని వేడుకున్నాం - శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు అంతా మంచి జరగాలని, చిత్ర పరిశ్రమ లోని అందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు యువ నటుడు అక్కినేని అఖిల్ తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో నటుడు అఖిల్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వెలుపలకు వచ్చిన అఖిల్‌ను చూడటానికి, సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్




**తిరుమల,డిసెంబర్ 20ప్రభా తవార్త ప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ ఆకాంక్షించారు.రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. శుక్రవారం వేకువజామున కుటుంబంతో కలసి ఆయన శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. ఆలయం మహద్వారం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వాగతం పలికారు.అభిషేకసేవలో పాల్గొన్న సిఎస్ నీరబ్‌కుమార్‌ప్రసాద్ కుటుంబసభ్యులకు ఆలయ అధికారులు శ్రీవారి దర్శనం చేయించారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సిఎస్ వెంట తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఉన్నారు.

## మార్చినెల శ్రీవాణి, ఎస్ఇడి దర్శనాల విడుదల తేదీలో మార్పు

-23న వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత సులభంగా దర్శించుకునేందుకు 90రోజుల ముందు ఆన్‌లైన్‌లో విడుదల చేసే రానున్న మార్చినెల శ్రీవాణి, ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ల విడుదల తేదీల్లో టిటిడి మార్పుచేసింది. రానున్న జనవరి నెల 10నుండి 19వతేదీ వరకు తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి శ్రీవాణి, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు విడుదల చేస్తుండటంతో మార్చినెల కోటా టిక్కెట్లు విడుదలలో మార్పుచేసినట్లు టిటిడి తెలిపింది. జనవరిలో వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు ఈనెల 23వతేదీ ఉదయం 11గంటలకు, ఎస్ఇడి టిక్కెట్లు 24వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తున్నారు. ఈ కారణంగా మార్చినెల ఆన్‌లైన్‌లో దర్శనాల టిక్కెట్లు విడుదల తేదీలు మార్పుచేసింది. డిసెంబర్ 25వతేదీ ఉదయం 11గంటలకు మార్చినెల శ్రీవాణి టిక్కెట్లు, 26వతేదీ ఉదయం 11 గంటలకు ఎస్ఇడి దర్శనాలు టిక్కెట్ల కోటా విడుదల చేస్తున్నారు. అదేరోజు సాయంత్రం తిరుపతిలోని వసతిగదుల బుకింగ్‌కు గదుల కోటా విడుదలచేస్తారు. భక్తులు ఈ మార్పును గమనించాలని, తమ దర్శనాలు,వసతిని "టిటిదేవస్థానమ్స్. ఎపి,జిఓవి,ఇన్" వెబ్‌సైట్‌లో మాత్రమే టిక్కెట్లు బుక్‌చేసుకోవాలి.

## గుట్టగా పేరుకున్న చెత్త తొలగింపు



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** దశాబ్ధకాలంగా తిరుమలలో పోగయ్యే ఘన,ద్రవ పదార్థాల చెత్తను పాపవినాశనమ్ మార్గంలోని కాకులకొండ సమీపంలో నిల్వచేస్తున్న టిటిడి దాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకుంటోంది,. ఇందులో బాగంగా ఇప్పటికే కొందరు గుత్తేదార్లు ముందుకు వచ్చినా చెత్తను పూర్తిగా తొలగించలేదు. దీంతో టిటిడి నూతన ప్రస్తుత బోర్డు ఛైర్మన్ బిఆర్ నాయుడు గుట్టగా ఉన్న చెత్తను తోలగించాలని ఆదేశించారు. ఆయన స్వయంగా ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రెండవరోజే డంపింగ్ యార్డును తనిఖీ చేశారు. చెత్తను తొలగించేందుకు గతంలో కాంట్రాక్టు ఇచ్చిన వారి పరిస్థితి, కాంట్రాక్టర్ల పరిస్థితిపై అధ్యయనం చేస్తున్నారు.

# రైల్వే కార్మికుల విశ్వాసాన్ని నిలుపుకుంటాం

## విజయోత్సవాల్లో అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 20,ప్రభాతవార్త** రైల్వే కార్మిక లోకం అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య,అనుబంధ సంస్థలపై ఉంచిన నమ్మకాన్ని,విశ్వాసాన్ని నిలుపుకుంటామని అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా,కోశాధికారి/దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావులు ప్రకటించారు. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై ఇటీవల నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో రైల్వే కార్మికులు తమపై నమ్మకం,విశ్వాసంతో మరోసారి విజయం చేకూర్చి పట్టం కట్టారని తెలిపారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ సభను మజ్దూర్ యూనియన్ నిర్వహించింది. ఏర్పాటు చేసిన సమావేశంకు మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా,దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్,మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ శివగోపాల్ మిశ్రా మాట్లాడుతూ నేడు రైల్వే కార్మికులు 8వ వేతన సంఘం కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొంటు ఎన్నికల విజయంతో పాటు కేంద్ర 8వ వేతన సంఘాన్ని సాధించి అమలు చేసే వరకు పోరా టాన్ని సాగిస్తామన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసాం కాబట్టి దేశంలోనే అత్యధిక జోన్ లలో కార్మికులు తమను గెలిపించారన్నారు. దేశంలో రైల్వే కార్మికుల హక్కులకై పోరాటాలు, ఉద్యమాలు చేసే ఏకైక కార్మిక సంఘంగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్‌కు పట్టం కట్టారని అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని వారు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. క్యాడర్ రిస్ట్రక్షరింగ్‌లో కార్మికులకు మెరుగైన పదోన్నతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. యునైటెడ్ పెన్షన్ స్కీంలో మార్పులు వచ్చేలా చేస్తామని పాత పెన్షన్ స్కీం తరహాలో ఇంకా మెరుగైన ప్రయోజనాలు కలిగేలా కృషి చేస్తామని అన్నారు. జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ రైల్వే యాజమాన్య,కార్మిక సంఘాల సమన్వయంతో కార్మికులకు న్యాయం చేకూర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా,సజావుగా నిర్వహించిన ఎన్నికల అధికారులకు ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు,గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి యస్ విజయకుమార్‌లు ఘనంగా సత్కరించారు.



రైల్వే ఎన్నికల అధికారిని సత్కరిస్తున్న మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి యస్ విజయ్‌కుమార్‌లు

## రాష్ట్రంలో పురుషులకు డ్వాక్రా సంఘాల మాదిరిగా సిఐజీలు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** బ్యాంకుల నుంచి రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న పేదలకు సాయం చేయడానికి ఏపీలోని తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. డ్వాక్రా సంఘాల మాదిరిగానే పురుషుల గ్రూపులను ఏర్పాటు చేయిస్తోంది. తద్వారా వారితో పొదుపు కట్టించి బ్యాంకుల నుంచి రుణాలు పొందేలా సర్కార్ చర్యలు చేపడుతోంది. ఇక తొలివిడతగా అనకాపల్లిలో 28 గ్రూపులు ఏర్పాటు చేయాలనేది టార్గెట్ కాగా ఇప్పటికే 20 గ్రూపులు ఏర్పాటు అయినట్లు తెలుస్తోంది. టీడీపీ హయాంలో పది మంది మహిళా సభ్యులతో ఒక్కో డ్వాక్రా సంఘాన్ని ఏర్పాటు చేసి, వారితో పొదుపు చేయించారు. దీని ఆధారంగా బ్యాంకుల నుంచి రుణం తీసుకుని సక్రమంగా చెల్లించిన వారికి రుణం పెంచుకుంటూ వచ్చారు. ఇప్పుడు ఇదే తరహాలో ఐదుగురు సభ్యులతో కామన్ ఇంట్రస్ట్ గ్రూపు (సీఐజీ) ఏర్పాటు చేస్తున్నారు. వాచ్‌మెన్లు, ప్రైవేట్‌గా పనిచేస్తున్నవారు, రిక్షాకార్మికులు, జొమాటో, స్విగ్గీ డెలివరీ బాయ్స్, భవన నిర్మాణ కార్మికులు ఇలా ఎవరైనా 18 నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న పురుషులు సీఐజీలో చేరొచ్చు. అనకాపల్లి జీవీఎంసీ జోనల్ ఆఫీస్‌లోని యూసీడీ కార్యాలయంలో ఆధార్, తెల్ల రేషన్ కార్డులు జతచేసిన దరఖాస్తులు అందిస్తే వారు గ్రూపును ఏర్పాటు చేస్తారు. సీఐజీ గ్రూపులకు తొలివిడతలో రూ. 75వేల నుంచి రూ. లక్ష వరకు రుణం అందించేలా చర్యలు తీసుకుంటోంది. ఐదుగురు సభ్యులు వస్తే ఎన్ని గ్రూపులైనా పెట్టడానికి రెడీగా ఉన్నామని అధికారులు పేర్కొన్నారు. గ్రూపులుగా ఏర్పడితే తక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చని అన్నారు. వాటిని సక్రమంగా చెల్లిస్తే డ్వాక్రా సంఘాల మాదిరిగానే బ్యాంకులు రుణ పరిమితిని పెంచుతాయని తెలిపారు.

# అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ మనుగడ కోల్పోతోంది: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఉపయోగపడే విధంగా రాజ్యాంగ బద్ధంగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఉన్నట్టుండి రాజ్యాంగం, అంబేద్కర్ మీద ప్రేమ పుట్టుకువచ్చిందని విమర్శించారు. ఇవాళ విజయవాడలో మంత్రి సత్యకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియా మాట్లాడుతూ.. రాజ్యాంగంలో 24వ సవరణ తీసుకువచ్చి ప్రజలకు ఉన్న ప్రాథమిక హక్కులు హరించే విధంగా కాంగ్రెస్ పాలన చేసిందని అన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించిందని విమర్శించారు. రాజ్యాంగం రచించేటప్పుడు అంబేద్కర్‌ని అవమానపరిచేలా కాంగ్రెస్ పార్టీ కార్టూన్స్‌ని విడుదల చేశారని ఫైర్ అయ్యారు. అంబేద్కర్‌ని నెహ్రూ చాలా విధాలుగా అగౌరవపరిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ని ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించారని చెప్పారు. అంబేద్కర్ పోటీ చేసినప్పుడు బీజేపీ అభ్యర్థిని పోటీకి దించకుండా ఆయన్ని బీజేపీ గౌరవించింది. అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించటానికి నెహ్రూ అడ్డుపడ్డారు. అంబేద్కర్ సేవలకు భారతరత్న ఇవ్వకుండా నెహ్రూకు మాత్రం ప్రకటించుకున్నారు. అంబేద్కర్ సేవలు గుర్తించి బీజేపీ భారతరత్న ఇచ్చి గౌరవించింది. అంబేద్కర్ నడయాడిన ఐదు ప్రదేశాల్లో పంచ తీర్థ్ కార్యక్రమంతో బీజేపీ శ్రీకారం చుట్టింది. ఏపీలో కూడా కొత్త పిచ్చగాళ్ళు తయారయ్యారు. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయ్యింది. అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ మనుగడ కోల్పోతుంది. కాంగ్రెస్ తప్పు తెలుసుకుని అసత్య ప్రచారాలు చేయటం మానుకుంటే మంచిది. జమిలి ఎన్నికలు ఈ దేశానికి కొత్త కాదు. గతంలో చూసుకుంటే దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగాయి అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

## రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యవర్గాల ఏర్పాటు

### ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 20,ప్రభాతవార్త** రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల అనంతరం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ రానున్న మూడేళ్ల కాలవ్యవధికి కొత్తగా జోనల్,డివిజనల్ కార్యవర్గాలను ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు ప్రకటించారు. సికింద్రాబాద్‌లో శుక్రవారం జరిగిన రైల్వే మజ్దూర్ యూనియన్ 7వ.త్రైవార్షిక(54వ. వార్షిక సమావేశాల్లో)సమావేశంలో ఈ మేరకు జరిగిన మార్పులు,చేర్పులను ఆయన వివరించారు. రాబోయే మూడు సంవత్సరాలకు జోనల్ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ శంకర్‌రావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జోనల్ అధ్యక్షులుగా శ్రీనివాస్ ఎన్నిక కాగా,సరోజినీ రెడ్డి,జోనల్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శిగా రవీంద్ర,విజయవాడ డివిజనల్ కార్యదర్శిగా లీల,గుంతకల్లు డివిజనల్ కార్యదర్శిగా ఎస్.విజయకుమార్,గుంటూరు డివిజనల్ కార్యదర్శి ప్రసాద్,హైదరాబాద్ డివిజనల్ కార్యదర్శిగా కృష్ణ,వర్క్‌షాప్ డివిజనల్ కార్యదర్శిగా బుచ్చిరెడ్డి,నాందేడ్ డివిజనల్ కార్యదర్శిగా మణికుమార్‌లు తిరిగి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మాణం చేశారు. జోనల్ వర్కింగ్ కమిటీలో గుంతకల్లు డివిజన్ నుంచి కొత్తగా జి సురేష్ కుమార్‌ను నియమించగా గుంతకల్లు రైల్వే డివిజనల్ అధ్యక్షుడిగా పనిచేసిన సుదర్శనరాజు నవంబరు 30న పదవి విరమణగావించడంతో ఆయన స్థానంలో సహాయ కార్యదర్శిగా ఉన్న బిఎం భాషాను అతని స్థానంలో శ్రీనివాసులును ఎన్నుకున్నట్లు యూనియన్ వర్గాలు తెలిపాయి.

# గంజాయి అమ్మకం స్థావరాలపై పోలీసుల దాడులు

## రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం.. 7 గురు అరెస్ట్ : కావలి డిఎస్పీ శ్రీధర్



**కావలి (నెల్లూరు), డిసెంబర్ 20, ప్రభాతవార్త :** గంజాయి అమ్మకాలను తుదముట్టించి యువతను కాపాడాలన్న సంకల్పంతో కావలి టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి.గిరిబాబు పోలీసుసిబ్బందితో గంజాయి స్థావరాలపై ఆకస్మికదాడులు నిర్వహించారు. 55వేల రూపాయాలపైచిలుకు విలువ కలిగిన రెండు కిలోల ఐదువందల ముప్పైగ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 7 మందిని అరెస్ట్ చేశారు. రెండు మోటార్ సైకిళ్లు, ఐదు సెల్‌ఫోన్స్ స్వాధీనపర్చుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కావలి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కావలి డీఎస్పీ పి.శ్రీధర్ వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాలమేరకు తన పర్యవేక్షణలో టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గిరిబాబు సిబ్బందితో కలిసి గంజాయి అమ్మకాల స్థావరాలపై ఆకస్మికదాడులు నిర్వహించారు. ఇటీవల కాలంలో యువత, విద్యార్థులు గంజాయి తదితరవాటికి బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. గంజాయిని పూర్తిస్థాయిలో తుదముట్టించాలని జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు పోలీసు నిఘావేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా కావలి పెద్దపవనిరోడ్డు పి.జి కళాశాల ఎదురుగా, వైకుంఠపురం రైల్వేబ్రిడ్జికింద గంజాయి అమ్మకందారులను నిఘావేసి వలపన్ని పట్టుకున్నారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా దొరకొండ ప్రాంతంనుండి గంజాయి కొనుగోలు చేసినట్లు ముద్దాయిలు తెలిపారన్నారు. ఈ దాడుల్లో పట్టుబడ్డ 7 మంది గత కొంతకాలంగా గంజాయిని అక్రమంగా కొనుగోలుచేయడం, అమ్మడం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అక్రమలాభాలు ఆర్జిస్తున్నారన్నారు. ప్రజలు, యువత ఆరోగ్యానికి హానికల్గించే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. గంజాయిని పూర్తిస్థాయిలో అరికడతామని డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. గంజాయిని అక్రమంగా అమ్ముతూ యువతను బానిసలుగా చేస్తున్న 8 మందిని గుర్తించగా, వారిలో 7 మందిని అరెస్ట్‌చేయడం జరిగిందని కావలి డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. కావలి పి.జి కళాశాల ఎదురుగా పెద్దపవని రోడ్డులో నివసిస్తున్న షేక్.మస్తానమ్మ, అదే ప్రాంతంలో నివసిస్తున్న షేక్.గౌస్‌బాషా, వైకుంఠపురంలో నివసిస్తున్న షేక్.మీరాబీ, లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి గ్రామానికి చెందిన దగ్గు చిన్నఅబ్బయ్య, ప్రకాశంజిల్లా నేకునాంపురం గ్రామానికి చెందిన కారంశెట్టి సుధాకర్, పొన్నలూరు మండలం మాలేపాడు గ్రామానికి చెందిన షేక్.గౌస్‌బాషా, అదే గ్రామానికి చెందిన షేక్.రసూల్‌బీలను అరెస్ట్‌చేయడం జరిగిందన్నారు. తూర్పు గోదావరిజిల్లా కొటానందూరు మండలం, దొరకొండ గ్రామానికి చెందిన గంజాయి సరఫరా చేసిన వ్యక్తిని గుర్తించడం జరిగిందన్నారు. వీరితోపాటు రెండుకిలోల ఐదువందల ముప్పైగ్రాముల గంజాయిని స్వాధీనపర్చుకున్నామన్నారు.

# శబ్ద బ్రహ్మ చిన్నయ సూరి గ్రంథావిష్కరణ

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాషా వికాసానికి జీవితకాలమంతా పరిశ్రమించి మహనీయుడు చిన్నయ సూరి అని అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు.

పరవస్తు చిన్నయ సూరి 218వ జయంతిని పరవస్తు సాహితీ పీఠం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా అధ్యక్షులు టి శోభనాద్రి సభాధ్యక్షతన ఆచార్య వెలమల సిమ్మన్న డాక్టర్ గుమ్మా సాంబశివరావు రచించిన శబ్ద బ్రహ్మ చిన్నయ సూరి అనే గ్రంధాన్ని ఆవిష్కరించారు.విజయవాడ ఠాగూర్ లైబ్రరీలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలి బుద్ధప్రసాద్ హాజరయ్యారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానంద పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాషకు విశేషమైన కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చిన బాల వ్యాకరణం నీతి చంద్రికలాంటి రచనలు చేసి భాషాభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు, పి.తేజస్వీని, ప్రముఖ కవులచే కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి ఎస్పీ శేషగిరిరావు స్వాగతం పలికి సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, జి వి పూర్ణచంద్, విద్యావేత్త రాకేష్ విద్య సంస్థల డైరెక్టర్ ఎన్విరావ్, సాహితీ పీఠం కార్యవర్గం తత్తరులు పాల్గొన్నారు.

వార్త

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.

-వి.జాన్సన్

# ప్రశ్నపత్రాల వ్యాపారం?

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలు ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో టెన్షన్ ప్రారంభమైంది. పరీక్షా విధానంలో మార్పులు, తప్పులు లేని ప్రశ్నపత్రాలు, ఇవ్వడంలో విఫలం,లీకులు సర్వసాధారణంగా జరుగుతుండడంతో న్యాయస్థానాలను ఆశ్రయించడం జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే.ఈపరీక్ష, ఆ పరీక్ష అనికాదు చివరకు ఉద్యోగాల కోసంజరుపుతున్న పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనే విమర్శలను తోసిపుచ్చలేం.ఈసారి కూడా పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందడం సహజం. తెలుగు రాష్ట్రాల్లో ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్ ముడిపడి ఉంది. ప్రధానంగా పదోతరగతి, ఇంటర్మీడియేట్ కొన్ని యూనివర్సిటీలు నిర్వహిస్తున్న డిగ్రీ కోర్సుల కామన్ ఎంట్రన్స్ పరీక్షలకు సంబంధించిన విషయంలో కూడా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలుతీసుకొని పకడ్బందీగా నిర్వహించలేకపోతున్నది.ఎలాంటి తప్పులు జరగకుండా ప్రశ్నపత్రాలు రూపొందించి పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని ప్రతి యేడాది లాగానే ఈసారి కూడా పాతపాటే పాడుతున్నారు. అధికారంలో ఈపార్టీ ఆపార్టీ అనికాదు ఎవరున్నా లీకులు,తప్పులు, నిర్వహణలోపాలు దర్శనమిస్తూనే ఉన్నాయి. దీంతో ఎంతోమంది విద్యార్థులభవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోతున్నది. ప్రశ్నపత్రాలు లీకు అయిన విషయం కొన్నిసందర్భాల్లోనే బయటపడుతుంది. ఇలా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో పరీక్షలు వాయిదా వేస్తున్నది. ఇందుకు గతంలో జరిగిన ఎన్నో కీలక పరీక్షలను ఉదహరించవచ్చు. అటు మెడిసిన్, ఇటు ఇంజినీరింగ్ ప్రవేశపరీక్షల్లో జరుగుతున్న అవకతవకలు అన్నీఇన్నీకావు.చివరకు కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షలకు కూడా ఈ జిడ్డు అంటుకున్నది. బయటకు వచ్చినప్పుడు రద్దుచేసి తిరిగి పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ లీకు గుట్టుచప్పుడుకాకుండా ఉంటే పరీక్షలు రద్దుచేసే ప్రసక్తేరాదు. రద్దయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు తయారై రాయాల్సిన సమయానికి వాయిదా పడినా, రాసిన పరీక్షలను మళ్లీరాయమన్నా ఆ విద్యార్థులుఎంతటి నిరాశానిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడం లేదు.ఇక ఈ ప్రశ్నపత్రాలు లీకై బయటపడకుండా ఉంటే ఈ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులు కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా పైకి వెళ్లిపోతుంటే సంవత్సరం పొడువునా శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా క్షుణ్ణంగా ఆలోచించాలి. అసలు ఇవి ఏ దశలో లీక్ అవుతున్నాయి? దీనికి బాధ్యులెవరు? ప్రశ్నపత్రాలు తయారు చేసేవారా?లేక వాటిని సరిచూసి సక్రమంగా ఉన్నాయా, లేదా అని నిర్ధారించేవారా?పరీక్షా కేంద్రాలకు చేర్చేవారా? చేరిన తర్వాత అది నిర్వహిస్తున్న అధికారులా? తదితర అంశాలు పరిశీలించాల్సి ఉంది. గతంలో ఒకసారి మెడికల్ ప్రశ్నపత్రాలను రూపొందించిన ప్రొఫెసరే లీక్‌కు బాధ్యుడు కాగా మరొకసారి ఎంసెట్ ప్రశ్నపత్రాలు ముద్రించిన ప్రింటింగ్ యజమాని బాధ్యుడైనట్లు దర్యాప్తులో తేలింది.ఆ ప్రింటింగ్ యజమానితనకు ప్రశ్నపత్రాల ముద్రణకు కాంట్రాక్టు విషయంలో సహాయపడినకొందరు అధికారులకు ఏమేరకు ప్రతిఫలంగా డబ్బు అందించారో కూడా అప్పట్లో అధికారులు కూపీ లాగగలిగారు. కానీ అవన్నీరికార్డులకే పరిమితమయ్యాయి. వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హాయిగా ఉండగలుగుతున్నారు. రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో ఈ పరీక్ష పత్రాల వ్యాపారాన్ని చూస్తే అర్థమవుతుంది. అంతెందుకు రెండేళ్ల క్రితం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో జరిగిన ప్రశ్నపత్రాల వ్యాపారంపై దర్యాప్తుఇంకా ఒక కొలిక్కివచ్చినట్టు కన్పించడం లేదు. ఇప్పటికే వంద మందికిపైగా నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. ఏదిఏమైనా చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ ఆలోచిస్తే హృదయం ద్రవించక మానదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనలతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానండబ్బుతో కొనుక్కునేస్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం. ఇందులో ప్రైవేట్ విద్యాసంస్థలను, కోచింగ్ సెంటర్లను నిందించేకంటే విద్యను వ్యాపార వస్తువుగా మార్చి స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం కల్పించిన పాలకులనే నిందించాలి.రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ఆది నుంచి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.సిలబస్‌లో లేని ప్రశ్నలు ప్రశ్నపత్రాల్లో పొందుపరిచి విద్యార్థుల విలువైన సమయానికి గండికొట్టకూడదు. ఇలాంటివి తరచుగా జరుగుతున్నాయి. కేవలం కొందరు అధికారులవల్ల ప్రభుత్వం అప్రతిష్టపాలవుతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి.ఈసారి జరగబోయే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు బయటపడి విద్యార్థుల నుంచి నిరసన జ్వాలలు ఎదురైనప్పుడు సంబంధిత విద్యాశాఖమంత్రులు రాజీనామాలు చేసిన సదర్భాలున్నాయి. కానీ ఈ పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర వహించే అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. అక్రమాలకు బాధ్యులైనవారిని ఉద్యోగాల నుంచి తొలగించడమేకాక క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేసివారిఫొటోలతోసహా విస్తృతంగా ప్రచారంద్వారా ప్రజలకుతెలియపరచాలి. ప్రభుత్వం అంత కఠినంగా వ్యవహరించకపోతే ఈ వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టడం సాధ్యంకాదు.

ఆత్మ విశ్వాసంతో కృషి చేసే వ్యక్తి అందుకోలేని విజయాలు ఉండవు.



వినోబా భావే

నిజాలను మనం నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి.



విలియం రోజర్

## ప్రజావాక్కు



### నైతిక విద్య అవసరం

దేశంలో జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయన్న పలు నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అనేక మంది యువత పలు నేరాల్లో నిందితులుగామారటం ఆందోళనకలిగిస్తోంది.రోడ్డు ప్రమాదాల్లో, అమ్మాయిలపై అఘాయిత్యాలు చేయడంలో, సైబర్‌నేరాలు చేయడంలో వీరుముందుంటున్నారు.భారతదేశంలోని కొందరు మైనర్లు యువకులు హత్యలు, సామూహిక అత్యాచారం,దోపిడీలు, స్నాచింగ్‌లు మొదలైన క్రూరమైన నేరాలకు పాల్పడుతున్నారని ప్రస్తుత రికార్డులు రుజువు చేస్తున్నాయి.చిన్నారులు చేస్తున్న ఇలాంటి నేరపూరిత చర్యలు యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. పలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తల్లిదండ్రులు, పెరుగుతున్న విద్యా వ్యయం కారణంగా తమ పిల్లల అదనపు ఖర్చులను భరించలేకపోతున్నారు. ఇది చిన్నపిల్లలు తప్పుడు మార్గాన్ని ఎంచుకోవడానికి కొన్నిసార్లు నేరపూరిత కార్యకలాపాలకు దారి తీస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### కో ఎడ్యుకేషన్ సరైనది కాదు!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా శ్రీ నారా లోకేష్ ఉపాధ్యాయ సంఘ నేతలతో, శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుతోచర్చించి వారిఅభిప్రాయాలకుఅత్యంత విలువ ఇవ్వడంచాలాసంతోషదాయకం.అయితే క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులసమస్యలను వారుప్రస్తావించడంలేదని అనిపిస్తూ ఉన్నది. హైస్కూల్ ప్లస్‌కు బదులుగా జూనియర్ కాలేజీలను కో ఎడ్యుకేషన్‌గా ప్రవేశపెట్టాలనేది నిర్ణయం సరైనది కాదు. ఇది చాలా వ్యయప్రయాసలతో కూడుకున్నది. కచ్చితంగా సత్ఫలితాలు ఇవ్వదు.ఇంటర్మీడియట్ కో ఎడ్యుకేషన్ పనికిరాదు. గ్రామాలలో అసలు పనికిరాదు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### యుద్ధాలు ఆగేదెన్నడు?

ప్రతి సమస్యకి ఒక పరిష్కారం ఉన్నట్టే యుద్ధం వెంబడి శాంతి ఉండాలి. అయితే ప్రపంచ రాజకీయాలు ఆధిపత్య భావజాలాలుగా మారుతున్నవేళ ఆవేదన,కోపం కలగడం సహజమే. సముద్రాల మీద ఆధిపత్యంతో రాజకీయాలు నడవడంఅందులో అల్పాదాయ దేశాలుపావులుగా మారడమే అతిపెద్ద విషాదం. శాంతికి కోసమై కట్టుబడాలి.

-భారత అవినాష్, జనగామ

### పుస్తకాలు తెరవాలి

చెరవాణుల ప్రవాహంలో పుస్తకాలు కొట్టుకుపోయాయి. జ్ఞానం తగ్గి అజ్ఞానం నేడు సమాజంలో పెరిగిపోతుంది. విలువలు ఆత్మీయుల అనుబంధాల ప్రేమల గురించి నాడు ఎన్నో నవలలు వచ్చాయి. అవి చదివి ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారు. పుస్తకాలు జ్ఞాన బాండాగారాలు. నాటి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంగారు తన జీవితంలో పుస్తకాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడం మనకు తెలిసిందే. కాలాన్ని హరించే అనేక మార్గాల్లో చెరవానులుఒకటి.వీటివల్ల కంటి చూపు మందగిస్తుంది. బుద్ధిమాంద్యం కలుగుతుంది. కానీ పుస్తకాల వల్ల ఎటువంటి దుష్ప్రయోజనాలు ఉండవు. పుస్తక పఠనం వల్ల విజ్ఞాన సముపార్జనతోపాటు జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది.ప్రభుత్వం ప్రతీ ఊరిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి. ప్రజలు చెరవాణులు మూసి పుస్తకాలు తెరవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### లిఫ్ట్ ఎస్కులేటర్ ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ మెట్రో రైలు నగర ప్రజలకు ఒక వర ప్రదాయిని. బ్లూ లైన్ పరేడ్ గ్రౌండ్ స్టేషన్లో లిఫ్టులు ఎస్కలేటర్లు ఏర్పాటు చేయకపోవడం వలన వయోధికులు పిల్లలు స్త్రీలు చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రక్కనే అనుబంధంగా ఉన్న గ్రీన్ లైన్ జేబీఎస్ పరేడ్ గ్రౌండ్ స్టేషన్లో విస్తృతంగా ఉన్న లిఫ్టులు ఎస్కలేటర్లు ఉపయోగించుకొని ఈ స్టేషన్లో రైలు సౌకర్యం పొందవలసి ఉంటున్నది ప్రస్తుతం పరేడ్ గ్రౌండ్ స్టేషన్లో కేవలం రెండు ప్రదేశాలలో గల మెట్ల మార్గాల ద్వారా రాకపోకలు జరుగుతున్నవి పరేడ్ గ్రౌండ్ పార్కింగ్ స్థలంలో వాహనాలు నిలుపుకొని రోడ్డు దాటి జేబీఎస్ పరేడ్ గ్రౌండ్ స్టేషన్ ద్వారా తిరిగి పరేడ్‌గ్రౌండ్ స్టేషన్లోనికి రావాల్సి ఉండటం వలన అధిక శ్రమ సమయం వృథా అవుతున్నది.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### ఒకే రకం సిలబస్ ఉండాలి

రాష్ట్రంలో రాష్ట్ర సిలబస్‌తో కొన్నిరకాల పాఠ్యపుస్తకాలు. కేంద్ర సిలబస్‌తో కొన్నిరకాల పాఠ్యపుస్తకాలు,రాష్ట్ర జాతీయ అంతర్జాతీయస్థాయిలో వివిధరకాల టెక్స్ట్ బుక్స్ ఉండడం వల్ల ప్రభుత్వ బడుల్లోకొంతప్రవేశాలు తగ్గుతున్నాయి.వివిధ రకాలపోటీ పరీక్షలకు చిన్నతనం నుంచే వివిధరకాల సిలబస్ పేరుతో రకరకాల స్కూల్స్‌లో జాయిన్ చేస్తున్నారు. అన్నిరకాల సిలబస్‌లను ఒకే గొడుగుకిందకు తీసుకువచ్చి పాఠ్య పుస్తకాలను సరళీకరించాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రకృతి కాదు.. మానవ ద్రోహమే!

*భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతుంది. ముంబాయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలోనూ వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌ల బారి నుంచి తీరప్రాంత ప్రజలు తప్పించుకోలేకపోతున్నారు. గత రెండు నెలలుగా బంగాళా ఖాతంలో అల్పపీడనమో, వాయుగుండమో, తుఫాన్‌లతో కురుస్తున్న వర్షాలతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తదితర రాష్ట్రాల ప్రజలు వణికిపోతున్నారు. తుఫాన్ల కారణంగా వ్యవసాయం రంగానికి అపార నష్టం కలుగుతున్నది.*

దామెర్ల సాయిబాబ

తమలపాకుతో నువ్వొట్లంటే తలుపు చెక్కతో నేనట్లంటా అన్నట్టుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి.ఇందుకు తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడిమనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే హెచ్చరిస్తున్నా, ఆందోళనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు.పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పర్యావరణ పరిరక్షణ ప్రశ్నార్థకంగామారుతున్నది. ముఖ్యంగా అడవులు తరిగి పోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. వాస్తవంగా భూమ్మీద ముప్పైశాతానికిపైగా అడవులు విస్తరించి ఉన్నాయి. ప్రపంచ జనాభాలో మూడోవంతు ప్రజలు వంట చెరుకు కోసం ఇప్పటికీ అడవుల మీదనే ఆధారపడుతున్నారు. అంతేకాదు అటవీ రంగంపై ప్రత్యక్షంగానో, పరోక్షం గానో ఉపాధి పొందుతున్నవారు భారీ ఎత్తునే ఉన్నారు. కోట్లాది వన్యప్రాణులకు అడవులు ఆవాసం కల్పిస్తున్నాయి. మానవాళికేకాదు సమస్త జీవకోటికి వివిధ రకాలుగా ఉప యుక్తమవుతున్న అటవీ సంపద అంతకంతకు తరిగిపోతున్నది. నాలుగేళ్ల నాటి ప్రపంచ అడవుల స్థితిగతుల నివేదిక ప్రకారం 1990-2020 మధ్య కాలంలో నూట నాలుగు కోట్ల ఎకరాలకుపైగా అడవులు కనుమరుగైనట్లు వెల్లడయింది. ఇక భారతదేశానికి సంబంధించి 2021 నివేదిక ప్రకారం దేశంలో దట్టమైన అరణ్యాలు కొంతమేరకు పెరిగినప్పటికీ మధ్యస్థసాంద్రమైన అడవులు క్షీణిస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెట్టి కొండలు తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాలు పంట పొలాలు జనావాసాలుగా మార్చడం ఇలా ఒక్కటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతున్నారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా నూట నలభైఐదు కోట్లకు చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద అత్యంత వేగంగా హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో రోజుకు దాదాపు మూడు వందల ముప్పై ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్య సమితి నివేదికలో స్పష్టం చేసింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టులకోసం యథేచ్ఛగా అడవులు నరికివేస్తున్నారు. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అయినా ఆ రహదారులే అడవులను అక్రమంగా నరికివేసి రవాణా చేసేందుకు స్మగ్లర్లకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోతున్నాం. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతాకాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్నివందల సంవత్సరాలు పడుతుంది. పర్యావరణానికి ప్రమాదకరంగా కొన్ని ప్లాస్టిక్ వస్తువులు నిషేధించినా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యం నియంత్రణ మాటలకే పరిమితమవుతుంది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకురెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు, వదులుతున్న పొగ అన్నీకలిపి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూ ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదేపరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదాలున్నాయని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో ఎన్నో రకాలుగా మనిషి ఆటలా డుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం,కురిస్తే ఒకేసారి ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్లతోపాటు భూకం పాలు లాంటి ఉపద్రవాలు తరచుగా మానవాళిపైదాడి చేస్తున్నాయి. యేటా దాదాపు ప్రపంచవ్యాప్తంగా మూడు వందల ఎనభైకిపైగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుకుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో అనారోగ్యం పాలవుతున్నారు. ఆస్తుల నష్టాల గురించి చెప్పాల్సిన పనిలేదు.అయితే పాలకులు తీసుకుంటే ముందు జాగ్రత్త చర్యల వల్ల ప్రాణ, ఆస్తుల నష్టం కొంత మేరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ఆధునికంగా ఎంత పురోభివృద్ధివైపు పయనించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి మానవుడు బయటపడలేకపోతున్నాడు. మొన్నామధ్య చైనాలో ప్రకృతిసృష్టించిన విలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా చెప్పవచ్చు. సాంకేతికంగా, ఆర్థికంగా, ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులుకూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. వెయ్యిసంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ వానన్ ప్రావెన్సీలో ఒకేరోజు ఏకంగా 457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చి ముంచెత్తింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయేకాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేకనగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతోంది. ముంబాయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలోనూ వరదముంపు తప్పడంలేదు. రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌ల బారినుంచి తీరప్రాంత ప్రజలు తప్పించుకోలేకపోతున్నారు. గత రెండు నెలలుగా బంగాళా ఖాతలంలో అల్పపీడనమో, వాయుగుండమో, తుఫాన్‌లతో కురుస్తున్న వర్షాలతో ఆంధ్రప్రదేశ్,తమిళనాడు తదితర రాష్ట్రాల ప్రజలు వణికిపోతున్నారు. తుఫాన్ల కారణంగా వ్యవసాయ రంగానికి అపారనష్టం కలుగుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా 1977లో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాల దిబ్బగామార్చేసింది.ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. హుదూద్ తుఫాన్ విశాఖపట్టణాన్ని కుదిపి వేసింది. 1993లో మహారాష్ట్ర లాతూర్‌లో సంభవించిన భూ కంపం ఎన్నోకుటుంబాలను చిదిమేసింది.2004లోసునామీ, ఇటీవల తరచుగా వస్తున్న భూకంపాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉత్తరాఖండ్ పరిస్థితి అయితే అంచనాలకు అందదు. ఎప్పుడు ఏరూపంలో వరదలు, భూకంపాలు ముంచుకు వస్తాయో చెప్పలేని పరిస్థితి.ఇందుకు పాలకుల చర్యలే కొంతమేరకు కారణమనే విమర్శలను కొట్టివేయలేం. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించి పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారీ మూల్యం చెల్లించక తప్పదు. •

## ఒక్క మాట

# సాధన అంతరంగ శాంతి ప్రదాత!



పరిమి శ్యామలా దేవి

ధ్యాన శబ్దానికి శబ్ద రత్నాకరంలో చాంచల్యము లేకుండా భగవంతుణ్ణి మనసులో తలవడము అని అర్థం. ధ్యానం వాళ్ల భావోద్వేగాలు నియంత్రణలో ఉంచుతాయి. ఒత్తిడిని తట్టుకునే శక్తినిచ్చే ధ్యానం ఓ మానసిక వ్యాయామం అని అంటారువైద్య నిపుణులు. శ్రీ కృష్ణ గీతలో ఆజ్ఞా చక్రంపై ధ్యానమంటే, అనేక ధ్యాన పుంగవులు హృదయ చక్రంపై నిలుపుతూ సాధన చేయమంటారు. ఏ విద్య అయినా ఒక సద్గురు సమ్ముఖంలో రాణిస్తుంది అంటారు !మానవజన్మ ఉత్కృష్టము! భగవత్ప్రసాదము! మనిషి మనస్సు, ఆత్మవరం! మేధోశక్తి మనిషిని పశువునుండి వేరు చేస్తుంది! "యాదృశీ భావనా యాధ్యాన శబ్దానికి శబ్ద రత్నాకరంలో చాంచల్యము లేకుండా భగవంతుణ్ణి మనసులోతలవడము అని అర్థం.ఈ ధ్యానాత్మక మనసును మనం ఎలా సృష్టించుకోగలం? కేవలం కళ్లు మూసుకుని ఒక ఆచారంగా ధ్యానం చేయడం ద్వారా మాత్రం కాదు. ఆనందంతో ధ్యానం చేయడం ద్వారా! "నీలో నీకు విశ్వాసం కుదిరితే నీకు భగవంతునిలో విశ్వాసం కుదురుతుంది అన్నారు వివేకానంద. నేటి కలియుగ ప్రపంచంలో మానవతా విలువలు అధమాతి అధమంగా దిగజారిపోతున్న సమాజంలో వీణ తీగలను చక్కగా సవరించుకో, కానీ తెగేదాకా బిగించితివో పరికరం పాడవును, గుర్తుంచుకో! ఇప్పటి స్థితిని సవరించే ఆధ్యాత్మిక ధ్యానప్రక్రియ తీగలు సవరించిన వీణ కావాలంటే, ధ్యానమును మించిన, స్పృహపరిధిని పెంచే ధ్యానము అందరిలోనూ, ప్రధానంగా ప్రపంచ విద్యార్థి, యువత వనరుల్లో ఆధ్యాత్మికత లక్ష్యం కావాలి! అంటే, నిరంతరంగా హృదయంలో ఉన్న దివ్యజ్యోతిని కాపాడుకోవాలి. ధ్యానంతో భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక స్థాయిలో ఉపయోగాలున్నాయి. ధ్యానం ప్రధాన ఉద్దేశాన్ని పరిశీలిస్తే,




స్పృహ పరిధిని మరింత పెంచుకోవడమే "మీరుశాస్త్రీయంగా పరిశీలించినా,మీ హృదయమొక ప్రయోగశాల. అంతర్గతంగా అనుభవించే సంతోషం, సంతృప్తి, నిశ్శబ్దం, ప్రశాంతతలే పశుత్వ లక్షణాల నుండి, మానవతాలక్షణాలు, అటుపైన నీధ్యాన తీవ్రత నీలో దివ్యత్వాన్ని సంతరింప జేస్తుంది అంటారు. కామం, క్రోధం,ఈర్ష్యా,ఆవేశం,ద్వేషం, జుగుప్స, అహం,స్వార్థం,ప్రలోభం, ఈ ప్రతికూల భావోద్వేగాలుకావా మనిషి పతనానికి, ప్రపంచ వైరుధ్యాలకు పరికరాలు! అనుకూల భావాలు, సద్భావాలు,తోటివారిపై, పరిస్థితులపైసదవగాహన, సాధారణ, నిజాయితీని ప్రతిపాదించే జీవనసరళికి పరిణామ హేతువు ధ్యానమే అంటే అతిశయోక్తికాదు. 1957లోనే ప్రపంచశాంతికి దోహదకారి,సత్సంగం, ధ్యానంతో, ఏకమై ప్రజలు ప్రార్థించాలి. విశ్వప్రేమ హృదయాల్లో కలిగితే అంతకన్నా అంతర్యుద్ధాలకు, ద్వేషాల కుమిన్న మందు లేదు అనిలేఖ వ్రాసి, ఆమోదం పొందిన శాంతికపోతం సహజమార్గ స్థాపకుడు పూజ్య బాబూజీ, నేటి రాజయోగ ధ్యానప్రయోగకుడు, ధ్యాన భూషణుడు,ధ్యాన పద్మ భూషణ్ బిరు దాంకితుడు, నేడు ప్రపంచధ్యాన దినోత్సవానికి ఆవిష్కరణకర్తలు!మనస్సుపై విజయసాధనకు ఆధ్యాత్మిక భావనాని కంతా నిజమైన పునాదినమ్మకం. శాంతి ఆనందానికి పునాది, ధ్యానం శాంతి వర్థిల్లడానికి మనలో ఖాళీని సృజిస్తుంది.మనోనిగ్రహం, స్థితప్రజ్ఞ,కోరికల అదుపు, మాట పొదుపు,దానం, క్షమా,ఔదార్యం, సంకల్పబలం శ్రమ దీక్ష, ఇలా మానవత్వమున్న మనుష్యులుగా పరిణతిచెంది తమకూ, పుట్టుకనిచ్చిన వారికీ, సమాజానికీ,దేశానికీ ఉపయుక్తులు కాగలరు. శారదామాత, శ్రీరామకృష్ణ, వివేకానందా, కబీరు సంథ్, ఖలీల్‌జీబ్రాన్ ఇలాఎందరో మహానుభావులు ధ్యాననిరతులు. అందుకే ఈప్రపంచధ్యాన దినోత్సవ సందర్భాన అర్థమైన, అందుబాటులోకి వచ్చిన సాధన ధ్యానం. అది ఎంత చిన్నదయినా,చిటికెడు అనుకోండి, చేస్తూపొండి! ధ్యానం ఏకా గ్రతను,యోగమును, సమతౌల్యతను, సచీలాన్ని, ఆత్మ విశ్వాసం, బుద్ధికుశలాన్ని, వినమ్రతను, తపన, కృతజ్ఞత ఆనందోత్సాహాలను,జ్ఞాపకశక్తిని, ఎదుటివారికి సాయం అనే వైఖరిని పెంచిపోషిస్తుంది.ఈటానిక్‌నుసేవిస్తూ, మనస్సు నిర్మలదాయకంచేసే పరిణతి మంచి కోసమేగా! •

# గణితానికి గౌరవం.. విజ్ఞానానికి మార్గదర్శనం



మహేశ్వరం భాగ్యలక్ష్మి

ఈ విశాల విశ్వం అంతట అన్ని గణితీయంగానే సంభవిస్తాయి అని లైబినిడ్జ్ అనే గణిత శాస్త్రజ్ఞుడు అంటాడు. మానవుడు పసిబిడ్డగా ఈ భూమిపైకి వచ్చిన నాటి నుండి మరణం వరకు ప్రతిక్షణంలో, ప్రతి సందర్భంలో, గణితాన్ని ఉపయోగిస్తాడు. అందువలన గణితం మానవ జీవితంతో అవినాభావ సంబంధం కలిగి ఉంది. ఆటాడుకునే పిల్లవాని నుండి అంతరిక్ష యాత్రికుని వరకుగణితాన్ని ఉపయోగించకుండా ఉండలేరు. అసలు గణితం ఉపయోగించకుండా ఒక్క క్షణం కూడా ముందుకు సాగలేమంటే అతిశయోక్తి కాదేమో. గణితం అంతగా మానవ జీవితంతో పెనవేసుకుంది. అలాగే మానవ నాగరికతతో పాటు గణితం కూడా అభివృద్ధి చెందుతూ ఉంది. అందువలనే మానవ మనుగడకు గణితం అద్దం లాంటిది అని పేర్కొనడం జరిగింది. ఇంతటి ప్రాముఖ్యత కలిగినందు వలన గణితం ఆవశ్యకతను నేటి తరం నుండి ముందు తరాల వారికి వ్యాప్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రహించాలి. ఆ కారణంగానే భారత ప్రభుత్వం డిసెంబర్ 22నుజాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. గణితశాస్త్రం అనగానే భారతదేశంలో గుర్తుకు వచ్చే పేరు శ్రీనివాస రామానుజన్. అతని జన్మదినమైన డిసెంబర్ 22 ను, అతను గణితానికి చేసిన సేవలకు గుర్తుగా మనం జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం. గణిత దినోత్సవం నేటితరం విద్యార్థులలో గణితశాస్త్రం పట్ల ఆసక్తిని, శ్రద్ధను పెంపొందించాలి. గణితానికి ఉన్న ప్రాముఖ్యతను వివరించాలి. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా ప్రేరణ కల్పించాలి. గణిత శాస్త్రం ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు నిర్వహించాలి. అలాగే రామాను జన్ జీవిత చరిత్ర, ఆయన చేసిన అపూర్వ గణిత కృషిని గుర్తుచేసుకోవడం ఈ గణితశాస్త్ర దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం.శ్రీనివాస రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడులో జన్మించారు. ఇతనికి చిన్నప్పటి నుండి గణితంలో ప్రత్యేకమైన ఆసక్తి ఉంది. తన 11వ యేటా రామానుజన్ గణిత శాస్త్రంపట్ల అద్భుత మైన దృష్టిని కనబరిచారు. సంఖ్యలపై రామానుజన్ గారికి సంపూర్ణ అవగాహన ఉంది. ఇతను ప్రధాన సంఖ్యలు, వింత చదరాలు, భిన్నాలు, వర్గమూలాలగూడు, పార్టిషన్ ఆఫ్‌నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రాల్స్‌పై పరిశోధన చేశాడు. ఆయన పేరుపై గల రామా నుజన్ సంఖ్య 1729 ఇందుకు ఒక ఉదాహరణ. ఫెలో ఆఫ్‌ది రాయల్స్ సొసైటీ, ఫెలో ఆఫ్ ట్రినిటీ కాలేజీ గౌరవం పొందిన మొదటి భారతీయుడు రామానుజన్ గారు.గణితంపై ఇతనికి ఉన్న పరిశోధనాశక్తి మాత్రం అమోఘం. అలాగే ఇండియన్ మేథమెటి కల్ సొసైటీ అనే పత్రికలో ఇతని



రేపు శ్రీనివాస రామానుజన్ జయంతి

వ్యాసాలు అనేకం ప్రచురితమయ్యాయి. ఇక రామానుజన్ గారి చివరి దశలో మాక్ తీట ఫంక్షన్స్‌పై చేసిన పరిశోధన ప్రసిద్ధమైంది.శ్రీనివాస రామానుజన్ చివరగా 1920 ఏప్రిల్ 26న మరణించాడు. అతని జీవితకాలం 32 సంవత్సరాల 4 నెలల 4 రోజులు మాత్రమే. రామానుజన్ గారు గణిత శాస్త్రజ్ఞుడు అనేది ప్రధానం కాదు,ఆయన మానవ మేధస్సు ఎంత చేయగలదో నిరూ పించాడు. ఓ మహానది లాంటిది రామానుజన్ జీవితం. నది ఎలాగైతే ప్రవహించినంత మేర పరిసరాలని సస్యశ్యా మలం చేస్తుందో అలాగే రామానుజన్ వేసిన ప్రతి అడుగు గణిత శాస్త్రాన్ని ప్రకాశవంతం చేసింది. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో ఒక గొప్ప మేధావి. ఆయన జీవితం నేటి విద్యార్థులకు అనేక స్ఫూర్తిదాయకమైన పాఠాలను అందిస్తుంది. శ్రీనివాస రామానుజన్ లాగా ప్రస్తుత విద్యార్థి లోకం గణితంపై గాఢమైన ఆసక్తి, అభిరుచిని చిన్ననాటి నుండి పెంపొందించుకోవాలి. స్వీయ అధ్యయనాన్ని అలవ రుచుకోవాలి. ఆత్మవిశ్వాసంతో ఎదురైన కష్టాలను అధిగ మించడంలో నిబద్ధతను ప్రదర్శించాలి. శ్రీనివాస రామాను జన్ సాధారణమైన గణితానికి భిన్నమైన పద్ధతులు ఆవిష్కరించాడు. అలాగే నేటి విద్యార్థులు కూడా సృజనాత్మకత,నూతన ఆలోచనపట్ల ఎలా ఓపికతో ఉండటం, తమమీద తమకు నమ్మకం కల్గిఉండటం అనేది అలవరుచుకో వాలి. శ్రీనివాస రామానుజన్ హార్డీ వంటి గొప్ప గణిత శాస్త్రజ్ఞుని సలహా, సహకారం పొందడంద్వారా గణితంలో గొప్ప స్థాయికి ఎదిగారు. అలాగే నేటి విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని వినియోగించుకుని జీవితంలో గొప్పగా ఎదగాలి.కృత్రిమ మేధస్సు (ఎఐ)యంత్ర అధ్యయనం ఈ శతాబ్దంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలు, వీటి మూలసూత్రాలు గణిత శాస్త్రంలో దాగి ఉన్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు గణిత శాస్త్రానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. భవిష్యత్తులో మేధస్సు (ఎఐ), యంత్ర అధ్యయన (ఎమ్ఎల్) యుగంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉండాలంటే గణిత విషయాలు అయిన ప్రాబబిలిటీ స్టాటిస్టిక్స్‌లో పటిమ, రేఖాగణితం, డిఫరెన్షియల్ ఈక్వేషన్స్‌పై అవగాహన, డేటా మోడలింగ్, విశ్లేషణ సామర్థ్యం అవసరం. కృతిమ మేధస్సు, యంత్ర అధ్యయనం విద్యార్థుల భవిష్యత్తును అద్వితీయంగా చేస్తుంది అనటంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి భవిష్యత్తును అందిపుచ్చుకోవటంలో విద్యార్థులు ముందుండాలి అంటే గణితం పై మక్కువను చిన్న నాటి నుండి పెంపొందించుకోవాలి. గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన స్ఫూర్తితో ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంపట్లభయాన్ని వీడి ఆసక్తిని పెంపొందించుకుని భవిష్యత్తులో వచ్చే సవాళ్లను అధిగమించి జీవితాన్నిసుస్థిరం చేసుకోవాలి. •

# దేశంలో పెరుగుతున్న మందిర్ మసీదు వివాదాలు

## ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఆందోళన



**పూణె, డిసెంబరు 20:** దేశంలో పెరుగుతున్న మందిర్ మసీదు వివాదాలపై రాష్ట్రీయస్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేసారు. ఆయోధ్య రామ్‌మందిరం నిర్మాణం తర్వాత కొందరు ప్రత్యేక వ్యక్తులు తాము హిందువులకు నాయకులుగా చెలామణి అవుతున్నట్లు భావిస్తున్నారని చురకలు వేసారు. ఇండియా విశ్వగురు అన్న థీమ్‌తో జరిగిన సదస్సులో కీలక ప్రసంగం చేస్తూ సమ్మిళిత సమాజంగా దేశం కొనసాగాలని, ప్రపంచం ఒక సమ్మిళిత సమాజంగాను, సామరస్య వాతావరణంలోను కొనసాగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ తన ప్రసంగంలో క్రిస్‌మస్‌ను కూడా ప్రస్తావించారు. రామకృష్ణ మిషన్‌లో కూడా క్రిస్మస్‌ను వేడుకగా జరుపుతారని, హిందువులం కావడం వల్లనే సర్వమత సమానత్వంతో మనం ఈ పండుగలు జరుపుతామని భగవత్ పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా సామరస్య వాతావరణంలో మనం జీవిస్తున్నామని, ప్రపంచానికి ఇదే సందేశం మనం పంపించగలిగితే భారత్ ఒక మోడల్‌గా మారుతుందన్నారు. రామమందిరం నిర్మాణం తర్వాత కొందరు వ్యక్తులు తాము హిందువులకు నాయకులుగా మారగలమని భావిస్తున్నారని, ఇలాంటి మరికొన్ని వివాదాలనే ఇపుడు తెరపైకి తెస్తున్నారన్నారు. హిందువులకు ఉన్న ప్రగాఢ విశ్వాసం కోసం రామమందిరాలు నిర్మించామని మోహన భగవత్ పునరుద్ఘాటించారు. ప్రతిరోజూ ఒక కొత్త వివాదం తెరపైకి వస్తోందని, ఇలాంటివాటిని మనం ఎలా అనుమతించగలమని, ఇకపై ఎంత మాత్రం కొనసాగకూడదని, భారతప్రజానీకం సర్వమత సమానత్వంతో జీవిస్తామన్న భావన పెంపొందాలన్నారు. ఇటీవలికాలంలో అనేక చోట్లనుంచి మసీదులు సర్వేచాలయని, మసీదుల కింద దేవాలయాలున్నాయన్న వాదనలతో కోర్టులకు న్యాయం కోసం దాఖలవుతున్న పిటిషన్లను కూడా ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ ప్రస్తావించారు. బయటినుంచి వచ్చిన కొన్ని గ్రూపులు వారి పాతకాలం బూజుపట్టిన విధానాలు కొనసాగించాలని కోరుకుంటున్నాయని ఇది ఎంతమాత్రం కొనసాగకూడదని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం ప్రకారం దేశం నడుస్తుందని ఈక్రమంలో ప్రజలు తమ ప్రతినిధులను ఎంపికచేసుకుంటార న్నారు. ఆధిపత్యం నియంతృత్వధోరణుల కాలం చెల్లిందని, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ ఇలాంటి విధానాలతోనే వెళ్లిపోయారన్నారు. గోవధ నిషేధాన్ని ఆనాటి బహదూర్‌షా జఫర్ అమలు చేసినా ఔరంగజేబు కొనసాగించార న్నారు. మైనార్టీలు, మెజార్టీలు సమస్య కాదని అందరూ ఒకటేనని అన్నారు. ఈదేశంలో ఎవరికి నచ్చినవారు వారి దేవుళ్లను కొలుస్తారని, ఆరాధించుకోవచ్చని అన్నారు. చట్టాలను గౌరవిస్తూ మత సామరస్యాన్ని కొనసాగించాలని సూచించారు.



## ప్రధాని మోడీతో మంచి స్నేహానుబంధం

### రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, డిసెంబరు 20:** భారత ప్రధాని నరేంద్ర మోడీతో తనకు మంచి అనుబంధం ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించారు. ప్రపంచ నేతల్లో తనకున్న స్నేహితుల్లో ఆయనొకరని తెలిపారు. వార్షిక విలేకరుల సమావేశంలో భాగంగా అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఈ సందర్భంగా ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. ప్రపంచనేతలోలన ఎవరితో నాలుగు మాటలు పంచుకుంటూ కప్ టీ షేర్ చేసుకోవాలనుకుంటున్నారని పుతిన్‌కు ప్రశ్న ఎదురైంది. దానికి బదులిస్తూ తన మిత్రుల పేర్లు తెలియజేశారు. 'జర్మనీ మాజీ ఛాన్సలర్ హెల్ముట్ కోల్ , ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు జాక్వెస్ చిరాక్, ఇటలీమాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీతో నాకు మంచి అనుబంధం ఉంది. అలాగే ఆసియాలో భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ నాకు మిత్రులు' అని వెల్లడించారు. బ్రిక్స్ గ్రూప్ గురించి పశ్చిమదేశాలు వ్యక్తం చేస్తోన్న ఆందోళనను ఉద్దేశించి ఓ సందర్భంలో భారత విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ చేసిన వ్యాఖ్యను పుతిన్ ప్రస్తావించారు. 'బ్రిక్స్ పశ్చిమదేశాలను వ్యతిరేకించే గ్రూప్ కాదు. అలా అని వాళ్ల గ్రూప్ కూడా కాదు. అది మంచి వ్యాఖ్య. అది ఏ దేశానికి వ్యతిరేకంగా పనిచేయడం లేదు. సభ్యదేశాల ప్రయోజనం కోసం మాత్రమే పనిచేస్తోంది'అనిపుతిన్ అన్నారు. ఆ గ్రూప్‌లో బ్రెజిల్, చైనా, దక్షిణాఫ్రికా, రష్యా, ఇండియా సభ్యదేశాలు. పుతిన్ సందర్భం వచ్చినప్పుడల్లా ప్రధాని మోడీతో ఉన్న స్నేహం, భారత్ అనుసరిస్తోన్న విధానాలను ప్రశంసిస్తుంటారు. ఈ యేడాది రెండుసార్లు మోడీ రష్యాకు వెళ్లారు. ఈ అక్టోబరులో బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న ఆయన దౌత్యం, చర్చలకు భారత్ మద్దతిస్తుందని, యుద్ధానికి కాదని పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే భారత్ పంపిన ఆహ్వానం మేరకు పుతిన్ కూడా త్వరలో మన దేశంలో పర్యటించనున్నారు. దీనికి సంబంధించి 2025 ప్రారంభంలో తేదీలు ఖరారు చేస్తామని క్రెమ్లిన్ వెల్లడించింది. ప్రతియేటా ఒకసారి సమావేశం కావాలని ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చారని, ఇందులో భాగంగా ఈసారి పుతిన్ భారత్‌కు రానున్నారని తెలిపింది.

# రష్యా దాడులతో ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరి

**కీవ్, డిసెంబరు 20:** రష్యా అధ్యక్షుడు పుతిన్ వార్షిక విలేకరుల సమావేశం ముగిసిన 24 గంటల్లోనే ఉక్రెయిన్‌పై భారీగా క్షిపణి, సైబర్ దాడులు జరిగాయి. ముఖ్యంగా కీవ్ ఆధీనంలోని ప్రభుత్వ రిజిస్ట్రీలనే హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారు. ఈ విషయాన్ని ఉక్రెయిన్ డిప్యూటీ ప్రధాని ఓల్గా స్టెఫనిష్నా వెల్లడించారు. ఈ దాడుల కారణంగా చాలా సేవలను నిలిపివేయాల్సి వచ్చిందన్నారు. ఈ రిజిస్ట్రీల్లో ప్రజల జనన మరణాలు, పెళ్లిళ్లు, ఆస్తులకు సంబంధించిన కీలక వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. 'ఇటీవల కాలంలో ఎన్నడూ చూడని స్థాయిలో బయటి నుంచి సైబర్ దాడి జరిగింది. దీంతో జస్టిస్ శాఖ ఆధీనంలోని ఏకీకృత రిజిస్ట్రీలను మూసివేసి.. సేవలను సస్పెండ్ చేశాం. వీటిని పునరుద్ధరించడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుంది. ఆయా కార్యాలయాల్లో మాత్రం ఈ సేవలు అందుతాయి. దేశాన్ని ఇబ్బంది పెట్టడానికే రష్యా ఇలా చేసింది' అని స్టెఫనిష్నా పేర్కొన్నారు.



**అమెరికా క్షిపణులు ప్రయోగించినందుకు ప్రతీకారం : రష్యా:** జెలెన్‌స్కీ సొంత ఊరు క్రివి రిహ్‌పై మాస్కో గురిపెట్టింది. ఇక్కడి రెండంతస్తుల భవనంపై క్షిపణి దాడి చేసింది. అదే సమయంలో రాజధాని కీవ్‌పై మరోదాడి జరిగింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ బుధవారం కీవ్ దళాలు చేసిన దాడికి ఇది ప్రతిస్పందన అని పేర్కొంది. అమెరికా తయారీ ఎటిఎసిఎం క్షిపణులు ఆరు, బ్రిటన్ తయారీ స్టార్మ్ షాడో మిస్సైల్స్ నాలుగు రోస్టోవ్ ప్రాంతంపై ప్రయోగించినట్లు వెల్లడించింది. దీనికి ప్రతిగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది.

**దౌత్య ఆస్తుల వాపసుకు డొనాల్డ్ ట్రంప్‌పై ఒత్తిడి:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టగానే తమ దౌత్య భవనాలను తిరిగి ఇచ్చేలా ఒత్తిడి తెచ్చేందుకు రష్యా సిద్ధమవుతోందని ఆ దేశ డిప్యూటీ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో పలు ఆస్తులను వాషింగ్టన్ స్వాధీనం చేసుకుంది.

ముఖ్యంగా 2016 ట్రంప్ ఎన్నిక వేళ రష్యా జోక్యం ఉందన్న ఆరోపణలపై పలు భవనాలను అమెరికా స్వాధీనం చేసు కుంది. న్యూయార్క్, మేరీల్యాండ్‌లోని దౌత్య వేత్తల విడిది ఇళ్లు వంటివి వీటిల్లో ఉన్నాయి. శాన్‌ఫ్రాన్సిస్కో, సియాటెల్ దౌత్య భవనాలు కూడా అమెరికా స్వాధీనం చేసుకుంది.

## సంభాల్ ఎంపిపై రూ.1.91కోట్ల విద్యుత్ జరిమానా

### తండ్రి పైనా మరో కేసు నమోదు



**సంభాల్, డిసెంబరు 20:** యుపిలోని సంభాల్ విద్యుత్‌శాఖ అధికారులు లోక్‌సభ ఎంపి జియా ఉర్ రెహమాన్‌పై 1.91 కోట్ల జరిమానా విధించారు. అంతేకాకుండా ఆయన నివాసానికి విద్యుత్‌కనెక్షన్‌ను కూడా కట్‌చేసారు. అక్రమంగా చట్టవిరుద్ధంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. ముందురోజే సమాజ్‌వాది ఎంపిపై విద్యుత్‌చట్టం 135 పరిధిలో ఆయనపై కేసు నమోదుచేసారు. ఆయన తండ్రి మామ్లుకుర్ రెహమాన్ బార్క్‌పైనా విద్యుత్ అధికారులు కేసులు నమోదు చేసారు. దీపాసారాయ్ ప్రాంతంలో ఆయన నివాసంలో విద్యుత్ అధికారులు తనిఖీలు చేస్తుండగా వారిని బెదిరించారని కేసులు నమోదయ్యాయి. సంభాల్‌లో శుక్రవారం కూడా విద్యుత్ తనిఖీలు కొనసాగాయి. ఎంపిపై ప్రత్యేకించి 1.91 కోట్లు జరిమానా విధించారు. ఆయన నివాసానికి విద్యుత్ కనెక్షన్‌ను కూడా కట్ చేసినట్లు సంభాల్ ఎస్ఇ వినోద్‌కుమార్ తెలిపారు. మీటర్‌ను బైపాస్‌చేసి విద్యుత్ వినియోగిస్తున్నారని తనిఖీల్లో ఈ విషయం బయట పడిందన్నారు. సంభాల్ మసీదు సర్వే ఉద్రిక్తతలపరంగా పోలీసులు నమోదు చేసిన కేసుల్లో జియావుర్ రహమాన్‌పైనా కూడా ఒక కేసు ఉంది. కోట్‌గర్వి ప్రాంంలో జమా మసీదును సర్వేచేస్తున్న సమయంలో చెలరేగిన హింసకు సంబంధించి ఈ కేసులు నమోదయ్యాయి. ఆనాటి ఘర్షణల్లో నలుగురు చనిపోయిన సంగతి తెలిసిందే. సంభాల్ ఎస్పీ కృష్ణకుమార్ బిష్ణోయ్ మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ శాఖకు చెందిన సంతోష్ త్రిపాఠిని ఈప్రాంతంలో విద్యుత్ తనిఖీలు చేయాలని ఆదేశించారని, ఎంపి నివాసం తనిఖీ సమయంలో రెహమాన్ తండ్రి మామ్లుకుర్ రెహమాన్ బార్క్ ఇంజనీర్లు అజయ్‌కుమార్ శర్మ, వికె గంగాల్‌లను దూషించారని, విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. ఈ సంఘటన మొత్తం విడియో రికార్డింగ్ జరిగిందని తెలిపారు. నఖాసా పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసారు. బార్క్‌తోపాటు మరో ఇద్దరు వాసిమ్, సల్మాన్‌లపై కేసులు నమోదయ్యాయి. రెండు రోజుల తర్వాత ఎంపి నివాసంలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటుచేసారు. గడచిన ఆరునెలల్లో మీటర్లు జీరో యూనిట్ వినియోగాన్ని చూపిస్తున్నట్లు అనుమానం రావడంతో వాటిపై తనిఖీలు చేసారన్నారు. 16.48 కిలోవాట్ లోడ్ ఉన్నట్లు గుర్తించారు. రెండు మీటర్లను ల్యాబ్‌కు పంపించామని, ఎంఎర్ఐ పరీక్షలో ఈ మీటర్లను ట్యాంపరింగ్ చేసారన్నారు. తనిఖీల్లో తమను ఎంపి తండ్రి బెదిరించారని అన్నారు.

# యుద్ధకాలంనాటి సమస్యలన్నీ పరిష్కరించండి

## పాక్ ప్రధాని షరీఫ్‌తో బంగ్లా కేర్‌టేకర్ చీఫ్ యూనస్



**కైరో, డిసెంబరు 20:** పాకిస్తాన్‌తో తమ దేశానికి ఉన్న 1971నాటి సమస్యలన్నింటినీ పరిష్కరించాలని బంగ్లాదేశ్ కేర్‌టేకర్ ప్రధాని మహ్మద్ యూనస్ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు స్పష్టం చేసారు. ఒకప్పుడు ఒకే దేశంగా ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు 1971యుద్ధంతో బంగ్లా ప్రత్యేక దేశంగా విడిపోయింది. అప్పటినుంచి భారత్‌తో సత్సంబంధాలు నెరపుతున్న బంగ్లాదేశ్ హటాత్తుగా విద్యార్థి రిజర్వేషన్ల ఉద్యమంతో ఇపుడు హసీనా ప్రభుత్వాన్ని గద్దెదించి పాకిస్తాన్‌కు చేరువ అయ్యేందుకు తహతహలాడుతోంది. ఈక్రమంలోనే పాక్ ప్రధానితో భేటీ అయిన యూనస్ ఆనాటినుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. బంగ్లాదేశ్ ఇపుడు భారత్‌తో సంబంధాలను కొనసాగించలేని స్థితిలో ఉంది. గత ఏడాది ఆగస్టులో కొనసాగిన విద్యార్థి విప్లవం హసీనాను గద్దెదించడం,ఆ పై ఎక్కడో ఆశ్రయం పొందుతున్న యూనస్‌కు బాధ్యతలు అప్పగించడం వంటివి జరిగిన సంగతి తెలిసిందే ఈజిప్టులో జరిగిన ఒక సదస్సులో పాక్‌ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో యూనస్ భేటీ అయ్యారు. 1971నాటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఈసమస్యలు పదేపదే మళ్లీ ఎదురవుతున్నాయని యూనస్ షరీఫ్‌కు చెప్పారు. మరింతముందుకు వెళ్లేందుకు వీలుగా ముందు ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాక్ ప్రధాని షరీఫ్ కూడా యూనస్‌తో అత్యంత సామరస్యపూర్వకమైన చర్చలు జరిగాయని వెల్లడించారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బహుపాక్షిక సహకారం మరింత పెంచుకోవాలన్న నిర్ణయంతో ఉన్నట్లు సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టులు పెట్టారు. వాణిజ్యం, క్రీడలు, సాంస్కృతిక బృందాలను పంపించుకోవడం వంటి వాటితో రెండువైపులా సంబంధాలు పెంచాలని భావిస్తున్నట్లు యూనస్ కార్యాలయం ప్రకటించింది. గత నెలలోనే మొట్టమొదటి కార్గోనౌక పాకిస్థాన్‌నుంచి బంగ్లాదేశ్‌కు విజయవంతంగా వెళ్లింది. చిట్టగాంగ్ ఓడరేవులో కంటైనర్లను అన్‌లోడ్ చేసింది. ఎనిమిదిముస్లింమెజార్టీ జనాభా ఉన్న దేశాలు డి-8 దేశాల కూటమిగా ఆవిర్భవించాయి. ఈ దేశాలమధ్య ఆర్థికపరస్పర సహకారం కోసం ఈకూటమి ప్రారంభం అయింది. సార్క్‌దేశాలతోకూడా తమ సంబంధాలను పునరుద్ధరించుకోవాలనుకుం టున్నట్లు యూనస్ తెలిపారు. పాకిస్థాన్ ఇం డియాలమధ్య పెద్ద ఎత్తున వాగ్వాదాల వల్లనే తమ సంబందాలు నిలిచిపోయాయయన్నారు. వెంటనే సార్క్ నేతలతో సమావేశం నిర్వహించాలని, కనీసం ఒక ఫోటో సెషన్‌గా జరిగినా అది శక్తివంతమైన సందేశం ప్రజల్లోకి వెళ్లినట్లవుతుందని యూనస్ అన్నారు.

# నా మనవడిని నాకు అప్పగించండి: సుప్రీంను ఆశ్రయించిన అతుల్ తల్లి

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** తన ఆత్మహత్యకు గల కారణాలను వివరిస్తూ 40 పేజీల లేఖరాసి మరీ ఆత్మహత్యచేసుకున్న బెంగళూరు టెక్కీ తల్లి ఇపుడు తన మనవడికోసం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నాలుగేళ్ల తన మనవడి బాగోగులు తానే చూసుకుంటానని చెపుతూ అంజుమోడీ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలుచేసింది. ఇప్పటికీ తన మనవడి ఆచూకీ తనకు తెలియనీయడంలేదని సుభాష్‌తో విడాకులు తీసుకున్న భార్య నికితా సింఘానియా కానీ ఆమె కుటుంబసభ్యులు కాని ఎవ్వరూ చెప్పడంలేదని ఆమె వాపోయింది. అయితే మాజీ భార్యతోపాటు అత్త బావమరిదిలను కూడా అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ఫరీదాబాద్ బోర్డింగ్ స్కూలులో చేర్పించామని నికితా పోలీసులకు తెలిపింది. ఆమె మామ సుశీల్ సింఘానియావద్ద ఉన్నాడని చెప్పిన సింఘానియా వాస్తవం కాదని తేలింది. సుశీల్ ఈమె చెప్పిన వివరాలను తిరస్కరించారు. బాలుడి వివరాలు తనకు తెలియవని వివరించారు. జస్టిస్ బివినాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన బెంచ్ యుపి, హర్యానా, కర్ణాటక ప్రభుత్వాలకు నోటీసులు జారీచేసి





స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. వచ్చే జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. ఈకేసులో ఇప్పటికే అనేకమందిని అరెస్టు చేసారు. నిఖితా సింఘానియాతోపాటు ఆమె తల్లి నిషా సింఘానియా, సోదరుడు అనురాగ్ సింఘానియాలను ఈనెల 16వ తేదీ కర్ణాటక పోలీసులు అరెస్టు చేసారు. స్యూసైడ్‌నోట్, విడియోలు ఆధారంగా వీరిని అరెస్టుచేసారు. వారు ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ఇపుడు అతుల్ తల్లి అంజుమోడి దాఖలు చేసిన పిటిషన్ మేరకు సింఘానియా కుటుంబం బాలుడి వివరాలు తెలియకుండా చేస్తోందని ఆరోపించారు. సుభాష్ తండ్రి పవన్‌కుమార్ కూడా బాలుడు తమ కస్టడీలోనే ఉండాలని డిమాండ్ చేసారు. ఈలోపు నికిత కుటుంబం ముందస్తు బెయిల్‌కోసం చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. 69 ఏళ్ల తనకు ఆరోగ్యపరిస్థితి సక్రమంగా లేదని, తనపై ఆరోపణలు భూతద్దంలో పెద్దవిచేసి చూపిస్తున్నారని న్యాయవాది మనిష్ తివారి వాదించారు. జస్టిస్ అశుతోష్ శ్రీవాస్తవ సుశీల్ ముందస్తు బెయిల్ మంజూరుచేస్తూ కఠినమైన షరతులు విధించారు.

రూ.50 వేల పూచికత్తుతోపాటు పోలీస్ విచారణకు అందుబాటులో ఉండాలని, పాస్‌పోర్టునున అందచేయాలని ఆదేశించింది. సుభాష్ కుటుంబం తన వాదనల్లో నికితా ఆమె కుటుంబసభ్యులు తప్పుడు కేసులతో వేధించారని, సొమ్ములు దండుకున్నారని ఆరోపించారు. సుభాష్ తండ్రి పవన్‌కుమార్, సోదరుడు వికాస్ కుమార్‌లు మాట్లాడుతూ తమకు న్యాయం జరిగేంతవరకూ తమ బిడ్డ అస్తికలను కూడా నిమజ్జనం చేయమని ప్రకటించారు. తమపై నమోదుచేసిన తప్పుడు కేసులన్నీ విత్‌డ్రా అయ్యేంతవరకూ తమకు న్యాయం జరగదని, మా పోరాటం కొనసాగుతుందని బికాస కుమార్ అన్నారు. ఇపుడు ఆబాలుడి భద్రతపై కుటుంబం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# రెండు ట్రక్కులు ఢీ: 11 మంది మృతి

## సుమారు 40 మందికిపైగా తీవ్ర గాయాలు

**జైపూర్, డిసెంబరు 20:** నగరంలోని ఒక పెట్రోలు పంపు బయట రెండు ట్రక్కులు ఢీకొన్న ప్రమాదంలో 11 మంది చనిపోగా మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. అజ్మీర్ రోడ్డులోని పెట్రోలు పంపువద్ద ఉదయం 5.30 గంటలకు ఈ ప్రమాదం సంభవించింది. సిఎన్‌జి ట్యాంకర్ పెట్రోలు పంపు వద్ద పార్క్ చేసి ఉండగా మరోట్రక్కు వచ్చిన ఢీకొనడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఫైర్ అధికారుల వివ రాలప్రకారం 40 మందికిపైగా తీవ్ర గాయాల పాలయ్యారని, వీరిలో 28 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. ముందు మంటలను అదుపులోకి తెచ్చి పరిస్థితిని సాధారణ స్థితికి తెస్తున్నట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు. బాధితులందరినీ ఆసుపత్రులకు తరలించారు. 300 మీటర్ల పరిధిలో ఉన్న వాహనాలకు కూడా ఈ మంటలు వ్యాపించాయి. ఇవన్నీ కూడా పూర్తిగా కాలిపోయాయి. అనేకమంది డ్రైవర్లకు కూడా కాలిన గాయాలతో ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో కొందరిపరిస్థితి విషమంగా ఉంది. ఎగిసిపడిన మంటలతోపాటు దట్టమైన నల్లటిపొగ ఆ ప్రాంతం మొత్తం చుట్టుముట్టింది. స్థానికుల కథనం ప్రకారం ఈ పేలుడు సుమారు పది కిలోమీటర్లవరకూ విస్తరించిందని వెనువెంటనే మరి కొన్ని పేలుళ్ల శబ్దాలు కూడా వినిపించాయని, వీటిలో ఎక్కువ ఇంధన ట్రక్కులే ఉన్నట్లు తెలిపారు. కాగా ఢీకొన్న ట్రక్కుతోపాటు మిగిలిన ట్యాంకర్లలో కూడా రసాయనాలు నింపి ఉన్నట్లు ఎస్‌హెచ్ఒ మనిష్‌గుప్తా వెల్లడించారు. ఈ



ప్రమాదంలో దగ్ధం అయిన వాహనాల సంఖ్య ఇప్పటికీ ఇదమిద్ధంగా తెలియడంలేదని భాసక్రోటా ఎస్‌హెచ్ఒ తెలిపారు. రాజస్థాన్‌ప్రమాదంపై ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ, ప్రధానిమోడీలు వెంటనే స్పందించారు. పిఎం తన సహాయనిధినుంచి రెండులక్షలరూపాయలు మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి 50 వేల వంతున పరిహారంప్రకటించారు. ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేసిన ప్రధాని క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూడా ప్రమాదంపట్ల సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ ఆసుపత్రుల్లోని బాధితులను పరామర్శించారు. స్థానిక యంత్రాంగం అత్యవసర సర్వీసులన్నింటినీ ఈ ప్రమాదం కోసమే వినియోగించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యమంత్రితో మాట్లాడి పరిస్థితిపై ఆరాతీసారు.

# అల్లుడిపై మామ యాసిడ్ దాడి



మామా అల్లుళ్లమధ్య వివాదం రేగింది. కాశ్మీర్‌కు వెళతామని ఫాల్కే చెప్పగా వద్దు విదేశాల్లోని ఆధ్యాత్మిక ప్రాంతాలకు వెళ్లాలని ఖోటాల్ సూచించాడు. ఈ విషయమై ఇద్దరిమధ్య మాటామాటా పెరిగింది. ఘర్షణ పెద్దదవుతుండటంతో ఇంట్లోవాళ్లు జోక్యం చేసుకున్నారు. దీనితో ఖోటాల్ తాత్కాలికంగా వెనక్కి తగ్గాడు. అయితే ఖోటాల్‌కు అల్లుడిపై కోపం మాత్రం తగ్గలేదు. సాయంత్రం యాసిడ్ ను సంపాదించి అల్లుడి ఇంటి దగ్గర కాపుకాచాడు. తన కారులో కూర్చుని అల్లుడు వచ్చే వరకూ ఎదురు చూసాడు. ఆఫీసునుంచి ఇంటికి చేరుకున్న ఫాల్కే రోడ్డుపక్కన తన స్కూటర్‌ను పార్క్‌చేసి ఇంట్లోకి వెళుతుండగా ఖోటాల్ సడెన్‌గా ఎదురువచ్చి యాసిడ్ చల్లిపారిపోయాడు. చుట్టు పక్కలవాళ్లు ఫాల్కేను ఆసుపత్రికి తర లించారు. ఈ ఘటనపై ఫాల్కే కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఖోటాల్ కోసం గాలిస్తున్నారు.

**థాణె, డిసెంబరు 20:** హనీమూన్‌కు ఎక్కడికి వెళ్లాలనే అంశంపై కొత్త అల్లుడితో గొడవ పడ్డ ఒక మామ తీవ్రస్థాయిలో స్పందించాడు. అల్లుడి ఇంటివద్ద కాపుకాచి యాసిడ్ దాడి చేసాడు. మహారాష్ట్రలోని థాణె జిల్లాలో జరిగిన ఈ ఘటనలో అల్లుడు ఆసుపత్రిలో చేరగా మామ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అసలేం జరిగిందంటే థాణె జిల్లా కల్యాణ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న జకీగులామ్‌ముర్తజా ఖోటాల్(65) ఇటీవల తన కుమార్తెను ఇబాద్ అతీక్ ఫాల్కే(29)కి ఇచ్చి వివాహం చేసాడు. హనీమూన్‌వెళ్లేవిషయమై


## క్రిప్టో కరెన్సీని దోచేస్తున్న ఉత్తర కొరియా హ్యాకర్లు

### సగానికి పైగా వీరే మాయం చేశారని వెల్లడించిన చైనాలసిస్ పరిశోధన గణాంకాలు



**ప్యాంగ్యాంగ్, డిసెంబరు 20:** ఉత్తర కొరియాకు చెందిన హ్యాకర్లు క్రిప్టో కరెన్సీని దోచేస్తున్నారు. ఈ యేడాది మొత్తం 2.2 బిలియన్ డాలర్లు క్రిప్టోలు దొంగతనానికి గురికాగా, వీటిల్లో సగానికి పైగా ఉత్తరకొరియాకు చెందినవారే మాయం చేసినట్లు చైనాలసిస్ అనే సంస్థ పరిశోధన గణాంకాలు చెబుతున్నాయి. ప్యాంగ్‌యాంగ్‌కు చేరిన మొత్తం 1.3 బిలియన్ డాలర్లు ఉంటుందని ఇది పేర్కొంది. చాలామంది రిమోట్ ఐటి ఉద్యోగుల ముసుగులో క్రిప్టో, ఇతర టెక్నాలజీ సంస్థల్లోకి చొరబడుతున్నట్లు వెల్లడించింది. ఇక గతేడాదితో పోలిస్తే క్రిప్టోల చోరీ 21 శాతం వృద్ధి చెందింది. కానీ 2021,22 మధ్యకాలంలో జరిగిన చోరీలతో పోలిస్తే మాత్రం కొంత తక్కువగానే ఉంది. క్రిప్టో ప్లాట్‌ఫాంలపై వినియోగదారులు వాడే ప్రైవేటు కీలోని లోపాల కారణంగానే ఇది చోటు చేసుకుంది. ముఖ్యంగా కేంద్రీకృత ఎక్స్‌ఛేంజీలు భారీ మొత్తంలో నిధులను నిర్వహిస్తుండటంతో వీటిపై ప్రైవేట్ కీలు ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. ఈ యేడాది జపాన్‌లోని ఎక్స్‌ఛేంజీ బిఎంఎం బిట్‌కాయిన్‌లో జరిగిన 300 మిలియన్ డాలర్ల విలువైన హ్యాకింగ్ అతి తీవ్రమైంది. ఒక భారత్‌లోని మరో క్రిప్టో ఎక్స్‌ఛేంజీలో 253 మిలియన్ డాలర్ల విలువైన సొమ్మును దారి మళ్లించారు. ఉత్తరకొరియా ఈ రకమైన దొంగతనాలకు అడ్డాగా మారిందని అమెరికా ప్రభుత్వం పేర్కొంది. ఈ యేడాది అమెరికాలోని 14 మంది ఉత్తరకొరియా వాసులు అమెరికా కం పెనీల నుంచి నిధులను ప్యాంగ్ యాంగ్‌లో ఆయుధ కొనుగోళ్లకు మళ్లిం చినట్లు సెయింట్ లూయిస్ న్యాయ స్థానం తేల్చింది. ఈ క్రిప్టో స్కాంలకు సంబంధించి ఎవరైనా సమాచారం ఇస్తే 5 మిలియన్ డాలర్లు నజరానా ఇస్తానని అమెరికా ప్రభుత్వం ఇటీవలె ప్రకటిం చింది. ఓ వైపు అమెరికాలో ట్రంప్ రాకతో బిట్‌కాయిన్ ధర లక్ష డాలర్లు దాటేసిన ఈ నివేదిక ఆందోళనకరంగా మారింది. అమెరికాలో క్రిప్టో అనుకూల చట్టాలు వస్తాయని బలంగా ప్రచారం జరుగుతోంది. అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌ఛేంజీ కమిషన్ ఛైర్మన్‌గా పాల్ అట్కిన్‌కు ట్రంప్ బాధ్యతలు అప్పగించడం వంటివి కలిసొచ్చాయి.

## రాయ్‌గఢ్‌లో బస్సు ప్రమాదం: ఐదుగురు మృతి, 27 మందికి గాయాలు




**రాయ్‌గఢ్, డిసెంబరు 20:** మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ హైవేపై ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి బోల్తాపడటంతో ఐదుగురు స్పాట్‌లోనే చనిపోగా మరో 27 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రైవేటుబస్సు స్టీరింగ్ అదుపు తప్పడంతో ఒక్కసారిగా బస్సు బోల్తా పడింది. మృతుల్లో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. జాదవ్‌కుటుంబానికి చెందిన వారు పూణెలోనిలోహేగాంవ్ నుంచి మహద్‌లోని బిర్‌వాడికి పెళ్లికి వెళుతున్నారు. మృతులను సంగీతా జాదవ్, గౌరవ్ దరాడే, శిల్పా పవార్, వందనా జాదవ్, మరొక గుర్తుతెలీని పురుషుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రాయ్‌గడ్ ఎస్పీ సోమ్‌నాథ్ ఘార్గే మాట్లాడుతూ ఉదయం తొమ్మిదిన్నర గంటలకు పర్పుల్‌ట్రావెల్స్ ప్రైవేటు బస్సు ఈ ప్రమాదానికి లోనయిందని, తమ్హిని ఘాట్ ప్రాంతంలో జరిగిన ఈప్రమాదంలో 27 మందికి గాయాలయ్యాయని వారిని మాన్‌గాంవ్ గ్రామీణ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదుచేసామని, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ఈప్రమాదంజరిగినట్లు భావిస్తున్నామని చెప్పారు.

# పి డి ఎఫ్ బియ్యం అక్రమ రవాణా సహించం:కలెక్టర్ నాగరాణి



భీమవరం డిసెంబర్ 20 ప్రభాతవార్త పిడిఎస్ రైస్ అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, చర్యలు కఠినంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పిడిఎస్ రైస్ అక్రమ రవాణాను అరికట్టడం, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టతకు చర్యలు, బహిరంగ మార్కెట్లో నిత్యవసర ధరల నియంత్రణకు చర్యలు తదితర అంశాలపై సభ్యులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పిడిఎస్ రైస్ అక్రమ రవాణా నిరోధానికి చర్యలు చేపట్టడం జరిగిందని, చెక్ పోస్ట్ లు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఏ మార్గంలోనైనా అక్రమ రవాణా జరిగితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# రానున్న ఐదేళ్లల్లో 20 లక్షలమంది యువతకు ఉద్యోగ అవకాశాలు

**- ప్రతీ ఇంటిలోని యువతకు విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలు ఆలోచించరు**

**-రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి**









ప్రభాతవార్త ఏలూరు : ప్రపంచస్థాయి సాంకేతికతను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు బంగారు భవిష్యత్తు అందించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడు ట్రిబుల్ ఐటీ లో శుక్రవారం 'మెగా జాబ్ మేళా' ను మంత్రి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా, ఉద్యోగ, ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. రానున్న 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అంతేకాక ప్రతీ ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను రూపొందించేలా ప్రత్యేక పారిశ్రామిక పాలసీని రూపొందిస్తున్నామన్నారు. పాపులేషన్ సెన్సస్ లాగా 'స్కిల్ సెన్సస్' నిర్వహించి ప్రతీ ఇంటోలో యువత ఏ అంశంలో నైపుణ్యం కలిగి ఉన్నది సెన్సస్ చేపడుతున్నామన్నారు. అంతేకాక ప్రపంచస్థాయి సంస్థలు మన రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకుంటున్నామని, వారికి కావలసిన రంగంలో మన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఆయా పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో స్కిల్ హబ్ లు ఏర్పాటుచేసి, యువతను అన్ని రంగాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 2047 స్వర్ణాంధ్ర కార్యాచరణ ప్రణాళికలో నైపుణ్యాభివృద్ధి, యువతకు ఉద్యోగ కల్పన అంశానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మంత్రి చెప్పారు. ఎన్టీపీసీ సంస్థ 1. 87 లక్షల కోట్ల రూపాయలతో సంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధి యూనిట్ స్థాపించనున్నదని, దీని ద్వారా 1. 06 లక్షల మంది యువత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. .విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఇటీవల విదేశీ పర్యటనలో గూగుల్ సంస్థ తో సంప్రతించి గూగుల్ సంస్థ తన యూనిట్ ను రాష్ట్రంలో నెలకొల్పేలా చర్యలు తీసుకున్నారన్నారు. అదేవిధంగా వేల కోట్ల రూపాయలతో మన రాష్ట్రంలో తన యూనిట్ ను నెలకొల్పేందుకు వచ్చిన మిట్టల్ స్టీల్ సంస్థ గత ప్రభుత్వ హయాం లో పరిస్థితులు అనుకూలించని కారణంగా ఒరిస్సా లో నెలకొల్పేందుకు ఆలోచిస్తుండగా, ముఖ్యమంత్రి చొరవతో తిరిగి మన రాష్ట్రంలో నెలకొల్పేందుకు అగ్రిమెంట్ కుదుర్చుకుందన్నారు. రిలయన్స్ సంస్థ 65 వేల కోట్ల రూపాయలతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్లు నెలకొల్పేలా మంత్రి లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. ఈ విధంగా ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు, అదే స్థాయి టెక్నాలజీ తో తమ యూనిట్లను మన రాష్ట్రంలో నెలకొల్పి మన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపి, ప్రతీ ఇంటికి ఉద్యోగ అవకాశాలు, పారిశ్రామికవేత్తలను రూపొందిస్తే రాష్ట్రం అభివృద్ధి బాటలో నిలబడడంతో పాటు, ప్రజలు సంక్షేమ కార్యక్రమాల గురించి ఆలోచించరని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 8 స్కిల్ హబ్స్ లలో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాచరణ ప్రణాళికలో కూడా నైపుణ్యాభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై ప్రత్యేక స్థానం కల్పించామన్నారు. జిల్లాలో ఏ పరిశ్రమలలో ఏ ఏ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి , వాటికి ఏ ఏ విభాగంలో నైపుణ్యం అవసరం అని తెలుసుకుని వాటిల్లో యువతకు శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ పనితీరును ప్రశంసించిన మంత్రి పార్థసారథి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పనిచేస్తున్నారని మంత్రి పార్థసారథి కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పేద ప్రజలకు అవగాహన కల్పించి వాటిని వారు సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ రాజ్, ట్రిబుల్ ఐటీ విసి అమరేంద్ర కుమార్, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయరాజు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి జితేంద్ర కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు. అనంతరం జాబ్ మేళా కు దరఖాస్తు చేసుకుంటున్న అభ్యర్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి మరిన్ని హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# ఆస్పత్రిలో మౌలిక సదుపాయాల కల్పనకు గత ఐదేళ్లలో రూ.3872.6 కోట్లు మంజూరు.

**- ఏపీలో 3 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు ఆమోదం.**

**- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ వెల్లడి.**



**ఏలూరు టౌన్, డిసెంబరు 20, ప్రభాత వార్త :** గత ఐదేళ్లలో ఏపీలో ముఖ్యంగా ఏలూరు జిల్లా పరిధిలో ఆసుపత్రుల నిర్మాణం, వర్గోన్నతికి సంబంధించి వివిధ పథకాల కింద ఎన్ని నిధులు కేటాయించారని పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ సమాధానం ఇచ్చారు. గత ఐదేళ్లలో ఏపీకి ఎన్.హెచ్.ఎం పథకం కింద 6 పీ.హెచ్.సిలు మంజూరు చేయగా 5 పూర్తయ్యాయని, ఏలూరు జిల్లాకు నాలుగు మంజూరు చేయగా పురోగతిలో ఉన్నట్లు, మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ వింగ్స్ ఏపీకి 4 మంజూరు చేయగా 3 పూర్తయినట్లు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ ఏపీకి 2,727, ఏలూరు జిల్లాకు 107 మంజూరు చేయగా పూర్తయినట్లు, 15వ ఆర్థిక సంఘం కింద బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ ఏపీకి 334 మంజూరు చేయగా 35, ఏలూరు జిల్లాలో 15 మంజూరు చేయగా ఒకటి పూర్తయినట్లు, ఏపీకి 9 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మంజూరు చేసినట్లు, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్ ఏపీకి 26 మంజూరు చేయగా 13 పూర్తయినట్లు, ఏలూరు జిల్లాకు ఒకటి మంజూరు చేసినట్లు, క్రిటికల్ కేర్ బ్లాగ్స్ ఏపీకి 24, ఏలూరు జిల్లాకు ఒకటి మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. గత ఐదేళ్లలో నేషనల్ హెల్త్ మిషన్ (NHM) కింద మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు ఏపీకి PM-ABHIM కింద 1271.8 కోట్లు ఆమోదించినట్లు, 2021-22 నుండి 2025-26 వరకు ఏపీకి FC-XV హెల్త్ గ్రాంట్ కింద మొత్తం రూ. 2600.8 కోట్లు చొప్పున మొత్తం రూ.3872.6 కోట్లు ఆమోదించినట్లు మంత్రి బదులిచ్చారు. కేంద్ర ప్రాయోజిత పథకం (CSS) కింద ప్రస్తుతం ఉన్న జిల్లా రిఫరల్ ఆసుపత్రులతో అనుబంధంగా కొత్త వైద్య కళాశాలల స్థాపనకు ఈశాన్య, ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలకు 90:10, ఇతర రాష్ట్రాలకు 60:40 నిష్పత్తిలో కేంద్రం అనుమతిస్తుందని, ఈ పథకం కింద ఏపిలో పిడుగురాళ్ల, పాడేరు, మచిలీపట్నంలో మెడికల్ కాలేజీలతో సహా మూడు దశల్లో 157 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఆమోదించగా, ఏపీలోని మూడు మెడికల్ కాలేజీలలో పాడేరు, మచిలీపట్నం పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు.

## ఆర్టీసీ కార్గో డోర్‌డెలివరీ సద్వినియోగం చేసుకోవాలి - తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



తణుకు, డిసెంబర్ 20 (ప్రభాత వార్త): ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో కార్గో డోర్ డెలివరీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం తణుకు ఆర్టీసీ డిపో ప్రాంగణంలో నిర్వహించిన ప్రచార మాసోత్సవాల ప్రారంభంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డోర్ డెలివరీ ద్వారా 50 కిలోల వరకు బుక్ చేసుకున్న వారికి ఇంటి వద్దకే డెలివరీ ఇచ్చే సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఈ మాసోత్సవాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లక్కీడిప్ ద్వారా విజేతలకు బహుమతులు అందజేసే సదుపాయం కల్పించారని చెప్పారు. ఈ సేవలు అందిస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్ సప్పా గిరిధర్‌కుమార్, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ లాల్, సెక్యూరిటీ హెడ్‌కానిస్టేబుల్ సాయిబాబా, ఆఫీస్ సూపరింటెండెంట్ వెన్నా రమణమూర్తి, సీనియర్ అసిస్టెంట కొత్తలంక శేఖర్, గ్యారేజ్ ప్రసాద్, ఉద్యోగులు ములగాల వెంకటరత్నం, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ, కార్గో సిబ్బంది పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో అల్లుళ్ళొచ్చారు... సంక్రాంతి సినిమా ప్రారంభం




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాలు సినిమాలు చిత్రీకరణకు ఎంతో అనుకూలం అని, ఇక్కడ తీసిన అనేక సినిమాలు విజయం సాధించి చరిత్ర ఉందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఇటీవల ఇక్కడ నిర్మాణం జరుపుతున్న అనన్య చిత్రం ఇందుకు ఉదాహరణ అని వివరించారు. అంతే కాకుండా ఈ ప్రాంతంలో సినిమాలు తీయడం ఎంతో చౌక అని, సులభం అని నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నామని, కళాకారులకు అవకాశాలు లభించి, వారిలోని నటనా కౌశల్యాన్ని ప్రదర్శించడానికి ఎంతో దోహదపడుతున్నాయని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఇక్కడ తీస్తున్న కొత్త సినిమా కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనన్య చిత్రం డైరెక్టర్ బి.ప్రసాదరాజు వర్మ మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై 'అల్లుళ్ళొచ్చారు...సంక్రాంతికి' అనే కొత్త ఓటీటీ సినిమా ఇక్కడ గంగానమ్మ గుడి వద్ద శుక్రవారం చిత్రీకరణ మొదలుపెట్టారు. నూతన నటీనటుల పైన స్థానిక జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ క్లాప్ కొట్టగా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెనుమర్తి రామ్‌కుమార్ కెమెరా ఆన్ స్విచ్ చేశారు. మరో సీనియర్ నేత డాక్టర్ రాజాన పండు మొదటి షాట్‌కు దర్శకత్వం వహించారు. అలాగే, పట్టణంలోని ఎన్టీఆర్ సెంటర్‌లో రెగ్యులర్ షూటింగ్ కొనసాగించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో గంగానమ్మ ఆలయ కమిటి చైర్మన్ కలగర వీర్రాజు, బీజేపీ పట్టణాధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు, సిటీ కేబుల్ ఎండి. పాలపర్తి శ్రీనివాస్, జనసేన అధ్యక్షుడు మేకా ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. చిత్రీకరణలో నటీనటులు అరవింద్ జాలా, కిషోర్ నాగదుర్గారావు, ఈశ్వర వరప్రసాద్, నాగ మల్లేశ్వరరావు, జ్యోతి, నవ్యశ్రీ, నిహారిక తదితరులు పాల్గొన్నారు. ఈచిత్రానికి నిర్మాత మోహిని రాణి, కోడైరెక్టర్ వాసు, డీవోపీ రాజ్‌కిరణ్, మ్యూజిక్ సీఏ రాజ్‌కుమార్, మేకప్ శైలజ, ప్రొడక్షన్ ఇన్‌ఛార్జ్ పీఆర్వో కేఎస్.శంకరరావు, సాంకేతికవర్గంగా ఉన్నారు.

# పన్నులు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్

**నరసాపురం ప్రభాతవార్త :** పట్టణంలో గురువారం ఉదయం ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు కుళాయి పన్నులను కలెక్షన్ డ్రైవ్ లో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన నరసాపురం పురపాలక సంఘమునకు మీరు చెల్లించవలసిన ఇంటి పన్నులు , ఖాళీ స్థలం పన్నులు , కుళాయి పన్నులను మరియు బకాయిలను చెల్లించవలెను అని మున్సిపల్ కమీషనర్ ఎం అంజయ్య అన్నారు.సదరు పన్నులను మీకు దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రం లో గాని , ఏపీ - ఆన్లైన్ నందు గాని మరియు cdma.ap.gov.in వెబ్ సైట్ నందు గాని మరియు మున్సిపల్ ఆఫీసు నందు గాని చెల్లించవలెను అని అన్నారు మున్సిపల్ ఆఫీసు నందు ప్రతి దినము ఉదయం గం .10 నుండి సాయంత్రం గం 5 గం.ల వరకు పన్నులను స్పెషల్ కౌంటర్ల నందు కూడా పురపాలక సంఘము నందు పై తెలియజేసిన పని వేళలయందు పన్నులు కట్టించు కొనబడును . కావున ట్యాక్స్ చెల్లింపుదారులు గమనించవలెను. పన్నుల చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరడమైనది . ఈకార్యక్రమంలో. మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ నానాజీ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు



నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య రూ. 5 లకే అల్పాహారం అన్న క్యాంటీన్ లో ఆయన స్వయంగా అల్పాహారం చేసి మరియు అన్న క్యాంటీన్ లో పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈకార్యక్రమంలో ఆర్ ఐ నానాజీ మరియు మున్సిపల్ సిబంది పాల్గొన్నారు ప్రభాతవార్త :నరసాపురం

# ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు



**ప్రభాతవార్త నరసాపురం :** నరసాపురం కార్యాలయం వద్ద నిర్వహించిన క్రిస్మస్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ, ఈ క్రిస్మస్ శుభ సందర్భంలో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, మరియు సంతోషాలను ఆ ప్రభువు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను" అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన చదలవాడ మెర్లిన్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# పంట ఋణాలుపై గ్రామసభ



**పెనుమంట్ర, డిసెంబర్-20, ప్రభాతవార్త :** మండలంలోని ఆలమూరు , మార్టేరు గ్రామాలలో ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం (పి ఎం ఎఫ్ బి వై ) కౌలు రైతుల పంట ఋణాలుపై గ్రామసభ శుక్రవారం జరిగింది. ముందుగా మండల వ్యవసాయ అధికారి ఏ జ్యోషిల రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతు ప్రధాన మంత్రి పసల్ భీమాయోజన పథకం ద్వారా దాళ్వా వరి పంట భీమా చేసుకోవడం ద్వారా అనుకోకుండా సంభవించే విపత్తులు వచ్చినప్పుడు రైతులకు నష్టపరిహారం పొందవచ్చు అని తెలిపారు. పంట ఋణం ఉన్న రైతులు, పంట ఋణం లేని రైతులు కౌలు రైతులు అందరూ అర్హులు అని తెలిపారు. ఒక ఎకరాకు రూ.615/- ప్రీమియం చొప్పున అగ్రికల్చర్ ఇన్స్యూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి పేరు మీద చెల్లించాలని తెలిపారు. పంట సాగు పత్రం, సిసి ఆర్ సి/పట్టాదారు పాస్ బుక్ బ్యాంకు అకౌంట్ నకలు జతపరిచి బ్యాంక్, డిజిటల్ అసిస్టెంట్స్, కామన్ సర్వీస్ సెంటర్స్ ద్వారా నమోదు చేసుకోవచ్చు అని వివరించారు. కౌలు రైతులు అందరూ కూడా గ్రూపు లేదా ఎవరికీ వారు సొంతంగా పంట ఋణాలు పొందవచ్చని తెలియజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ మాట్లాడుతూ లోన్ రైతులకి తమ ద్వారా భీమా పొందవచ్చని, పంట ఋణాలు కూడా సక్రమంగా కట్టుకునే కౌలు రైతుల కు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఎస్.కె సిబ్బంది బి. దుర్గాప్రసాద్, జి కృష్ణగంగ, రైతులు కె.ఏడుకొండలు, కర్రి అయ్యప్పరెడ్డి, తేతలి వెంకటరామరెడ్డి, గురి పరమేశ్వరావు, జి .ఎస్ వెంకటరాడ్డి. సూర్రెడ్డి దుర్గారావు, జి వెంకటరామరాజు, తేతలి రాజారెడ్డి, కొనాల రామ చంద్ర శేఖర్ రెడ్డి, ద్వారంపూడి వీర నాగవేంకటరెడ్డి, కోనాల శ్రీనివాస రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## త్యాగం చేస్తున్నాం...,

**న్యాయమైన పరిహారం ఇప్పించండి, ఎన్ హెచ్ 365 బిబి బాధితులు విన్నపం**

**జీలుగుమిల్లి, డిసెంబర్-20, ప్రభాతవార్త:** మండల కేంద్రం జీలుగుమిల్లి నుండి కొవ్వూరు వరకు నిర్మించనున్న జాతీయ రహదారి 365 బిబి విస్తరణలో తమ ఇళ్లు దుకాణాలు సర్వం కోల్పోతున్నామని, తాము కోల్పోతున్న ఇళ్ళు, దుకాణాలకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన నియోజకవర్గ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజం స్థలానికి కేవలం రూ.600/- విలువ కట్టి మూడు రెట్లు ఇవ్వడం అన్యాయం అన్నారు. పక్కనే ఉన్న అశ్వారావుపేట, ఇటు తాడువాయిలో గజం రూ.2500/-, రూ.1800/-వరకు ఉందని అన్నారు. ఏజెన్సీ పేరుతో తమ స్థలాలకు తక్కువ రేటు ఇవ్వడం వల్ల తామంతా రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర తో వేరే చోట స్థలం కొందామన్న స్థలం రాదని తెలిపారు. ఇళ్ల .నిర్మాణాల విషయంలో కూడా న్యాయమైన ధర నిర్ణయించి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాధితులను ఉద్దేశించి గడ్డమణుగు రవికుమార్, ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ జాతీయ రహదారి బాధితుల సమస్యలను ఇప్పటికే జెసి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. మరోసారి జిల్లా కలెక్టర్ దృష్టికి బాధితుల సమస్యను విన్నవిస్తామని తెలిపారు. అంతేకాకుండా ఎన్ హెచ్ బాధితులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. ఎవరూ అధర్య పడొద్దని అందరికీ అండగా ఉంటామని తెలిపారు. తామంతా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో కొండపల్లి ప్రసాద్, యాంద్ర రాజేంద్ర, కక్కిరాల చక్రి, కక్కిరాల రాము, సాదు చెన్నారావు, మతంశెట్టి కిషోర్, కొప్పుల జగన్, కోరుకొండ సూరిబాబు, సత్యవరపు శ్రీను తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరపరాకు అంతరాయం.



**ముదినేపల్లి. డిసెంబర్ 20( ప్రభాతవార్త).:** నేడు ఉదయం 09:00 గంటల నుండి 11:00 గంటల వరకు విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణముగా 33/11 కె.వి చిగురుకోట సబ్ స్టేషన్ పరిధిలోని గృహ, వాణిజ్య మరియు ఆక్వా విద్యుత్ వినియోగదారులకు పైన చెప్పబడిన సమయములో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును అని ఆశకా అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు కావున ఆ యా గ్రామాల ప్రజలందరు సహకరించవలసిందిగా గుడివాడ డివిజన్ ఇంజనీర్ శ్రీ. జి. బి శ్రీనివాసరావు మరియు మండల అధికారులు తెలియజేసినారు.

అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని నరసాపురం మున్సిపల్ కమిషనర్ యం. అంజయ్య సిబ్బం దిని ఆదేశించారు. ఈరోజు తెల్లవారు జామున నరసాపురం పట్టణంలో పలు వార్డులను ఆయన సందర్శించి ఆయా వార్డుల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్ సచివాలయ సిబంది పాల్గొన్నారు ప్రభాతవార్త నరసాపురం



## పేద విద్యార్థులకు వాకర్స్ క్లబ్ ఆర్థిక సాయం



పోడూరు( పాలకొల్లు )డిసెంబర్-20, ప్రభాతవార్త: పేదరికం విద్యాభ్యాసానికి అడ్డంకి కాకూడదని, పేద విద్యార్థులకు ప్రభుత్వంతో పాటు సమాజం కూడా తోడ్పాటును అందించాలని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం మరియు ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు పేద విద్యార్థుల ఫీజు నిమిత్తం క్లబ్ సభ్యులు సమకూర్చిన రూ.15.00 వేలు శుక్రవారం కొత్త కుళాయి వద్ద వారికి అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, సలాది రామచంద్ర రావు, ధనాని శ్రీరామమూర్తి, క్లబ్ సభ్యులు నంబూరి గంగా పవన్, మేకా త్రిశూలపాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఉద్యోగుల ర్యాలీ



**ప్రభాతవార్త నరసాపురం :** నరసాపురం పట్టణం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా నర్సాపురం విద్యుత్ శాఖ ఈఈ కే మధు కుమార్ ఆధ్వర్యంలో నర్సాపురం సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ కరెంట్ ఆదా చేసి భావితరాలకు భరోసా ఇవ్వాలని అన్నారు. అనంతరం విద్యుత్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జనసేన వీర మహిళ తదితరులు పాల్గొన్నారు

## మండల గణిత దినోత్సవ వేడుక

కాళ్ల డిసెంబర్ 20 (ప్రభాతవార్త): ప్రతి విద్యార్థి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు. సీసలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్పెషల్ లో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన గోపి మూర్తి శ్రీనివాస రామానుజన్ యొక్క గొప్పతనాన్ని, నిత్యజీవితంలో గణితం యొక్క ఉపయోగాన్ని గురించి వివరించారు. ముందుగా అమరజీవి షేక్ సాబ్జీ ప్రథమ వర్ధంతి సందర్భంగా సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల విద్యాశాఖ అధికారి ఏ. రవీంద్ర మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు జరగడం ద్వారా విద్యార్థులలో ఆదర్శ భావాలు పొందుతాయని అన్నారు.

## కైకలూరులో మట్టి టిప్పర్లు కనపడకూడదు

**- ట్రాక్టర్లతో మాత్రమే మట్టి తోలాలి**

**- ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కామినేని**



కైకలూరు డిసెంబర్ 20 (ప్రభాతవార్త): కైకలూరు నియోజకవర్గంలో ట్రాక్టర్లతో మాత్రమే మట్టి తోలుకోవాలని టిప్పర్లు మాత్రం కనపడకూడదని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నందు సాయంత్రం ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మట్టి టిప్పర్ల మాఫియా పెట్రేగిపోయిందని, కూటమి ప్రభుత్వంలో మాఫియాకి స్వస్తి పలుకుతామన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని తెలుపుతూ టిప్పర్లతో మట్టి తోలకాలు తోలడం వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, చేసిన రోడ్లు శాశ్వతంగా ఉండాలంటే మట్టి టిప్పర్లు తిరగకూడదని పోలీస్ రెవెన్యూ వర్గాలకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. టిప్పర్ల తోలకం వలన ట్రాక్టర్ వాళ్ల జీవనోపాధి దెబ్బతింటుందని పేర్కొన్నారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కారమే సదస్సుల ధ్యేయం.

అత్తిలి - డిసెంబర్ 19 ( ప్రభాత వార్త ):రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని అత్తిలి తహసీల్దార్ దశిక వంశీ అన్నారు. అత్తిలి మండలం బల్లిపాడు గ్రామం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు 14 సమస్యలను అధికారులకు తెలియజేశారు. గ్రామ ప్రముఖులు , రెవెన్యూ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## భీమవరం డిపోలో కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు.




భీమవరం డిసెంబర్ 20 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఆర్ టి సి కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు కార్యక్రమాన్ని కలెక్టర్ నాగరాణి ,జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఎస్.పి అద్నాన్ నయిన్ అస్మి,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి ముఖ్య అతిదులుగా విచ్చేసి కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. కార్గో బుక్కింగ్ చేయు కస్టమర్స్ అందరికీ ది.20-12-2024 నుండి 19-01-2025 వరకూ కార్గో డోర్ డెలివరీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. కార్గో మాసోత్సవాలు కార్యక్రమంలో డి.పి.టీ.ఒ ఆఫీస్ ఎల్. ఒ, కార్గో డి.ఎం.ఇ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆరోగ్యము తోనే ఆనందమయ సమాజం.

నర్సాపురం.. ప్రభాతవార్త : నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం నియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నర్సాపురం నియోజకవర్గం కొత్తోట గ్రామానికి చెందిన రావి పెద్దిరాజు కు సీఎం రిలీఫ్ ఫండ్ (రూ. 1,64,733/-), నర్సాపురం పట్టణం 19వ వార్డు రాయపేట కు చెందిన అల్లం శ్రీనివాసరావు కు సీఎం రిలీఫ్ ఫండ్( రూ. 1,40,407/-) , శేరేపాలెం గ్రామానికి చెందిన దూసనపూడి వరలక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ (రూ. 40000/-) చెక్కులను అందించి ఆ కుటుంబాలకు అండగా ఉండటం జరిగింది. ఈ నిధులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడతాయని, లబ్ధిదారులను వారి కష్ట కాలంలో ప్రభుత్వం వారితో నిలబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణమస్తు పథకం కింద బంగారు నాణెం అందజేత



చాట్రాయి, డిసెంబర్ 20, ప్రభాతవార్త కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలో పనిచేసే పాల ఉత్పత్తిదారులకు కళ్యాణమస్తు పథకం కింద 20వేలు విలువచేసే బంగారు నాణ్యాన్ని అందిస్తున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ బొట్టు రామచంద్ర రావు అన్నారు. శుక్రవారం తిరువూరు క్లస్టర్ పరిధిలో నీ చాట్రాయి మండలం తుమ్మ గూడెం పాల సంఘం నందు పాల ఉత్పత్తిదారురాలు అయిన యర్రా విజయనిర్మల కుమార్తె మౌనిక వివాహము సందర్భంగా బంగారు నాణాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రవేశపెట్టిన కళ్యాణమస్తు పథకం ఒక వరమని చెప్పారు. కృష్ణ మిల్క్ యూనియన్ లో పాలు పోసిన వారికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆయన చెప్పారు. పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా సంఘం పనిచేస్తుందని చెప్పారు

## విద్యుత్ శాఖ ఆధ్వర్యాన భారీ ప్రదర్శన




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం పట్టణంలో భారీ ప్రదర్శన జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్డీవో ఎం.వి.రమణ పాల్గొన్నారు. సూర్య స్కూలు, జెడ్పీ హైస్కూలు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంధనం పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దాం స్థానిక బోసుబొమ్మ సెంటర్‌లో మానవహారం జరిగింది. విద్యార్థులు ప్ల కార్డులు చేతబూని ప్రదర్శనతో పాల్గొని నినాదాలు చేశారు.

## వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా సరిత



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా కీసర సరిత విజయభాస్కర్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు కేంద్ర కార్యాలయం నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత జగన్‌ను సరిత విజయభాస్కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏరియా ఆసుపత్రి వద్ద సిబ్బంది ధర్నా



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రి వద్ద ఆసుపత్రి శానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కూనపాముల విఘ్నేష్ మాట్లాడుతూ ఫస్ట్ అబ్జెక్టివ్ అనే ఏజెన్సీ కాంట్రాక్ట్ వ్యవస్థ నెల నెలా కార్మికులకు జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అసమర్థ కాంట్రాక్ట్ ఏజెన్సీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు జంపన వెంకటరమణరాజు, కంతేటి వెంకట్రావు, బొక్కా శ్రీనివాస్, ఏరియా ఆసుపత్రి అధ్యక్షుడు దయామణి, మేరీ ప్రభావతి, వేముల రాజు, సంజీవరావు శ్రీను, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కారమే సదస్సుల ధ్యేయం



అత్తిలి - డిసెంబర్ 20 ( ప్రభాత వార్త ):రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని అత్తిలి తహసీల్దార్ దశిక వంశీ అన్నారు. అత్తిలి మండలం బల్లిపాడు గ్రామం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు 14 సమస్యలను అధికారులకు తెలియజేశారు. గ్రామ ప్రముఖులు , రెవెన్యూ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.


**కెనరా బ్యాంక్ Canara Bank**

**శివదేవుని చిక్కాల బ్రాంచ్ (13825)**
హెచ్.నెం. 1/45, సుబ్బరాజు కాంప్లెక్స్
పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా-534245

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1. శ్రీ వాకాడ కృష్ణా రావు (ఋణగ్రహీత), తండ్రి: వాకాడ సింహాచలం, డి.నెం. 19-10-29, రెడ్డి కాలనీ, సెయింట్ ఆన్స్ స్కూల్ దగ్గర, భీమవరం, పిన్ కోడ్ -534201.
2. శ్రీ కరణం గోవింద రావు (హామీదారు), తండ్రి: శివాజీ గణేష్, ఫ్లాట్ నెం. 101, విజయ రత్న రెసిడెన్సీ, ప్రశాంతి నగర్, శివాజీపాలెం, విశాఖపట్నం-530017.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, శివదేవుని చిక్కాల బ్రాంచ్ నుండి శ్రీ వాకాడ కృష్ణా రావు, తండ్రి: వాకాడ సింహాచలం గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| సింగ్ మార్టిగేజ్ లోన్ అకౌంట్ నెం. 38257830000026 | రూ. 12,00,000/- తేది: 04-02-2016 | రూ. 3,91,448.16 | 11.80% per annum |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 29-11-2024 న నిరర్థక అస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 3,91,448.16 (అక్షరాల మూడు లక్షల తొంభై ఒక్క వేల నాలుగు వందల నలభై ఎనిమిది రూపాయలు మరియు పదహారు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, సుబ్బారెడ్డి కాలనీ, ఆర్‌యస్ నెం. 492/9, 7, డి.నెం. 19-26-2/2 నందు 267 చ॥గ॥ల స్థలంతో పాటు ఆర్‌సీసీ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు: ఉత్తరం: లేఅవుట్ రోడ్డు, దక్షిణం: అప్పన్న విజయలక్ష్మీ యొక్క భూమి, పడమర: రామనాధం సాయి వర లక్ష్మి కుసుమ కుమారి యొక్క భూమి, తూర్పు: ముచ్చర్ల శాత అబ్బాయి యొక్క భూమి. టైటిల్ హోల్డర్: శ్రీ వాకాడ కృష్ణా రావు

తేది:03-12-2024, ప్రదేశం: భీమవరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ



(ప్రభాతవార్త నరసాపురం: (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ) ఆధ్వర్యంలో ఈరోజు ప్రారంభమైన కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాల్లో భాగంగా నరసాపురం శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ శ్రీ బొమ్మిడి నాయకర్ గారికి మొదటి డోర్ డెలివరీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డెలివరీ పార్సిల్ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి మరియు డిపో బుకింగ్ ఇంచార్జ్ వర్మ కలిసి పాల్గొని, డోర్ డెలివరీ మాసోత్సవాల ప్రధాన లక్ష్యం, ప్రయోజనాలు, మరియు ప్రజలకి అందించే సౌకర్యాలను వివరించారు. ఈ మాసోత్సవాల ద్వారా APSRTC కార్గో సేవలను మరింత ప్రజలకి దగ్గరచేసి, వేగవంతమైన మరియు సౌకర్యవంతమైన సేవలందించేందుకు కట్టుబడి ఉందని ప్రకటించారు.

## మావుళ్ళమ్మకు బంగారం



భీమవరం డిసెంబర్ 20 ప్రభాతావార్త : శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి శుక్రవారం గొల్లవానితిప్ప కి చెందిన కొప్పర్తి వెంకట సత్యనారాయణ నాగరాణి దంపతులు 8 గ్రాముల బంగారం, హైదరాబాద్ కి చెందిన ఎన్. ప్రశాంత్ నాయుడు రెండు గ్రాముల బంగారం విరాళంగా అందిం రు. ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ వీరికి పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందచేసారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ప్రసాదాలు శేషవస్త్రం అందించారు.

## గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో

**నిరస్రాయులకు అల్పాహారం,దుప్పట్లు పంపిణీ**



ఏలూరు టౌన్, (ప్రభాత వార్త): గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ డొనేషన్స్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది నిరస్రాయులకు అల్పాహారం, దుప్పట్లను పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన అల్పాహార పదార్థాలను స్వయంగా వారికి అందించి సంతృప్తితో ఆనందం వ్యక్తం చేశారు. అనునిత్యం బిక్షటన చేసే ఈ శీతాకాల సమయంలో చలికి ఎంతో ఇబ్బంది పడుతున్న వయో వృద్ధులు, మహిళలకు అల్పాహారం, దుప్పట్లను గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మధు, యర్రా జయదాస్ మరియు సంఘ సభ్యులు మంగళవారం అందజేశారు.

## ఏలూరు డివిజన్ ఇరిగేషన్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

**క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్**



ఏలూరు టౌన్, డిసెంబర్ 20,(ప్రభాత వార్త) : ఏలూరు డివిజన్ ఇరిగేషన్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిలకలపూడి దేవప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విచ్చేసిన అధికారులకు పూల బొకే అందించి స్వాగతంతో ఆసీనులను చేశారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలను గత కొన్ని సంవత్సరాలుగా అధికారులు, కార్యాలయ సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు కుటుంబ సభ్యులతో తరలివచ్చి ఏసుక్రీస్తు జన్మదిన సుమధుర స్తుతి గీతాలు ఆలపించి దేవుని ఆరాధించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్ క్రిస్మస్ సందేశాన్ని అందించి విచ్చేసిన అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి పలువురు సిబ్బంది ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసు కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ సతీష్ కుమార్, ఎన్జీ సంఘ నాయకులు దేవరకొండ వెంకటేశ్వర్లు, ఏలూరు జిల్లా బిజెపి నాయకులు కారంకి శ్రీనివాస్ గౌడ్, పాస్టర్ విజయకుమార్, డి ఈఈ లు సీతారాం,సుజాత, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తణుకు మహిళా కళాశాలలో ఇగ్నైట్ -2024



తణుకు, డిసెంబర్ 20 (ప్రభాత వార్త): తణుకు కొండేపాటి సరోజినిదేవి (ఎస్కేఎస్డీ) మహిళా కళాశాలలో ఇగ్నైట్-2024 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గణితశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, కంప్యూటర్స్, గణాంకశాస్త్రం విభాగాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి 175 మంది, ఎస్కేఎస్డీ కళాశాల నుంచి 360 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ యు.లక్ష్మిసుందరీబాయి తెలిపారు.

## ముగిసిన ఇంధన పొదుపు వారోత్సవాలు - విజేతలకు పురస్కారం



తణుకు, డిసెంబర్ 20 (ప్రభాత వార్త): తణుకు విద్యుత్ శాఖ కార్యాలయంలో జరుగుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. తణుకు విద్యుత్ శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం విజేతలకు తాడేపల్లిగూడెం డీఈ కె.నర్సింహమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థి దశలోనే ఇంధన పొదుపును అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ పి.శ్రీనివాస్, ఏఈలు డి.సాధిక్, ఎం.జాన్సన్, ఎస్వీ రమణమూర్తి, నిర్వహకులు ఎ.బాలకృష్ణ కె.రవీంద్ర, కె.సతీష్, పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నరసాపురం బార్ అసోసియేషన్ లో శుక్రవారం రాత్రి క్రిస్మస్ వేడుకలను అత్యంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. న్యాయమూర్తులు న్యాయవాదులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ కార్యదర్శి రంపా పుల్లాజీ ఉపాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ సీనియర్ న్యాయవాదులుపాల్గొన్నారు. చదరవాడ జ్ఞాన ప్రకాష్ రంజిత్ సోడా దాసి శ్రీధర్ జే దాస్ కెనడి తదితరులు క్రిస్మస్ వేడుక నిర్వహించారు. డిసెంబర్ 20 (ప్రభాత వార్త):






## అమిత్‌షా రాజీనామా చేయాలి - తణుకు న్యాయవాదులు రాస్తారోకో




తణుకు, డిసెంబర్ 20 (ప్రభాత వార్త): డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి డిమాండ్ చేశారు. పార్లమెంటులో అంబేద్కర్‌పై అవమానకరంగా మాట్లాడినందుకు నిరసనగా శుక్రవారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తణుకు రాష్ట్రపతి రోడ్డులో రాస్తారోకో నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కామన మునిస్వామి మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు వారోత్సవాలను జరుపుకొంటున్న సందర్భంలో రాజ్యసభలో చర్చ జరుగుతున్న తరుణంలో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. ఈ దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్‌ను అవమానం చేయడమంటే దేశ ప్రజలను అవమానం చేయడమే అవుతుందని, ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీయడమేనని మునిస్వామి అన్నారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తన పదవికి రాజీనామా చేసి స్వచ్ఛందంగా తప్పుకోవాలని మునిస్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూరంపూడి కామేష్, ట్రెజరర్ హెచ్.నాగార్జునదాసు, న్యాయవాదులు జి.అంబేద్కర్, పొట్ల సురేష్, బి.బి.విక్టర్‌బాబు, చింతపల్లి నాగేశ్వరరావు, ఎం.శ్యాం, జంగం వెంకటేశ్వరరావు, పిల్లి రవికుమార్, వేంద్ర రవి, కె.వెంకట్రావు, చిట్టి మోషే, ఐ.వెంకటేశ్వరరావు, కె.వెంకట్రావు, మేడపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యుజే ఎఫ్ ఏలూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ గా వి. జయరాం ఏకగ్రీవ ఎన్నిక

**జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కు నియోజకవర్గానికి పది వేలు అందిస్తామని హామీ**



**ఏలూరు టౌన్, డిసెంబర్ 20,ప్రభాత వార్త :** ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం ఏలూరులో నిర్వహించారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ డబ్ల్యు జె ఎఫ్ ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ మన సంఘంలో ఎవరికి కష్టం వచ్చినా సంఘాలకు అతీతంగా ఐక్యమత్యంతో జర్నలిస్టుల కోసం నిలబడాల్సిందేనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు ప్రమాదం పొంచి ఉందని సంఘటితంగా పోరాడి వాటిని ఛేదించే దిశగా అందరం కలిసికట్టుగా ఉండాలన్నారు. అనంతరం ఏపీడబ్ల్యుజేఎఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘంలో మరియు ఏ ఇతర సంఘంలో ఏ జర్నలిస్ట్ అనారోగ్యానికి గురైన,ప్రమాదవశాత్తు, అంగవైకల్యమైన, మరణించిన తగిన విధంగా ఆర్థిక సహాయం చేసేందుకు ముందుండాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఒక ప్రత్యేకమైన నిధిని ఏర్పాటు చేసుకోవాలని ఆ ఫండ్ ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఉపయోగపడతాయని సూచించారు. ముందుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ తన వంతుగా వేయ్యి రూపాయలను ప్రకటించి అందించారు. ఈ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఏలూరు నియోజకవర్గం నుండి నూతనంగా ఎన్నికైన వి జయరాం పది వేలు రూపాయలు ప్రకటించగా, జంగారెడ్డిగూడెం నియోజకవర్గం నుండి పది వేలు, దెందులూరు నియోజకవర్గం నుండి పదివేలు, గోపాలపురం నియోజకవర్గం నుండి పదివేలు ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులు యర్రా జయదాస్ ప్రతిపాదించిన జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ అంశం పై లేవనెత్తగా 15 నిమిషాల్లో సుమారు 50 వేల రూపాయలు పలు నియోజకవర్గాల నుండి ప్రకటించడం అందరూ హర్షధ్వనాతో అభినందించారు. అనంతరం ఏలూరు నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏలూరు నియోజకవర్గ అధ్యక్షులుగా వీరఘట్టం జయరాం, ఉపాధ్యక్షులుగా పిల్లి మిల్టన్ ప్రతాప్, కార్యదర్శిగా డి. దొరబాబు, జాయింట్ సెక్రటరీగా ఇ సజ్జి మ్యాచస్, సి. హెచ్ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చదలవాడ. ప్రతాప్ కుమార్, మెంబర్లు గా జి. ప్రదీప్ కుమార్ శామ్యూల్ ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కమిటీని దుస్సాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె శంకర్రావు, స్టేట్ కమిటీ మెంబర్ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కె బాల సౌరి, జిల్లా అధ్యక్షులు జబీర్, కార్యదర్శి వై హరీష్, ఉపాధ్యక్షులు కె సోమశేఖర్, యర్రా జయదాస్,దెందులూరు కమిటీ సభ్యులు అధ్యక్షులు తిలారపు రుషీరావు, ప్రధాన కార్యదర్శి తోట వెంకట్రావు, కోశాధికారి దరిసి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పి కళ్యాణ్, సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిర్రికి గడ్డగుణుగు కృతజ్ఞతలు..,



**జీలుగుమిల్లి, డిసెంబర్-20, ప్రభాతవార్త:** జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గ అధికార ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి గడ్డగుణుగు రవికుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించినందుకు తన కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## ఇంటి లబ్ధిదారులతో అవగాహన సమావేశం



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలం చక్రదేవరపల్లి గ్రామంలో స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఇంటి స్థలం ఉండి నూతన గృహాల నిర్మాణానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, కాలనీలు మంజూరు అవుతాయన్నారు. హౌసింగ్ ఏఈ సందీప్ మాట్లాడుతూ నూతన గృహాల నిర్మాణం కోసం కావలసిన డాక్యుమెంట్లు గురించి వివరించారు. హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఫాజిల్, వెల్ఫేర్ అసిస్టెంట్ సూర్యకిరణ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆలీ, వైట్ల ఆంజనేయులు, నులకాని వాసు, బేతి వెంకటరమణ, యడ్ల చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఛాంబర్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగంలో ఉద్యోగ అవకాశాల పై అవగాహన సదస్సు



ప్రభాతవార్త పాలకొల్లు :స్థానిక బి ఆర్ ఆర్ అండ్ జికెఆర్ చాంబర్స్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో 20-12-2024 న రసాయన శాస్త్ర విభాగంలో ఉద్యోగాల అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ బి. జగన్మోహన్ రెడ్డి, చైర్మన్, బి ఓ ఎస్, రసాయన శాస్త్ర విభాగ పతి, ఆదికవి నన్నయ యూనివర్సిటీ విచ్చేశారు. ఛాంబర్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిని సదస్సుకు పరిచయం చేస్తూ నేటి కాలంలో అబ్బాయిలు అమ్మాయిలు కూడా ఉద్యోగాలు చేసే విధంగా తగిన నైపుణ్యాలను కలిగి ఉండాలని తెలియజేశారు.

## ఉచితంగా మందులు పంపిణి



కాళ్ల డిసెంబర్ 20(ప్రభాతవార్త) :నెలలో ఒక రోజు మానసిక వైద్యులు మన హాస్పిటల్లో మానసిక రోగులను చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణి చేస్తారని వైద్యాధికారి సరాబు సునీల్ తెలిపారు. జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మానసిక వ్యాధుల ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. భీమవరం ఏరియా హాస్పిటల్ మానసిక వైద్య నిపుణులు డా. టి .శంకర్ మానసిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్య అధికారి డా సరాబు సునీల్ మాట్లాడుతూ మండలం లోని వివిధ గ్రామాలలో ఎవరైనా మానసిక రోగులు ఉన్నట్లయితే గ్రామాలలో పని చేసే మా సిబ్బందికి తెలియపరచవలసినదిగా ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు.

# స్క్రీన్ ప్రెజెన్స్ ఉన్న ఆర్టిస్ట్ రామ్ చరణ్ : డైరెక్టర్ శంకర్


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఎస్.శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన గేమ్ చేంజర్ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో రామ్‌చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్



బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో దర్శకుడు శంకర్ కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రానికి, ఆ పాత్రకు రామ్ చరణ్‌ను ఎంపిక చేసుకోవ డానికి గల కారణాన్ని శంకర్ వివరించారు. శంకర్ ఏం చెప్పారంటే, రిలీజ్‌కి ముందే ఈ సినిమా చేయాలని రామ్ చరణ్ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో రామ్ చరణ్ నటిస్తే బాగుంటుందని దిల్ రాజు భావించారు. నాకు కూడా అదే పర్‌ఫెక్ట్ ఛాయిస్ అనిపించింది. నా కథలు యూనివర్సల్ అప్పీల్ ఉంటుంది. కాబట్టి ఓ పెద్ద హీరో అయిన బాగుంటుందని అనుకుని రామ్ చరణ్‌తో ప్రయాణం ప్రారంభించాం. రామ్‌చరణ్‌ని చూస్తే.. లోలోపల ఏదో తెలియని శక్తిని కంట్రోల్ చేసి పెట్టుకుంటున్నట్టుగా అనిపిస్తుంది. టైం, సందర్భంగా వచ్చినప్పుడు ఆ శక్తి విస్ఫోటనం చెందుతుందా? అన్నట్టుగా ఉంటుంది. డీప్ పెర్ఫార్మెన్స్ ఇవ్వగల గొప్ప ఆర్టిస్ట్. మంచి స్క్రీన్ ప్రెజెన్స్ ఉన్న రామ్ చరణ్ ఎలాంటి సీన్ అయినా అద్భుతంగా, అందంగా హ్యాండిల్ చేస్తారు అని తెలిపారు. అవినీతి రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేసే ఐఏఎస్ అధికారిగా రామ్ చరణ్ కనిపించనున్నారు. టీజర్‌లో రకరకాల గెటప్స్, డిఫరెంట్ లుక్స్‌లో ఉన్న రామ్ చరణ్‌ను చూపించారు. రాజకీయ అంశాలతో ముడిపడి ఉన్న హైఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలతో సినిమా అద్భుతంగా ఉండబోతోందని అర్థం అవుతోంది. రామ్ చరణ్‌తో పాటు గేమ్ ఛేంజర్‌లో కియారా అద్వానీ, ఎస్ జె సూర్య, సముద్ర ఖని, అంజలి, నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ప్రస్తుతం ఈ చిత్రం లోని జరగండి, రా మచ్చా, జానా హైరాన్ సా పాటలు చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. నాలుగో పాట అయిన దోప్ డిసెంబర్ 22న విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన దోప్ ప్రోమో అందరినీ మెప్పించింది. థమన్ అద్భుతమైన సంగీతం, తిరునావుక్కరసు సినిమాటో గ్రఫీ, శంకర్ మేకింగ్‌తో గేమ్ చేంజర్ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచేట్టుందని అంతా ఫిక్స్ అయ్యారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ పతాకాలపై దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈ సినిమా జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'సంక్రాంతికి వస్తున్నాం' స్పెషల్ సింగిల్ 'మీనూ' ప్రోమో రిలీజ్

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్టైనర్ సంక్రాంతికి వస్తున్నాం ఎక్సటెన్సీవ్ ప్రమోషన్లతో ఇప్పటికే స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసి ఆడియన్స్ దృష్టిని ఆకర్షించింది. ఇందులో వెంకటేష్ ఎక్స్ కాప్ పాత్రలో, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షిచౌదరి అతని ఎక్స్ లవర్‌గా కనిపించనున్నారు. బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ సింగిల్ గోదారి గట్టు, గ్లోబల్ టాప్ 20 వీడియోల లిస్టులోకి ఎంటరైయింది. సెకండ్ సింగిల్ మీను ప్రోమో వెంకటేష్ పుట్టినరోజున విడుదలై ఫుల్ కోసం కోసం ఉత్సాహాన్ని రేకెత్తించింది, ఫుల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఇన్స్టంట్‌గా కనెక్ట్ అయ్యే మరో మెస్మరైజింగ్ నెంబర్‌ని భీమ్స్ కంపోజ్ చేశారు. భార్య పాత్ర పోషించిన ఐశ్వర్య రాజేష్‌తో తన ప్రేమ కథను వెంకటేష్ వివరిస్తున్నట్లు ఈ పాట చిత్రీకరించారు. పోలీస్ అకాడమీలో ట్రైనర్‌గా పనిచేస్తున్నప్పుడు, అతను తన ట్రైనీ మీనాక్షితో ప్రేమలో పడతాడు. వారు వివిధ ప్రదేశాలను సందర్శిస్తారు, కలిసి కొన్ని మంచి క్షణాలను పంచుకుంటారు. వారి సాన్నిహిత్యం ఉన్నప్పటికీ, అతను ఆమెను ముద్దు పెట్టుకోకుండా తప్పించుకుంటాడు, తన మొదటి ముద్దు తన భార్యతో మాత్రమే అని రివిల్ చేస్తాడు. వెంకటేష్ మీనాక్షిని ముద్దుపెట్టుకునే అవకాశాన్ని పొందిన ఇంటెన్స్ మూమెంట్‌తో సాంగ్‌లో చాలా బ్యూటీఫుల్ మూమెంట్స్ ఉన్నాయి. ఈ పాటకు అనంత శ్రీరామ్ బ్యూటీఫుల్ లిరిక్స్ రాశారు. ప్రణవి ఆచార్యతో కలిసి భీమ్స్ అద్భుతంగా పాడారు. వెంకటేష్, మీనాక్షితో పాటు ఐశ్వర్యతో లవ్లీ కెమిస్ట్రీని పంచుకున్నారు. ఈ పాటకు భాను మాస్టర్ కొరియోగ్రాఫర్. తప్పకుండా ఈ పాట కూడా స్మాషింగ్ హిట్ అవుతుంది. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, జుగి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో డీవోపీ: సమీర్ రెడ్డి ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి వెంకట్ విఎఫ్ఎక్స్: నరేంద్ర లోగిసా, పీఆర్వో: వంశీ శేఖర్, డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్: నాని.



# 'దిల్‌రుబా' టైటిల్ ఖరారు

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం కొత్త చిత్రానికి దిల్ రుబా అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దిల్‌రుబా చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. దిల్ రూబా సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఈ పోస్టర్‌లో కిరణ్ అబ్బవరం యూనిక్ స్టైల్, యాటిట్యూడ్‌తో కనిపిస్తున్నారు. హిస్ లవ్, హిస్ యాంగర్ అనే కొటేషన్ కిరణ్ అబ్బవరం క్యారెక్టర్‌ను రిఫ్లెక్ట్ చేస్తోంది. లవ్, రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దిల్‌రుబా సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది. ఈ చిత్రానికి సామ్ సీఎస్ సంగీతాన్ని అందిస్తుండగా, డానియేల్ విశ్వాస్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కేఎల్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. క సూపర్ హిట్ తర్వాత కిరణ్‌అబ్బవరం చేస్తున్న చిత్రంగా దిల్‌రుబాపై హై ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. ఈ సినిమాను ఫిబ్రవరిలో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, రుక్సర్ థిల్లాన్, తదితరులు. టెక్నికల్ టీమ్: పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) దుడ్డి శ్రీను. ఎడిటర్: ప్రవీణ్.కేఎల్, సినిమాటోగ్రఫీ: డానియేల్ విశ్వాస్, మ్యూజిక్: సామ్ సీఎస్, నిర్మాతలు: రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ.



# 'మోగ్లీ 2025' గ్రాండ్ లాంచ్

తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డును గెలుచుకుని యంగెస్ట్ దర్శకుడిగా గుర్తింపు పొందిన సందీప్ రాజ్ మరో ఎమోషనల్ రిచ్ స్టోరీతో రాబోతున్నారు. మోగ్లీ 2025 టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో తన చార్మ్ అండ్ డ్యాన్స్ మూవ్స్‌తో అలరించిన రోషన్ కనకాల హీరోగా నటిస్తున్నారు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కాంటెంపరరీ లవ్ స్టోరీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్ నిర్మించనున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా డెబ్యుటెంట్ సాక్షిసాగర్ మదోల్కర్ నటిస్తున్నారు. మోగ్లీ 2025 మూవీ పూజా కార్యక్రమాలతో గ్రాండ్ లాంచ్ అయింది. రోషన్ కనకాల, సాక్షిసాగర్ మదోల్కర్‌లపై చిత్రీకరించిన ముహూర్తం సన్నివేశానికి సందీప్ రెడ్డి వంగా క్లాప్ ఇచ్చారు, దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కెమెరా స్విచాన్ చేశారు. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ స్క్రిప్ట్‌ను దర్శకుడికి అందజేశారు. వచ్చే నెలలో రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించేం దుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. రోషన్ కనకాల ఛార్మింగ్‌గా కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చింది. మోగ్లీ 2025 టైటిల్‌కు



కూడా అద్భుత మైన స్పందన వచ్చింది. మోగ్లీ 2025కి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. కలర్ ఫోటో కు సక్సెస్ ఫుల్ సౌండ్‌ట్రాక్స్ అందించిన కాల భైరవ సంగీతం సమకూర్చనున్నారు. బాహుబలి 1అండ్2, ఆర్‌ఆర్‌ఆర్ వంటి భారీ బ్లాక్‌బస్టర్‌లలో చీఫ్ అసోసియేట్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన రామ మారుతి ఎమ్ సినిమా టోగ్రఫీని నిర్వహిస్తున్నారు. కలర్ ఫోటో, మేజర్, అప్ కమింగ్ గూడాచారి 2 చిత్రాలకు పని చేసిన పవన్ కళ్యాణ్ ఎడిటర్. మోగ్లీ 2025 చిత్రాన్ని 2025 వేసవిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.తారాగణం: రోషన్ కనకాల, సాక్షి సాగర్ మడోల్కర్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సందీప్‌రాజ్, నిర్మాత: టీజీ విశ్వ ప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సంగీతం: కాల భైరవ, డిఓపి: రామ మారుతి ఎం, ఎడిటర్: పవన్ కళ్యాణ్ పీఆర్వో: వంశీ శేఖర్.

# 'ఎన్‌కెఆర్ 21' శరవేగంగా షూటింగ్

నందమూరి కళ్యాణ్ రామ్ అప్ కమింగ్ యాక్షన్ థ్రిల్లర్ ఎన్‌కెఆర్21 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ హైఆక్టేన్ మూవీ యాక్షన్, ఎమోషనల్ డెప్త్ బ్లెండ్‌తో ఉండబోతోంది. ముప్పావెంకయ్య చౌదరి సమర్పణలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్న ఎన్‌కెఆర్ 21 ప్రేక్షకులకు థ్రిల్లింగ్ రైడ్ ఇవ్వబోతోంది. పుట్టినరోజును పురస్కరించుకుని ఈచిత్రంతో టాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్న సోహైల్ ఖాన్ ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. స్టన్నింగ్ పోస్టర్‌లో సోహైల్ ఖాన్ బ్లాండ్ అండ్ బ్లాక్‌లో గ్లాసెస్ ధరించి స్టైలిష్ పవర్ ఫుల్ ప్రెజెన్స్‌తో కనిపించారు. ఈవిల్డోర్‌గా అతని పాత్ర హైలైట్‌గా ఉంటుంది. ముఖ్యంగా హీరోతో పేస్ అఫ్ రివర్టింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో జరుగుతుండగా, కళ్యాణ్ రామ్ షూటింగ్‌లో పాల్గొంటున్నారు. విజయశాంతి కీలక పాత్రలో నటిస్తుండగా, శ్రీకాంత్, సాయి మంజేరకర్, యానిమల్ పృథ్వీరాజ్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రామ్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్ కాగా, అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్, శ్రీకాంత్ విస్సా స్క్రీన్ ప్లే అందించారు. నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయ శాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ తదితరులు. సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్‌బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ ప్రసాద్, బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్‌ఆర్ట్స్, ఎడిటర్:తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్యచౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మకడలి, యాక్షన్:రామకృష్ణ, పీటర్ హెయిన్, పీఆర్వో: వంశీ శేఖర్.




# కాశీలో 'తండేల్' శివ శక్తి పాట లాంచ్

యువ సామ్రాట్ నాగ చైతన్య హైలీ యాంటిసిపేటెడ్ మూవీ తండేల్. చందూమొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ సాయి పల్లవి కథానాయికగా నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు, ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి ఇప్పటికే 30ఎం ప్లస్ వ్యూస్‌తో అన్ని మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో ఉంది. మూవీ సెకండ్ సింగిల్ శివశక్తిని డిసెంబర్ 22న కాశీలోని డివైన్ ఘాట్స్‌లో లాంచ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. శ్రీకాకుళం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, పురాతన శ్రీ ముఖలింగం శివాలయాన్ని ప్రతిబింబించే ఈ పాట సంగీతపరంగా, విజువల్‌గా అద్భుతంగా వుండబోతోంది. పండుగను అత్యంత వైభవంగా జరుపుకునే అనుభూతిని అందిస్తామని మేకర్స్ వాగ్దానం చేశారు. ఈ జాతర పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. శివ శక్తికి సంబంధించిన పోస్టర్ నాగ చైతన్య, సాయి పల్లవి పవర్ ఫుల్ శివ శక్తి ఫోజ్‌లో కనిపించడం ఆకట్టుకుంది. చుట్టూ పెద్ద సంఖ్యలో జనసమూహం, వారి సంప్రదాయ వస్త్రధారణ జాతర ఉత్సాహపూరిత వాతావరణం పాట యొక్క ఆధ్యాత్మిక ఇతివృత్తానికి జీవం పోస్తాయి. ఈ పాటను భారీ బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్‌లో చిత్రీకరించారు, ఇది ఇప్పటివరకు నాగ చైతన్య కు మోస్ట్ ఎక్సపెన్సీవ్ ట్రాక్‌గా నిలిచింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించగా, షామ్‌దత్ సినిమాటోగ్రఫీని నిర్వహించారు. నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్‌గా పని చేస్తున్నారు.శ్రీనాగేంద్ర తంగల ఆర్ట్ డైరెక్టర్. తండేల్ ఫిబ్రవరి 7నగ్రాండ్‌గా విడుదల కానుంది. తారాగణం: నాగ చైతన్య, సాయి పల్లవి, రచన, దర్శకత్వం: చందూ మొండేటి.



# 'కిల్లర్' సెకండ్ షెడ్యూల్ కంప్లీట్

శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్ వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సైఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మరో ఇద్దరు హీరోలుగా విశాల్ రాజ్, గౌతమ్ యాక్ట్ చేస్తున్నారు. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్‌లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమా సెకండ్ షెడ్యూల్ పూర్తిచేశారు. రామెజీ ఫిలిం సిటీ, వికారాబాద్ ఫారెస్ట్ ఏరియా, హైదరాబాద్‌లో ఈ షెడ్యూల్ చిత్రీకరణ జరిపారు. సెకండ్ షెడ్యూల్ లో హీరో పూర్వాజ్, హీరోయిన్ జ్యోతి పూర్వజ్ మరో ఇద్దరు హీరోలు విశాల్ రాజ్, గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో, దర్శకుడు పూర్వాజ్ మాట్లాడుతూ, కిల్లర్ సినిమా ఔట్ పుట్ మేము అనుకున్నట్లే బాగా వస్తోంది. లవ్, రొమాన్స్, ప్రతీకారం, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో మా సినిమాను రూపొందిస్తున్నాం. ఎ మాస్టర్ పీస్ సినిమాతో పాటు మా సంస్థలో వస్తున్న చిత్రంగా కిల్లర్ మూవీపై ఉన్న అంచనాలను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా సినిమాను చిత్రీకరిస్తున్నాం. త్వరలోనే షూటింగ్ కంప్లీట్ చేసి చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తాం. సైఫై యాక్షన్ థ్రిల్లర్‌గా కిల్లర్ ఒక స్పెషల్ మూవీగా మీకు గుర్తుండిపోతుంది అన్నారు. నటీనటులు: జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, విశాల్ రాజ్, గౌతమ్ తదితరులు.




# 'శంబాల' రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం

ప్రస్తుతం మేకర్లు అంతా ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు. ఆ నూతన ప్రపంచంలోకి ఆడియెన్స్‌ను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లేలా శంబాల చిత్రాన్ని తీస్తున్నారు. డిఫరెంట్ సబ్జెక్టులతో ప్రయోగాలు చేస్తున్న ఆది సాయి కుమార్ హీరోగా.. ఏ యాడ్ ఇన్ఫినిటమ్ ఫేమ్ డైరెక్టర్ యుగంధర్ ముని తెరకెక్కిస్తున్న చిత్రం శంబాల. శంబాల చిత్రంలో ఆది సాయి కుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభం అయింది. ఈ చిత్రంలో ఆది సాయి కుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటించను న్నారు. సూర్య 45వ చిత్రంలో భాగమైన శ్వాసిక కీలక పాత్ర పోషిస్తుండగా.. రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇండియన్ స్క్రీన్ మీద ఇది వరకెన్నడూ టచ్ చేయని పాయింట్, కథతో ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో ఫిల్మ్ మేకింగ్‌లో శిక్షణ పొందిన యుగంధర్ ముని హాలీవుడ్ స్థాయి నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకుని హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో శంబాల చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి ఖర్చులకు రాజీ పడకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ముఖ్యంగా విజువల్స్, సాంకేతికత అత్యున్నత స్థాయిలో ఉండేలా చూసుకుంటున్నారు. ఈ చిత్రానికి భారతీయ సంగీత విద్వాంసుడు శ్రీరామ్ మద్దూరి సంగీతాన్ని అందించనున్నారు. డ్యూన్, ఇన్‌సెప్షన్, బ్యాట్ మాన్, డంకిర్క్ వంటి చిత్రాలకు ప్రసిద్ధి చెందిన హన్స్ జిమ్మర్ వంటి ప్రముఖ హాలీవుడ్ స్వరకర్తలతో శ్రీరామ్ మద్దూరి కలిసి పని చేశారు. నేపథ్య సంగీతంలోనూ కొత్త మార్క్ క్రియేట్ చేయనున్నారు. త్వరలోనే మిగిలిన వివరాలను చిత్ర యూనిట్ ప్రకటించనుంది.





## స్పెర్మ్‌తో ఫేషియల్..



ఛీ.. ఏంటిదీ... వినడానికే చాలా ఇబ్బందిగా ఉంది కదూ! ఈమధ్య ఓ టీవీ షోలో హాలీవుడ్ అందాల నటి కిమ్కర్దాషియాన్...నా చర్మ సౌందర్య రహస్యం స్పెర్మ్ ఫేషియల్ అని చెప్పినప్పుడు అందరూ అలానే నోరెళ్లబెట్టారు. ఇంతకీ ఆ స్పెర్ము ఎక్కడినుంచి సేకరిస్తారో తెలుసా... ప్రత్యేకంగా పెంచిన సాల్మన్ చేపల నుంచి, వాటి వీర్యంతోనూ, అందులోంచి సేకరించిన ఎన్ఎతోనూ రకరకాల సౌందర్యోత్పత్తుల్నీ తయారు చేస్తున్నారు. చర్మాన్ని బిగుతుగానూ, యవ్వనంగానూ మార్చడానికి పలు రసాయనాలతో చేసే బొటాక్స్ ఇంజక్షన్లను వాడుతుంటారు చాలామంది. అయితే ఈ స్పెర్మ్ ఫేషియల్స్, ఫిల్లర్స్ ఇప్పుడు ఆ బొటాక్స్‌కు "ప్రత్యామ్నాయంగా మారాయట. మనదేశంలో కూడా అందుబాటులో ఉన్న ఈ ఫేషియల్ ధర యాభై వేలకు పైమాటే మరి. □

## తొలి తెలుగు మహిళా క్యాస్టింగ్ డైరెక్టర్



కొన్ని వృత్తులు, ఉద్యోగాలు అమ్మాయిలకు అస్సలు సెట్ కావు అంటుంటారు. కానీ అలాంటి దాన్నే ఎంచుకుని, తనేంటో నిరూపించుకున్నారు పుష్పా భాస్కర్. తెలుగు పరిశ్రమలో తొలి మహిళా క్యాస్టింగ్ డైరెక్టర్ ఆమె. ఈ రంగంలోకి వచ్చే కొత్త నటీనటులకు తమని తాము ఎలా ప్రెజెంట్ చేసుకోవాలో శిక్షణనీ అందిస్తున్నారు. ఆమె గూర్చి తెలుసుకుందాం. నటన... కొందరికి సహజంగానే వస్తుంది. శిక్షణతో నటిస్తారు ఇంకొందరు. కానీ వాళ్లందరిలో చాలామందికి ఆడిషన్ ఎలా ఇవ్వాలో తెలియదు. ఆత్మవిశ్వాసం ఎక్కువైనా తక్కువైనా కష్టమే. దాంతో సెలెక్ట్ అవ్వక నిరాశతో వెనుతిరుగుతారు. వీళ్లలో ఊళ్లనుంచి వచ్చేవాళ్లే ఎక్కువ. సినిమాని హాబీ అనుకుని వస్తారు. కానీ ఇదీ ఉద్యోగంలాంటిదే... దానికి రెజ్యూమె తయారుచేసుకున్నట్లే సినీ ఆడిషన్ తమని తాము చక్కగా ప్రెజెంట్ చేసుకోవాలన్నది తెలియదు. అందుకే వాళ్లకు శిక్షణనిస్తున్నా... సరైన లైటింగ్లో ఫొటోలు తీయించి, ఆడిషన్ ఎలా ఇవ్వాలో చెబుతున్నా. లుక్ దగ్గర్నుంచీ మాట్లాడే తీరువరకూ నేర్పిస్తున్నా. సినిమా అంటే ఇష్టమే నాతో ఈ పని చేయిస్తోంది. నేను పుట్టిపెరిగింది హైదరాబాద్లోనే, ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చేశాక... అందరికీ భిన్నంగా మెడికల్ రెప్రెజెంటేటివ్ చేరా. బాబు పుట్టాక ఎనిమిదేళ్లు ఉద్యోగానికి దూరంగా ఉన్నా, మళ్లీ చేరాలనుకున్నప్పుడు బుల్లితెర నన్ను ఆకర్షించింది. న్యూస్ యాంకరింగ్, డబ్బింగ్ శిక్షణ తీసుకున్నా. అప్పుడే ఎఫ్ఎం రెయిన్బో దూసుకురావడంతో రేడియో జాకీగా చేరా. 'హజ్బెండ్' స్పెషల్ అన్న లైవ్ షో ఏడేళ్లపాటు చేశా. భార్యాభర్తల మధ్య వచ్చే తగాదాలకి నా అనుభవంలోంచే సమాధానాలు చెబుతుండేదాన్ని కానీ అది సరిపోదనిపించి, కోరి విమెన్స్ కాలేజ్లో ఫ్యామిలీ కౌన్సెలింగ్ కోర్సు చేశా. తరవాత అన్నపూర్ణ స్టూడియోవాళ్లు ఫిల్మ్ యాక్టింగ్ స్కూల్ ప్రారంభించడంతో కోఆర్డినేటర్గా ఏడాదిపాటు పనిచేశా. అక్కడికొచ్చేవాళ్లకి తెలుగు వాచకం, ఆడిషన్ ఎలా ఇవ్వాలి.... అన్నదీ చెప్పేదాన్ని. శిక్షణ పూర్తయ్యాక... ప్రొడక్షన్ హౌస్లెక్కడో ఎవరిని కలవాలో తెలియక చాలామంది ఫిల్మ్నగర్ చుట్టూ తిరుగుతుండేవారు. అప్పుడే నిర్మాణసంస్థలకీ కొత్త నటులకీ వారధిగా ఉండాలన్న ఆలోచనతో క్యాస్టింగ్ ఏజెన్సీ ప్రారంభించి క్యాస్టింగ్ డైరెక్టర్గా మారా. ఈ తరహా ప్రొఫెషన్ హాలీవుడ్లో ఉంది. బాలీవుడ్లోనూ తక్కువే మనదగ్గర అసలే లేదని గుర్తించి ధైర్యం చేశా. రెండేళ్లు పైనే పట్టింది... 'మీకు కావాల్సిన నటుల్ని నేను పంపించగలను' అని నిర్మాణ సంస్థలకు అర్థమయ్యేలా చెప్పడానికి, ఈలోగా చిన్నా చితకా సినిమాలకీ ప్రకటనలకీ తారల డేటా ఇచ్చేదాన్ని. అలా ఎన్టీఆర్ బయోపిక్ సినిమా మంచి అవకాశాన్ని ఇచ్చింది. దీనికి చాలామంది నటులు కావాలి. నిజ పాత్రల్లోని వ్యక్తులకు దగ్గరి పోలికలు ఉండాలి. డైరెక్టర్ క్రిష్... నామీద నమ్మకం ఉంచడంతో వాళ్లకి కావాల్సిన నటుల్ని పంపించా. పోస్టర్లోనూ పేరు రావడంతో నా గురించి టాలీవుడ్లో తెలిసింది. గద్దలకొండ గణేష్, శ్రీకారం, యశోద, మిస్టర్ బచ్చన్... వంటి సినిమాలకు చేయగలిగా. ప్రస్తుతం దుల్కర్సల్మాన్ కాంత సినిమాకీ పనిచేస్తున్నా. నిర్మాణ సంస్థలే నటుల్ని ఎంపిక చేసుకోవాలంటే ఎక్కువ సమయం పడుతుంది. అది తగ్గించి మంచి నటుల్ని ఎంపిక చేసివ్వడమే నా పని. నా వద్ద రెండువేలకు పైగా నటుల ప్రొఫైల్స్ ఉండటంతో పదిహేను రోజుల్లోనే పాత్రకుతగ్గ నటీనటుల్ని చూపించగలను. సినిమాలతోపాటు వెబ్ సిరీస్, ఓటీటీ, వాణిజ్య ప్రకటనలకీ క్యాస్టింగ్ని అందిస్తున్నా. కానీ ఇప్పటికీ క్యాస్టింగ్ డైరెక్టర్ గురించి మనదగ్గర పెద్దగా అవగాహన లేదు. అందుకే ఆ పని చేస్తూనే కొత్తగా వచ్చేవాళ్లకు తమ ప్రొఫైల్ ఎలా తయారుచేసుకోవాలో శిక్షణనీ ఇస్తున్నా. స్థిరమైన సంపాదన ఉంటేనే ఇందులోకి రండి. పరిశ్రమలో కాస్త నిలదొక్కుకోవడానికే నాలుగేళ్లు పడుతుందని ఈ రంగంలోకి వచ్చేవాళ్లని హెచ్చరిస్తుంటా. సినిమా అంటే ఎంత ఇష్టమున్నా జీవితం వెళ్లాలి కదా. మావారు బ్యాంకులో చేసి రిటైరయ్యారు. మాకిద్దరు పిల్లలు. మావారూ పిల్లలూ నీకెందుకీ కష్టం అనకపోగా ఎంతో సహకరిస్తారు. అందుకే నచ్చిన పని చేయగలుగుతున్నా. జీవితం సాగేకొద్దీ ఆలోచనలూ ఇష్టాలూ మారుతుంటాయి. కాబట్టి. ఒకేలాంటి వృత్తిఉద్యోగాల్లోనే ఉండాల్సిన అవసరం లేదు. ఏ రంగాన్ని ఎంచుకున్నా నూటికి నూరుశాతం కష్టపడితే ఫలితం అదే వస్తుంది. □

## తిరుప్పావై

## 6వ పాశురము



పుళ్ళుమ్ శిలుమ్బినగాణ్
పుళ్ళరైయిన్ కోయిలిల్
వెళ్ళై విళిశఙ్గిన్ పేరరవమ్
కేట్టిలైయో?
పిళ్ళాయ్ ఎళుందిరాయ్ పేయ్
ములై నంజుండు
కళ్ళచ్చగడమ్ కలక్కళియ
క్కాలోచ్చి,
వెళ్ళత్తరవిల్ తుయిలమర్ధ్ద
విత్తినై,
ఉళ్ళత్తుక్కొండు మునివర్గళుమ్
యోగిగళుమ్,
మెళ్ళవెళున్ద అరియెన్ల పేరరవమ్
ఉళ్ళముకున్ద కుళిరైన్దేలో
రెమ్బావాయ్.

తెలతెలవారుతోంది. ఆహారము కొరకు కలకల రావముతో పక్షులు బయల్దేరినవి. అది గరుడవాహనుని ఆలయం. అందునుండి పెద్దనైన శబ్దముతో తెల్లని శంఖు మ్రోగుచున్నది. పూతన స్తనములోని విషము అరగిం చినవాడు, కృత్రిమ శకటమును తన కాలుతో నుగ్గు చేసిన వాడు. జగత్కారకుడు, శేషశయ్యపై యోగనిద్రలో ఉన్నవాడు, అటు వంటి విష్ణుదేవుని ధ్యానిస్తూ మునులు హరి హరి యని పెద్దశబ్దముతో నామసంకీర్తన చేస్తున్నారు. మేము వింటున్నాము. నీకు వినరావటం లేదా? అని గోపికలు తన తోటి గోపికను మేలుకొలుపుతున్నారు..

ఫలం: "భక్తులతో కలిసే భాగ్యం లభిస్తుంది"

## నవ వధువులకు చీరపై దుపట్టా



ఒకసారి అలా గతంలోకి వెళ్లొద్దాం. అంటే రాణుల కాలంలోకి అన్నమా! పట్టుచీర, నిండిన నగలు... ఆ రాజసాన్ని మరింత పెంచుతూ వెనక నుంచి రెండు చేతుల మీదుగా ఓ శాలువా. మహారాణులంటే ఇలాగే ఉంటారు కాబోలు అనేంతలా మన మనసులో ఆ రూపం ముద్ర వేసింది కదూ! తన ఇంట్లో ప్రతి అమ్మాయీ యువరాజే. పెళ్లితో తన కలల సామ్రాజ్యంలోకి అడుగు పెడుతున్న వేళ ఆ దర్పం ప్రదర్శించాలి అనుకోవడంలో మరి తప్పు లేదుగా? అందుకే ఈ తరం అమ్మాయిలు ఖిశారీ విత్ దుపట్టాఖీ స్టైల్‌కి ఓటేస్తున్నారు. సింపుల్గా మడతపెట్టి పెట్టుకున్నా... మేలి ముసుగులా తలను కప్పుకుని భుజాన్ని చేరుకున్నా... ఒంటి పేటతో చేయంతా పరుచుకున్నా... చూపరులతో 'వాహ్' అనిపించడం ఖాయం. అందాల భరిణంటూ కితాబులూ అందుకోవాల్సిందే. కాబట్టే... ఇది నవతరం పెళ్లికూతుళ్ల ఎంపికైంది. పటోలా, 2) బనారసీ, కాంజీవరం... చీర ఏదైనా ఈ చున్నీ స్టైల్ చక్కగా అమరిపోతోంది. అది చీరకు మ్యాచయ్యే ఫ్యాబ్రిక్కేనా లేదా కాంట్రాస్ట్ కలరా అన్నది వధువుల ఆసక్తిని బట్టి ఉంటుంది. ఏడడుగులు వేయడానికి సిద్ధంగా ఉన్నారా? ఫొటోషూట్, పెళ్లి, రిసెప్షన్... ఆల్బమ్ని కవర్ చేసే అవకాశాలు బోలెడు. మీ సందర్భానికి ఈ లుక్ ని ఎంచుకోవచ్చు మరి?

ఫ్యాషన్ ఫ్యాషన్









## ఈ కాలంలో పెదాలు తేమగా..



చలికాలంలో పెదాలు పొడిబారడం సహజం. కొంతమందికి దీని తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది, పెట్రో లిప్ బామ్.. తరచుగా వాడుత. వీటితో పాటు కొన్ని సహజ చిట్కాలు పాటిస్తే పెదవులు పొడిబారకుండా కాపాడుకోవచ్చంటు న్నారు నిపుణులు.

**గులాబీ రేకులతో..**కొన్ని గులాబీ రేకులు తీసుకొని పచ్చిపాలలో కొన్ని గంటల పాటు నానబెట్టాలి. తర్వాత వాటిని, మెత్తని ముద్దలా చేసుకోవాలి. లిప్ బామ్కి బదులుగా ఈ మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు. రోజులో మూడు నుంచి నాలుగుసార్లు ఈ గులాబీ పేస్ట్ని పెదాలపై అప్లై చేసుకుంటే వాటి మృదుత్వాన్ని కాపాడుకోవచ్చు. క్రమంగా ఈ చిట్కా పాటిస్తే కొన్నాళ్లకు అధరాలు గులాబీ రంగులోకి మారతాయి.

**పాలమీగడతో..**పాలమీగడలో ఉండే కొవ్వు పదార్థాలు పెదాలకు మంచి మాయిశ్చరైజర్గా పనిచేస్తాయి. అలాగే. పగిలిన పేదల్ని తిరిగి మృదువుగా మారుస్తాయి. ఈ ఫలితాన్ని పొందడం కోసం పాలమీగడను పెదవులకు రాసి కాసేపు ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటిలో ముంచిన దూదితో తుడిచేస్తే సరిపోతుంది. ఇలా క్రమం తప్పకుండా చేస్తే ఫలితం ఉంటుంది.ఇవి కూడా..తొక్క తీసిన కీరాదోస ముక్కను మెత్తగా చేసుకోవాలి. ఈ గుజ్జును పెడాలకు రాసుకొని ఇరవై. నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లని నీటితో కడిగేస్తే ఫలితం కనిపిస్తుంది. ఆదరాలను రోజూ కొబ్బరి నూనెతో మర్దన చేసుకుంటూ ఉంటే పొడిబారకుండా ఉంటాయి. అముదంలో మూడు నుంచి ఐదు చుధ్ధాల చొప్పున గ్లిజరిన్, నిమ్మరసం కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. దీన్ని పెదవులకు అప్లై చేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. నిద్రపోయే ముందు తాజా వెన్న రాసుకోవడం ద్వారా పెదవులు పొడిబారకుండా కాపాడుకోవచ్చు □

## శ్వాసకోశ వ్యాధులు - క్షయ 2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**బ్రాంకియల్ ఎలర్జీ:** బ్రాంకోస్పాజమ్ వల్ల బ్రాంకియల్ హైపర్ సెన్సివిటీ వల్ల టి.బి. వ్యాధి వస్తుంది. **అమైలాయిడోసిస్ :** కిడ్నీ, లివర్, స్లీన్ వంటి అవయవాల్లో సెకండరీ ఇన్ఫెక్షన్స్ వల్ల టిబి రావడంతో ఆ అవయవాల్లో వాపు వస్తుంది. **ఫంగస్ ఇన్ఫెక్షన్స్ :** గనుల్లో పనిచేసే వారిలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఊపిరితిత్తుల కేవటీర్స్ మైసిలియం మాసెస్‌తో నిండిపోవడం వల్ల సిలికోసిస్, ఆస్పర్జిలోమా ఏర్పడుతుంది. ఇది సెకండరీ టి.బి. యొక్క ఫలితమేనని చెప్పవచ్చు. **అడిషన్స్ డిసీజ్:** టి.బి. వల్ల అడ్రినల్ కార్టెక్స్ 75% డామేజ్ అవుతుంది. దీన్నే అడిషన్స్ డిసీజ్ అంటారు. ఇది ఆటోఇమ్యూన్ బెసిస్ మీద ఆధారపడి ఉంటుంది. **అనేమియా :** రక్తహీనత ఐరన్ లోపం ల్యూకోపీనియా ల్యూకేమియాడ్ రియాక్షన్, హోమ్‌లైటిక్ అనేమియా పర్ప్యూరా పాలిసిథేమియా స్లీన్ మెగలే వంటి వ్యాధుల్లో కన్పిస్తుంది. ఇది క్షయవ్యాధిలో కన్పిస్తుంది. **రిస్క్ :** రోగితో సన్నిహితంగా ఉండడం వల్ల రోగనిరోదక శక్తి తగ్గడం వల్ల, దూమపానం డయాబెటీస్, క్రానిక్ కిడ్నీ డీసీజ్ అవయవాల మారునపడి వాయు కాలుష్యం, గర్భిహీలు, హెల్త్‌కేర్ వర్కర్స్, మాదకద్రవ్యాల్ని వినియోగించే వారు హెచ్ఐవి. పోషకాహార లోపం ఎక్కువ రోజులు కార్టికోస్టిరాయిడ్ థెరపీ తీసేఉకున్నవారిలో, పేదరంకం మద్యపానం, తీసుకునేవారిలో మత్తుపదార్థాల వాడే వారిలో, కేన్సర్ వ్యాధికి కీమోథెరపీ తీసుకునే వారిలో రిస్క్ ఎక్కువగా కన్పిస్తుంది. **వ్యాధి లక్షణాలు :** దీర్ఘకాలిక దగ్గుతో బాధపడడం, దగ్గినపుడు రక్తం పడడం, బరువు తగ్గడం జ్వరంగారావడం, రాత్రి చెమటలు పట్టడం, అలసట తలనొప్పి ఆకలి తగ్గడం, పిల్లి కూతలు ఛాతీనొప్పి, ఆయాసం, గొంతునొప్పి, గొంతు బొంగురు పోవడం ఊపిరితిత్తుల ఎగువ భాగంలో కేవటీస్ ఏర్పడతాయి. సారూప్యమైన క్లినికల్ లక్షణాలతో ఉండవచ్చు. **కాంప్లికేషన్స్ :** ట్యూబర్ క్యులోమా, బ్రాంఖియల్ స్టెనోసిస్‌బ్రాంకో తిధియోసిస్, స్ట్రోక్, ఆప్టిక్ న్యూరోపతీ యురేటరల్ స్టెనోసిస్, హైడ్రోనెఫ్రోసిస్ వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. **వ్యాధి నిర్ధారణ :** రక్తపరీక్ష స్రావాల కల్చర్, చర్మ పరీక్ష ఎక్స్‌రే, బ్రాంకో స్కోపీ, సిటీస్కాన్, అల్ట్రాసౌండ్, స్కానింగ్ పల్మోనరీ ఫంక్షన్ పరీక్ష వెంటిలేషన్ ఫెర్ఫ్యూజన్ స్కాన్ ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు. **జాగ్రత్తలు :** నోటి సంరక్షణ పాటించాలి. బి.సి..జి వాక్సిన్ పిల్లలకి సకాలంలో వేయించాలి. ధూమపానం మానివేయాలి. ఆల్కహాల్ తీసుకోవడం, మత్తు పదార్థాల వాడకాన్ని నిలిపి వేయాలి. ఆహారం అలవాట్లలో మార్పులు చేసుకోవాలి. జీవన శైలిలో మార్పులు చేసుకోవాలి. వ్యాధిని సకాలంలో గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలి. ఆంట ట్యూబర్క్యులార్ చికిత్స 6-9 నెలలు తీసు కోవాలి. కాంప్లికేషన్స్ రాకుండా తగిన ముదు జాగ్రత్తలు తీసుకోవాలి.

**హోమియోచికిత్స : బ్రయోనియా :** పొడి దగ్గు రాత్రియందు రావడంలో లేచి కూర్చోని దగ్గవలసి రావడం, తిన్న తర్వాత , త్రాగిన తర్వాత దగ్గు ఎక్కువ వడం,. చాతీలో కుట్టన ట్లుండి ఊపిరి పీల్చడం కష్టంగా ఉండడం కఫం త్రుప్పు, పట్టనట్లుం డడం, జలుబుతో వచ్చిన న్యూమోనియాకిది మంచి మందు స్వర పేటిక, శ్వాసనాళంలో నొప్పి ఉంటుంది. **రూమెక్స్ :** పొడిదగ్గు చల్లని వాతావరణంలో మాట్లాడడం వల్ల ఎక్కువవుతుంది. **కాలీబైక్ :** ఖంగ్ ఖంగ్ మని దగ్గడం, దగిన ప్పుడు రొమ్మెముకలో నొప్పి బయలుదేరి భుజం లోనికివ్యాపిం చడం, జలుబు వల్ల వచ్చే స్రావాలు పసుపు పచ్చగా, ముద్దగా, జిగురుగా, తీగవలె రావ డం, స్వరపేటికలో గిలి గింతలు పెట్టినట్లుం డే వారికిది మంచి మందు. **అకోనైట్ :** తరుచుగా తుమ్ములు రావడం, అదిక చెమటలు విశ్రాంతి లేకపోవ డం,చావు భయం. ఆందోలన పడడం ఉంటుంది. బెల్లడోనా, సల్ఫర్, బాసిలినం, ఫాస్ఫరస్, మెర్క్‌సాల్ ఆంటిమొనియం టార్ట్, పల్సటిల్లా, చిలిడోని యం, కాలీకార్బ్ మందుల్ని లక్షనాల్ని బట్టి వైద్యపర్యవేక్షణలో వాడుకోవాల్సి ఉంటుంది. □

## తేలిగ్గా వెన్న తీయొచ్చు



బయట ఎంతో ఖరీదు పెట్టి నెయ్యి కొన్నా, ఇంట్లో స్వయంగా చేసి పెట్టుకున్న ఆ నేతి ఘుమఘుమా, రుచి ఎక్కడా దొరకవు. అందుకే ఇంట్లోనే పెరుగు చిలికి, వెన్న కాచుకుందాం అనుకునేవారికి భలే ఉపయోగపడుతుందీ కర్డ్ చర్నింగ్ మెషీన్. కరెంట్‌తో పనిచేసే ఈ మెషీన్ ఒక స్టీల్ పాత్ర ఉంటుంది. ఇందులో పెరుగు వేసి, మూత పెట్టి కవ్వాన్ని తగినంత ఎత్తులో అడ్జెస్ట్ చేసుకుంటే చాలు. స్విచ్ వేయగానే కవ్వం ముందుకీ, వెనక్కీ చేత్తో తిప్పినట్టుగా తిరుగుతుంది. పాత్రపైన మూత ఉంటుంది కాబట్టి ఆ మజ్జిగ తుంపర్లు బయటకు చిందే అవకాశం లేదు. లీటర్ పాలని ఐదు నిమిషాల్లో చిలికేస్తుంది. పనయ్యాక, పాత్రని శుభ్రం చేసుకోవడమూ తేలికే. □

## వీళ్లు బంగారు కొండలు !

అమ్మానాన్నలు పాకెట్ మనీ ఇస్తే నచ్చినవి కొనుక్కునే పిల్లలు కొందరు, దాచుకునేవారు ఇంకొందరు. తోటి పిల్లల గురించి ఆలోచించేవారు మాత్రం చాలా తక్కువ మంది ఉంటారు. అయితే తమిళనాడులోని నీలగిరి జిల్లా మారడి ప్రభుత్వ పాఠశాలకు వెళితే తమతోపాటు చదువుకునే పేద పిల్లల అవసరాలు తీర్చాలని ఆరాటపడే చిన్నారులు కనిపిస్తారు. అందుకోసం పాకెట్ మనీతో స్కూల్లోనే ఓ దుకాణాన్ని తెరిచి పెన్నులూ, పెన్సిళ్లూ, నోట్బుక్స్, సబ్బులూ, షాంపూలూ, పేస్టులూ, దువ్వెనలూ, బ్రష్లూ, వంటనూనె తదితరాలను అందులో ఉంచు తున్నారు. స్కూలుకు చుట్టుపక్కలున్న కూడలూరు, బందలూరు అనే గిరిజన గూడేల నుంచి వచ్చే ఆదివాసీ విద్యార్థుల్ని ప్రోత్సహిస్తూ వారి అవసరాలను తీర్చాలని ఆ ఏర్పాట్లు చేశారు మిగతా పిల్లలు. ప్రతి రోజూ ఇంట్లోవి గానీ, కొన్నవిగానీ








రకరకాల వస్తువుల్ని ఆ దుకాణంలో ఉంచి ఎవరికి ఏం అవసరమో తీసుకెళ్లమని చెబుతుంటారు. చదువుతోపాటు కొన్ని అవసరాలు కూడా తీరుతుండటంతో ఆదివాసీ విద్యార్థులు క్రమం తప్పకుండా స్కూలుకు వెళుతున్నారు. తోటి వారిని ఆదుకోవాలనే ఆ పిల్లలు నిజంగా బంగారు కొండలు కదా? □

## రంగ వల్లి



18 చుక్కలు
6 వరుసలు
ఇటు అటు వదిలి 6 వరకు



- పద్మ ఫ్లుమరాజు
సీతారాంబాద్



16 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి 4 వరకు



- శాంతి నర్సా
సరూర్‌నగర్

### ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త,
నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన,
హైదరాబాద్-80.
e mail:
cheli@vaartha.com

# టెస్ట్ క్రికెట్‌లో వికెట్ల స్పెషలిస్టులు


గుస్ అట్కిన్సన్ | షోయబ్ బషీర్ | మ్యాట్ హెన్రీ
ప్రభాత్ జయసూర్య | రవిచంద్రన్ అశ్విన్ | రవీంద్ర జడేజా
అసిత ఫెర్నాండో | విలియం పీటర్ | జోష్ హేజిల్‌వుడ్

## టాప్ 10లో బుమ్రా, అశ్విన్, జడేజా

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది మరో పది రోజుల్లో ముగియనుంది. క్రికెట్, ఫ్యాన్స్‌కి ఈ సంవత్సరం అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అందించింది. ముఖ్యంగా ఏడాది చివరిలో జరుగుతున్న కొన్ని సిరీస్‌లు అభిమానులకు అసలైన టెస్ట్ మ్యాచ్‌ల మజాను పరిచయం చేస్తున్నాయి. కొందరు బౌలర్లు టెస్ట్ మ్యాచుల్లో సంచలన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఇలానే టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్ బౌలర్ ఆఫ్ ది ఇయర్‌గా అవతరించాడు. ఈ ఏడాది అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. 2024లో టెస్ట్ క్రికెట్‌లో ఆధిపత్యం చెలాయించిన టాప్ 10 బౌలర్ల గుర్చి తెలుసుకుంటే ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఈ ఏడాది టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఆడిన 12 మ్యాచుల్లో 58 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా మొత్తం 294.4 ఓవర్లు బౌల్ చేశాడు, అత్యుత్తమ గణాంకాలు 6/45గా ఉన్నాయి. తర్వాత స్థానంలో ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ గుస్ అట్కిన్సన్ ఈ ఏడాదిలో 52 వికెట్లతో జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అట్కిన్సన్ అత్యుత్తమ గణాంకాలు 7/45. ఇక ఇంగ్లండ్‌కు చెందిన యంగ్ ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ కూడా ఈ ఏడాది సంచలన ప్రదర్శనలు చేశాడు. 15 మ్యాచుల్లో 49 వికెట్లు పడగొట్టి మూడో స్థానంలో నిలిచాడు.




న్యూజిలాండ్ రైట్ ఆర్మ్ పేసర్ మ్యాట్ హెన్రీ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఈ ఏడాది మొత్తం 48 వికెట్లు తీశాడు. శ్రీలంకకు చెందిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య ఈ సంవత్సరంలో 48 వికెట్లు సాధించాడు. ఈ లిస్టులో ఐదో స్థానం దక్కించుకున్నాడు. అతడు ఈ ఏడాది ఏకంగా 477 ఓవర్లు బౌలింగ్ చేయడం గమనార్హం.

తాజాగా రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అశ్విన్ ఈ లిస్టులో ఆరో స్థానంలో నిలిచాడు. 11 మ్యాచుల్లో 47 వికెట్లు పడగొట్టాడు. అతడి అత్యుత్తమ గణాంకాలు 6/88గా ఉన్నాయి. మరో భారత స్పిన్నర్ రవీంద్ర జడేజా 11 మ్యాచుల్లో 44 వికెట్లు పడగొట్టాడు. జాబితాలో ఏడో బౌలర్‌గా నిలిచాడు. ఇక శ్రీలంక ఫాస్ట్ బౌలర్ అసిత ఫెర్నాండో కేవలం 9 మ్యాచుల్లోనే 37 వికెట్లు తీశాడు. ఎనిమిదో స్థానంలోఉన్నాడు. అతడిఅత్యుత్తమ గణాంకాలు 5/102గా ఉన్నాయి. న్యూజిలాండ్‌కు చెందిన రైట్ ఆర్మ్ పేసర్ విలియం పీటర్ ఓ రూర్కే 10 మ్యాచుల్లో 24.80 యావరేజ్‌తో 36 వికెట్లు సాధించాడు. జాబితాలో తొమ్మిదో స్థానంలో ఉన్నాడు. టాప్ 10లో చివరిగా ఆస్ట్రేలియన్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ పదో స్థానంలో నిలిచాడు. ఈ ఏడాది గాయాలతో ఇబ్బంది పడిన అతడు, కేవలం 7 మ్యాచుల్లో 13.60 యావరేజ్‌తో 35 వికెట్లు పడగొట్టాడు.




# మూడో టి20లో.. భారత్ అమ్మాయిల విజయం

## వెస్టిండీస్‌పై 2-1తో సిరీస్ సొంతం

**న్యూఢిల్లీ:** మహిళల మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగిన ప్రతిష్ఠాత్మక చివరి మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఘన విజయం సాధించింది. 60 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా 21 తేడాతో టీ20 సిరీస్‌ను దక్కించుకుంది. భారత క్రికెటర్ రిచా ఘోష్ అరుదైన ఘనత సాధించింది. మహిళల అంతర్జాతీయ టి20 క్రికెట్లో వేగవంతమైన అర్ధ శతకం నమోదు చేసింది. తద్వారా ప్రపం ప్రపంచ రికార్డును రిచా సమం చేసింది. కాగా మూడు టి20, మూడు వన్డేల సిరీస్లు ఆడేందుకు వెస్టిండీస్ భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నవీ ముంబై వేదికగా టి20 సిరీస్ మొదలు కాగా, తొలి మ్యాచ్‌లో భారత్, రెండో టి20లో వెస్టిండీస్ జట్లు గెలిచాయి. దీంతో సిరీస్ 1-1తో సమం కాగా, తాజాగా జరిగిన మూడో టి20 నిర్ణయాత్మకంగా మరింది. ఈ కీలక మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు ఆల్ రౌండ్ ప్రదర్శతో అదరగొట్టింది. ఇక టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన హర్మన్ ప్రీత్ కౌర్ సేన నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 4 వికెట్లు మాత్రమే నష్టపోయి రికార్డు స్థాయిలో 217 పరుగులు చేసింది. ఓపెనర్ కెప్టెన్ స్మృతి మంధాన 47 బంతుల్లో 77 పరుగులు, 13 ఫోర్లు, 1 సిక్స్, రిచా ఘోష్ 21 బంతుల్లో 54 పరుగులు, 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో హాఫ్ సెంచరీలతో చెలరేగారు. అలాగే జెమీమా రోడ్రిగ్స్ 39 పరుగులు రాఘవి బిస్త్ 31 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి ఫర్వాలేదనిపించారు. అయితే ఐదో స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ రీచా ఘోష్ రాగానే, ఒక్కసారిగా స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. కేవలం 18 బంతుల్లో 50 పరగుల మార్క్ అందుకున్న రీచా మహిళల టీ20 క్రికెట్‌లో ఉన్న ఫాస్టెస్ట్ ఫిఫ్టీ వరల్డ్ రికార్డును సమం చేసింది. అంతకు ముందు సోఫీ డివైన్, లిచ్‌ఫీల్డ్ ఈ ఘనత సాధించగా, రీచా వారి వరల్డ్ రికార్డును సమం చేసింది.వెస్టిండీస్ బౌలర్లలో హెన్రీ, డాటిన్, ఫ్లెచర్, అలెయ్‌నే తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్‌కు భారత్ బౌలర్లు చుక్కలు చూపించారు. దీంతో 218 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేసింది. హెన్రీ (43) టాప్ స్కోరర్‌గా నిలిచింది. డాటిన్ (25), హెలీ మ్యాథ్యూస్ (22) పర్వాలేదనిపించారు. జోసెఫ్ (11), క్యాంప్ బెల్లి (17) పరుగులు చేశారు. భారత్ బౌర్లలో రాధా యాదవ్ 4 వికెట్లతో చెలరేగగా, రేణుకా సింగ్, టిటస్ సాధు, దీప్తి శర్మ, సజీవన్ సజన ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

## ప్రొ కబడ్డీలో.. యుపి యోధాస్ ఏకపక్ష విజయం

**న్యూఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పికెఎల్)-2024లో యూపీ యోధాస్ జోరు కొనసాగుతోంది. యుపి జోరుకు గుజరాత్ జెయింట్స్ చేతులెత్తేసింది. దీంతో యుపి యోధాస్ 59-23 స్కోరుతో ఏకపక్ష విజయం సాధించింది. రెయిడర్లు గగన్ గౌడ 19 పాయింట్లు, భవాని రాజ్పుత్ 11 పాయింట్లు అదరగొట్టగా, డిఫెండర్లు సుమిత్ 5 పాయింట్లు, అశు సింగ్ 4 పాయింట్లు, మహేందర్ సింగ్ 4 పాయింట్లతో రాణించారు. 18 సార్లు కూతకెళ్లిన గగన్ గౌడ 13 సార్లు విజయవంతంగా పాయింట్లు తెచ్చిపెట్టాడు. తొలి అర్ధభాగం మొదలైన 8 నిముషాలకే యోధాస్ ఆటగాళ్లు గుజరాత్‌ను ఆలౌట్ చేశారు. 12-7తో క్కడ మొదలైన ఆధిపత్యం ఆఖరి వరకూ కొనసాగింది. ఈ అర్థభాగం ముగిసేలోపే మళ్లీ 18వ నిమిషంలో జెయంట్స్ ఆలౌట్ అయింది. గుజరాత్ ఆటగాళ్లలో రెయిడర్ గుమన్ సింగ్ 7 పాయింట్లు, ఆలౌండర్ జితేందర్ యాదవ్ 6 పాయింట్లు, రెయిడర్ రాకేశ్ 5 పాయింట్లతో రాణించారు. ఇదివరకే ప్లే ఆఫ్స్‌కు అర్హత సంపాదించిన యూపీ పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఇక మరో మ్యాచ్‌లో యు ముంబా 43-37తో పట్నా పైరేట్స్‌పై గెలిచింది. ముంబా రెయిడర్ అజిత్ చౌహాన్ 15 పాయింట్లను పదే పదే తెచ్చిపెట్టగా, డిఫెండర్లు సునీల్ కుమార్ 5 పాయింట్లు, పర్వేశ్ 4 పాయింట్లు, మన్జీత్ 4 పాయింట్లు, ఆల్ రౌండర్ రోహిత్ రాఘవ్ 4 పాయింట్లతో సమష్టిగా రాణించారు.

## దుమ్ము లేపిన బంగ్లాదేశ్

### వెస్టిండీస్ క్లీన్‌స్వీప్




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ గడ్డపై బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు దుమ్ము లేపింది. టి20 ఫార్మాట్లో తొలిసారి విండీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. తద్వారావన్డే సిరీస్‌లో ఎదురైన వైట్వాష్ పరాభవానికి ప్రతీప్రకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన బంగ్లా తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లలో కెప్టెన్ లిటన్ దాస్ విఫలం కాగా.. పర్వేజ్ హుసేన్ ఇమాన్ (39) మెరుగ్గా ఆడాడు. మిగతా వాళ్లలో మెహదీహసన్ మిరాజప్ 29 రన్స్ చేయగా, జాకెర్ అలీ ధనాధన్ బ్యాటింగ్స్‌తో దంచికొట్టాడు. జాకెర్ అలీ మొత్తంగా 41 బంతులు ఎదుర్కొని మూడు ఫోర్లు, ఆరు సిక్సర్ల సాయంతో 72 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి బంగ్లాదేశ్ 189 పరుగులు చేసింది. విండీస్ బౌలర్లలో రొమారియో షెఫర్డ్ రెండు, అల్జారీ జోసెఫ్, రోస్టన్ ఛేజ్, గుడకేశ్ మోటీ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనలో వెస్టిం డీస్ బ్యాటర్లు చేతులెత్తేశారు. రొమారియో షెఫర్డ్ 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఓపెనర్ జాన్సన్ చార్ల్స్ 23 పరుగులు, వికెట్ కీపర్ నికోలస్ పూరన్ 15 రన్స్ చేశాడు. మిగతావాళ్లంతా పూర్తిగా విఫలం కావడంతో 16.4 ఓవర్లలో కేవలం 109 పరుగులకే విండీస్ ఆలౌట్ అయింది. బంగ్లా బౌలర్లలో రిషాద్ హుసేన్ మూడు వికెట్లతో చెలరేగగా, టస్కిన్ అహ్మద్, మెహదీ హసన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తాంజిమ్ హసన్ సకీబ్, హసన్ మహమూద్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

## ఆసియా కప్ అండర్-19 మహిళా టి20లో..

# ఫైనల్‌కు భారత్




**న్యూఢిల్లీ:** ఆసియా కప్ అండర్-19 మహిళల టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. కౌలాలంపూర్‌లో శుక్రవారం శ్రీలంకతో జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో యువ భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లంక 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 14.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష 24 బంతుల్లో 32 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు, కమలిని 26 బంతుల్లో 28 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, మిథిల 12 బంతుల్లో 17 పరుగులు, 4 ఫోర్లు చేసి రాణించారు. ఈశ్వరి ఒక్క పరుగు కూడా నమోదు చేయకుండా ఔటయింది. అలాగే సానికా చాల్కే కేవలం 4 పరుగులే చేసి సింగిల్ డిజిట్‌తో విఫలం కావడంతో భారత్ 5 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. తర్వాత త్రిష, కమిలిని నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. కెప్టెన్ నిక్కీ ప్రసాద్ 3 పరుగులు చేసిన కాసేపటికే వెనుదిరిగింది. ఈ దశలో భవికా 7పరుగుల అండతో మిధిల జట్టును విజయవంతంగా నడిపించింది. ఇక శ్రీలంక బ్యాటర్లలో కెప్టెన్ మనుడి నానయక్కర 30 బంతుల్లో 33 పరుగులు, ఒక ఫోర్, 2 సిక్స్‌లు, సుముడు నసంసాల 21 పరులుతో మాత్రమే రెండు అంకెల స్కోర్ చేశారు. భారత్ బౌలర్లలో అయూషి శుక్లా 4/10తో మరోసారి మెరిసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 8వికెట్ల తేడాతో గెలిచింది. 81 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు 12.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 86 పరుగులు సాధించి నెగ్గింది. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష 46 బంతుల్లో 58 పరుగులు చేసింది. కెపటన్ నిక్కీ ప్రసాద్ 14 బంతుల్లో 22 పరులతో నాటౌట్‌గాను, ఒక ఫోరు, 2 సిక్స్‌లతో కలసి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ త్రిష టీమిండియాను విజయతీరాలకు చేర్చింది.

# రూ.9 లక్షల కోట్లు హుష్ కాకి

**ముంబై, డిసెంబరు 20:** దలాల్ స్ట్రీట్‌లో నష్టాల పరంపర కొనసాగుతోంది. వడ్డీరేట్ల కోత విషయంలో ఫెడ్ వైఖరి కారణంగా గురువారం భారీ నష్టాలు చవిచూసిన మన మార్కెట్ సూచీలు, శుక్రవారం కూడా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలతో వరుసగా ఐదో రోజూ నష్టాలు చవిచూశాయి. నిఫ్టీ ఐటీ, రియాల్టీ సూచీలు భారీగా పతనమయ్యాయి. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ దాదాపు 4వేల పాయింట్ల మేర కోల్పోయింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్కరోజే దాదాపు రూ.9 లక్షల కోట్లు ఆవిరై.. రూ.441 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ చివరికి 1176.46 పాయింట్లు నష్టంతో 78041.59 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 375.05పాయింట్ల నష్టంతో 28,578 65 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయిమారకం విలువ కాస్త రికవరీ అయ్యి 85.03 వద్ద ముగిసింది. నెస్లే ఇండియా, టైటాన్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. వచ్చే యేడాది వడ్డీ రేట్లలో మూణ్ణాలుగు కోతలు ఉండొచ్చని మార్కెట్ అంచనా. రెండుసార్లు మాత్రమే రేట్ల కోత ఫెడ్ చేయడంతో వరుసగా రెండో రోజూ ప్రపంచ మార్కెట్లపై ప్రభావం




పడింది. అమెరికాలో డాలర్ విలువ, బాండ్ల రాబడులు పెరగడంతో మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. గడిచిన 4సెషన్లలోనే రూ.12వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించడం. ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంటోంది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.6 శాతం మేర నష్టపోయింది. వాస్తవానికి వాలెట్ అంచనాలను మించి యాక్సెంచర్ మెరుగైన త్రైమాసిక ఫలితాలు, భవిష్యత్ అంచనాలనువెలువరించడంతో శుక్రవారం లాభాల్లో కదలాడిన దేశీయ ఐటీస్టాక్స్ తర్వాత ఆరంభ లాభాలు కోల్పోయి నష్టాల్లోకి జారుకున్నాయి.

## కరోరా ఇండియా ఐపిఓ షురూ

**ముంబై, డిసెంబరు 20:** కరారో ఇండియా ఐపిఓ ప్రారంభమైంది. కంపెనీ ఐపీఓ సైజ్ రూ.1250 కోట్లు. ఈ ఐపిఓ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ఆధారంగా ఉంటుంది. ఐపీఓ ద్వారా కంపెనీ 1.78 కోట్ల షేర్లను జారీ చేయనుంది. ఈ ఐపిఓ డిసెంబర్ 20న మొదలైంది. కంపెనీ ఐపిఓ డిసెంబర్ 24 వరకు తెరిచిఉంటుంది. ఇంకా కంపెనీ ప్రైస్ బ్యాండ్‌ని కూడా ప్రకటించింది. కరారోఇండియా ఐపిఓ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.668 నుండి రూ.704గా నిర్ణయించింది. కంపెనీ ఒక లాట్ 21 షేర్లను చేసింది. దీని కారణంగా ఏదైనా రిటైల్ పెట్టుబడిదారుడు కనీసం రూ.14,784 బెట్ వేయాలి. ఇది ప్రైమరీ బోర్డు ఐపిఓ. దీని కారణంగా కంపెనీ లిస్టింగ్ ఎన్ఎస్ఇ అండ్ బిఎస్ఇలో ప్రతిపాదించింది. ఐపిఓలో గరిష్టంగా 50 శాతం అర్హత ఉన్న సంస్థాగత కొనుగోలు దారుల కోసం రిజర్వ్ చేసారు. అలాగే రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కనీసం 35 శాతం షేర్ రిజర్వ్ చేయగా ఇంకా నాన్‌ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ ఐపిఓలో కనీసం 15 శాతం వాటా పొందుతారు. గత కొన్నేళ్లుగా కరారోఇండియా పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 4.44 శాతం పెరిగి రూ.1770.45కోట్లకు చేరుకుంది. 2023ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ.1695.12 కోట్లుగా ఉంది. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, కారోరా ఇండియా కోసం లీడ్ మేనేజర్‌లుగా నియమితులయ్యారు. కాగా, లింక్ ఇన్‌టైమ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను రిజిస్ట్రార్‌గా నియమించారు. అయితే పబ్లిక్ మార్కెట్ నుండి రూ.1,200 కోట్లను సమీకరించడానికి కారోరా ఇండియా ప్రారంభ పబ్లిక్ ఆఫర్ శుక్రవారం ప్రారంభించనుంది. ప్రాఫిట్ ఆఫ్టర్ ట్యాక్స్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 48.46 కోట్ల నుండి 202324 ఆర్థిక సంవత్సరంలో రూ. 62.56 కోట్లకు పెరిగింది. 2023 24ఆర్థిక సంవత్సరం మధ్య కరారోఇండియా ఆదాయం 4 శాతం పెరిగగా, ప్రాఫిట్ ఆఫ్టర్ ట్యాక్స్ 29 శాతం పెరిగింది. 2024-25 మొదటి రెండు త్రైమాసికాలలో సంస్థ ఆదాయం రూ.922.74కోట్లు, పిఎటి 49.73 కోట్లుగా ఉంది.




## హోండా కార్ల ధరల పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రముఖ వాహన తయారీ సంస్థ హోండా ఇండియా కార్లధరల్ని పెంచడం శుక్రవారం ప్రకటించింది. కొత్త ఏడాది నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయని. అన్ని మోడళ్లపై 2 శాతం పెంపు కనిపిస్తుందని. ఉత్పత్తివ్యయం పెరిగిన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో ఉంది. ఉత్పత్తి వ్యయం, లాజిస్టిక్ ఖర్చులు పెరగడంతో వాహన ధరల పెంపు తప్పలేదు, కొంత వ్యయభారాన్ని బదిలీ చేయడానికి నిర్ణయించినట్లు హోండా కార్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కునాల్ బెహ్‌లో ఉంది. దేశీయంగా హోండా అమేజ్, సిటీ, ఎలివేట్ వంటి మోడల్‌లను విక్రయిస్తోంది. వచ్చేయేడాది నుంచి తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ఇప్పటికే అనేక సంస్థలు ప్రకటించాయి, మారుతీ సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా, ఎంజీ మోటార్, టాటా మోటార్స్‌తో సహా పలు సంస్థలు 2025 జనవరినుంచి ధరల పెంపునకు గురవుతున్నాయి. తాజాగా హోండా కూడా ఈజాబితాలో చేరింది.




# వాణిజ్యం

## మారుతి సుజుకి ఫస్ట్ 'ఇవి' ఎస్‌యువి

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ ఎలక్ట్రిక్ వాహనానికి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు ఈ రంగంలో ఎంట్రీ ఇవ్వని ఈ సంస్థ తన పాపులర్ ఎస్యూవీలో ఎలక్ట్రిక్ వెర్షన్‌ను తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఈవెంట్‌లో కొత్త ఇవి మోడల్‌ను ప్రదర్శిస్తుంది. ఈ మేరకు ఫస్ట్ ఇవికి సంబంధించిన లుక్‌ను టీజ్ చేసింది. మారుతీ సుజుకీకి చెందిన విటారాకు మార్కెట్లో మంచి ఆదరణ ఉంది. దీనితో ఈ మోడల్ ఎలక్ట్రిక్ వెర్షన్ తీసుకురావాలని కంపెనీ నిర్ణయించింది. ఈ విటారా భారత్‌తో పాటు గ్లోబల్ లాంచ్ చేయనున్నారు. వీటి తయారీ భారత్‌లోనే జరగనుంది. దశాబ్దాల ఆటోమోటివ్ నైపుణ్యం, అధునాతన ఎలక్ట్రిక్ టెక్నాలజీతో ఎలక్ట్రిక్ కారును ఉత్పత్తి చేసిన కంపెనీ మార్కెటింగ్ అండ్ సేల్స్ ఈఓ పార్థో బెనర్జీ అందించబడింది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 జనవరి 17 నుంచి 22 వరకు నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌లో మారుతీ కొత్త కారును ఆవిష్కరించారు. ఈవీలను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా మెరుగైన కస్టమర్ సేవలను అందించడమే తమ లక్ష్యమని రివీల్ సందర్భంగా జెనర్జీ అన్నారు. ఈ సందర్భంగా దేశంలో ఛార్జింగ్ స్టేషన్ల సమస్య గురించి ప్రస్తావించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు వినియోగించుకోవడానికి ఛార్జింగ్ సదుపాయం అందుబాటులో లేకపోవడం అడ్డంకిగా మారుతో ఉంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇంట్లోనే ఛార్జింగ్ సదుపాయం కల్పించాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు మారుతీసుజుకీ డీలర్‌షిప్‌లు, సర్వీస్ టెడ్ పాయింట్ల వద్ద ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం కల్పిస్తాం.




## దేశమంతటా ఇ-కామర్స్ ఎగుమతి హబ్‌లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** దేశంలో ఇ-కామర్స్ ఎగుమతి హబ్‌లను ఏర్పాటు చేసేందుకు డీహెచ్ఎల్, లెక్స్‌షిప్ సహా కొత్తగా అయిదు సంస్థలకు దరఖాస్తు చేసుకున్నట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయిదింటిలో మూడు దరఖాస్తులను షార్‌లిస్ట్ చేసినట్లు, వీటిపై త్వరలో నిర్ణయం తీసుకునే అవ కాశం ఉందని పేర్కొ న్నారు. రెండు హబ్‌లు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ సమీపంలో రాగలవని, వచ్చే యేడాది ఫిబ్రవరిలో కార్యకలా పాలు ప్రారంభం కాగలవని వివరించారు. కస్టమ్స్, సెక్యూరిటీ క్లియరెన్స్ మొదలైనవి వేగవంతం చేయడానికి ఇందులో సౌకర్యాలు ఉంటాయి. అలాగే నాణ్యం, సర్టిఫైయింగ్ ఏజన్సీలు కూడా ఉంటాయి. హబ్లను నెలకొల్పిన సంస్థల స్పందనను బట్టి దేశవ్యాప్తం గా ఇలాంటివి మరిన్ని ఏర్పాటు చేయడంపై సవివరంగా మార్గ దర్శకాలను రూపొందించినట్లు అధికారి పేర్కొన్నా రు. లాజిస్టిక్ అగ్రిగేటర్ సంస్థ షిప్రాకెట్, ఎయిర్‌కర్‌లో హ్యాండ్లింగ్ కంపెనీ కార్గో సర్వీస్ సెంటర్లను (సీఎస్సీ) ఇప్పటికి పైలట్ ప్రాతిపదికన ప్రభుత్వం ఎంపిక చేసింది. 2030 నాటికి ఈ కామర్స్ ఎగుమతులు 100 బిలియన్ డాలర్లకు చేరాయి, రాబోయే రోజుల్లో 200250 బిలియన్ డాలర్లకు దూసుకెళ్లవచ్చనే అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం 800 బిలియన్ డాలర్లుగా ఉన్న అంతర్జా తీయ ఇ-కామర్స్ ఎగుమతులు 2030 నాటికి 2 లక్షల కోట్ల డాలర్లకు చేరిన నివేదికలు చెబుతున్నాయి. ఇ-కామర్స్ ఎగుమతుల్లో అగ్రగామిగాఉన్న చైనాలో ఎక్స్‌పోర్ట్ హబ్ ఉన్నాయి.

## 23% ప్రీమియంతో జెమలాజికల్ ఇనిస్టిట్యూట్ ఐపిఓ

**ముంబై, డిసెంబరు 20:** ఇంటర్నేషనల్ జెమలాజికల్ ఇనిస్టిట్యూట్ షేర్లు శుక్రవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. ఎన్ఎస్ఈలో రూ.510 వద్ద షేర్లు ప్రారంభమయ్యాయి. ఇష్యూ ధరతో తాజా 22 శాతం ప్రీమియంతో జాబితా అయ్యాయి. ఇక బీఎస్ఈలో 21.06 శాతం లాభంతో రూ.504,85 వద్ద షేర్ల లిస్ట్ అయ్యాయి. ప్రముఖ డైమెండ్ గ్రేడింగ్ సంస్థ ఇంటర్నేషనల్ జెమలాజికల్ ఇని ఆగస్టు రూ.4,225 కోట్లు సమీకరణే లక్ష్యంగా పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ధరల శ్రేణిని రూ.397 417గా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ మొదలైన తొలిరోజు నుంచే మంచి స్పందన సొంతం చేసు కుంది. చివరిరోజున 34 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఈ ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.1475 కోట్ల తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సెల్ రూపంలో 6.50 కోట్ల షేర్లను జారీ చేయాలని నిర్ణయించు కుంది. మెరుగైన లిస్టింగ్ నమోదు కావడంతో కంపెనీ మార్కెట్ విలువ 22, 040.14 కోట్ల రూపాయలకు చేరింది.




MindLeaders India
PEOPLE · PERFORMANCE · PROGRESS
Recruitment of Vocational Trainers (Contractual basis)
Mind Leaders Learning India Private Limited, an NSDC empaneled Training Partner invites application from Domicile of Andhra Pradesh for Vocational Trainers (VTs) for the Electronics trade/sector & Healthcare trade/sector under NSQF Program in 44 Govt. Secondary & Higher Secondary Schools of following districts of Andhra Pradesh & Vocational Coordinator in Andhra Pradesh.
Required Qualifications for Both Posts: http://surl.li/smkomr
Vocational Trainer:
Electronics- Vacancies (40), Districts- Bapatla (10), East Godavari (8) Eluru (5), Tirupati (8), & West Godavari (9)
Healthcare- Vacancies (4), Districts- East Godavari (1), Eluru (1), Manyam (1), Visakhapatnam (1)
How to Apply for the Post of Vocational Trainer: Eligible candidates must fill the details by scanning the QR Code.
Age Limit: Upper age Limit of 37 Years, (as of 3rd December 2024)
Examination Date:31/12/2024, Hall Tickets Issue Dates: 25/12/2024 To 27/12/2024
Examination Method: Computer- Based Test (CBT), Syllabus-Trade / Sector related. Age Limit: Upper age Limit of 37 Years, as of 3rd December 2024)
Vacancies for the Post of Vocational Coordinator in Andhra Pradesh
How to Apply for the Post of Vocational Coordinator: Eligible Candidates must fill the details by scanning the QR Code Vocational coordinator: Age Limit: Upper age Limit of 37 Years (as of 3rd December 2024). Examination Date-To be intimated to the candidates. Examination Method: Management-related psychometric assessment, communication skills, and drafting skills. Last Date to submit applications 24/12/2024 till 5.00 PM. Only shortlisted candidates will be called for the written test. For any Query email on :hr2@mindleadersindia.com, Website-www.mindleadersindia.com

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.